ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 20-04- 2024 | సంపుటి: 15 , సంచిక: 18, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

### తెలంగాణలో ఆ పార్టీలకు చాలాచోట్ల

# డిపాజిట్లు గల్లంతు

### బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

- బీజేపీ 370 సీట్లకు పైగా గెలవడం ఖాయం
- దమ్ముంటే ఫిరాయింపులే ఎజెండాతో ఎన్నికల్లో వస్తారా
- కరీంనగర్ లో భారీ మెజార్టీతో గెలుస్తా



**కరీంనగర్, ఏప్రిల్ 19 (ప్రజాకలం ప్రతినిధి):** మొదటి విడత లోక్ సభ ఎన్నికల పోలింగ్ సరళి చూస్తుంటే.. ఊహించిన దానికంటే అత్యధిక స్థానాల్లో బీజేపీ గెలవబోతుందన్నారు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్. హుస్నాబాద్కు చెందిన పలువురు మాజీ సర్పంచులు బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ..బీజేపీ 370 సీట్లకు పైగా గెలవడం ఖాయమన్నారు. ఈ విషయం తెలిసిన కాంగ్రెస్, బీఆర్ ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరుగులు పెడుతున్నాయన్నారు. తెలంగాణలో ఆ పార్టీలకు చాలా చోట్ల డిపాజిట్లు కూడా రావన్నారు. కాంగ్రెస్ నుంచి 20 మందికి పైగా ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని కేసీఆర్.. బీఆర్ఎస్ నుంచి 25 మందికి పైగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో టచ్ లో ఉన్నారని రేవంత్ రెడ్డి అంటున్నారు. వీళ్ల మాటలను చూసి జనం అసహ్యించుకుంటున్నారనే సోయి లేకుండా మాట్లాడుతున్నారని బండి సంజయ అన్నారు. దమ్ముంటే ఫిరాయింపులే ఎజెండాతో ఎన్నికల్లో వస్తారా అని ప్రశ్నించారు. ఇండియన్ పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) కప్ మోదీదే అన్నారు బండి సంజయ్. కరీంనగర్ లో భారీ మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ ఎస్ కార్యకర్తల్లారా జెండాలు, ఎజెండాలు పక్కన పెట్టి దేశ రక్షణ కోసం పాటుపడుతున్న మోదీకి మద్దతుఇవ్వాలని కోరారు. మంత్రి పొన్న ప్రభాకర్ ఆరోపణలపై స్పందించారు బండి సంజయ్.. 500 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు కొన్నందువల్లే శరత్ చంద్రారెడ్డికి కోర్టు బెయిల్ ఇచ్చిందని పొన్నం ఆరోపిస్తున్నారు.. దీనిపై కోర్టు ధిక్కరణ కింద ఫిర్యాదు చేస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఎకరాకు రూ. 14 వేల బోనస్ ఎందుకు ఇవ్వడం లేదని విమర్శించారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లు కొనాలని డిమాండ్ చేశారు.

### కవిత బెయిల్ కోసం కేసీఆర్

# బీజేపీకి సీట్లు అమ్ముకున్నడు



### మానుకోట గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరబోతుంది : సీఎం రేవంత్ రెడ్డి

### దేశంలో ఇండియా కూటమి గెలవబోతుందని.. రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం ఖాయం

## తెలంగాణకు బీజేపీ ఏం చేయలేదు

రాష్ట్రానికి ఏం చేయని బీజేపీని బొంద పెట్టాలి


మేడారం మహాజాతరకు జాతీయ గుర్తింపు ఇవ్వబోమని చెప్పిన కిషన్ రెడ్డికి ఓట్లు అడగడానికి సిగ్గు లేదా ?

ఢిల్లీ మోదీ, ఫాం హౌజ్ కేడీ ఇద్దరు తోడు దొంగలు

కవిత బెయిల్ కోసం కేసీఆర్ ప్రధాని మోదీతో రహస్య ఒప్పందం

**మహబూబాబాద్, ఏప్రిల్ 19 (ప్రజాకలం ప్రతినిధి):** మానుకోట గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరబోతుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో ఇండియా కూటమి గెలవబోతుందని.. రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం ఖాయమని చెప్పారు. మహబూబాబాద్ లో జరిగిన జనజాతర సభలో సీఎం పాల్గొన్నారు. తెలంగాణకు బీజేపీ ఏం చేయలేదని విమర్శించారు సీఎం. రాష్ట్రానికి ఏం చేయని బీజేపీని బొంద పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని కుంభమేళాకు వేల కోట్లు ఖర్చు చేసిన కేంద్రం... మేడారం జాతరకు ముష్టి రూ. 3 కోట్లు ఇచ్చిందని సీఎం మండిపడ్డారు. మేడారం మహాజాతరకు జాతీయ గుర్తింపు ఇవ్వబోమని చెప్పిన కిషన్ రెడ్డికి ఓట్లు అడగడానికి సిగ్గు లేదా అని రేవంత్ ప్రశ్నించారు. ఢిల్లీ మోదీ,ఫాంహౌజ్ కేడీ ఇద్దరు తోడు దొంగలని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

తరువాయి 2వ పేజీలో...



### రెండు అత్యాచారం కేసుల్లో

# సంచలన తీర్పులు

### - దోషులకు 20 ఏళ్లు జైలు

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (ప్రజాకలం ప్రతినిధి):** తెలంగాణలో మైనర్ బాలికలపై అత్యాచారానికి పాల్పడిన రెండు వేర్వేరు కేసులకు సంబంధించి .. వేర్వేరు కోర్టులు సంచలన తీర్పులు వెలువరించాయి. అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తులకు 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానాను కోర్టులు విధించాయి. అంతే కాకుండా బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని కోర్టులు ఆదేశాలు జారీ చేశాయి. వివరాల్లోకి వెళ్తే... మొదటి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..నల్గొండకు చెందిన గ్రామానికి చెందిన 29 ఏళ్ల వ్యక్తి తన మైనర్ మేనకోడలిపై పలుమార్లు అత్యాచారం చేశాడని బాధితురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశరు. కేసును విచారించిన ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. తిరుపతి .. దోషికి 20 ఏళ్లు కఠినకారాగార శిక్ష విధించారు. దీనితో ఆ వ్యక్తిరి రూ. 3 వేలు జరిమానాతో పాటు.. బాధితురాలికి రూ. 50 వేలు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఇక రెండవ కేసు విషయానికొస్తే ... ఈ కేసులో కూడా మైనర్ బాలికపై అత్యాచారం చేసిన 20 ఏళ్ల యువకుడికి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ పోక్సో ప్రత్యేక సెషన్స్ జడ్జి పి పుష్పలత తీర్పు ఇచ్చారు. ఈ కేసులోని దోషికి రూ. 5 వేలు జరిమానాతో పాటు బాధితురాలికి రూ. లక్ష రూపాయిలు చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించారు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు 2018 లో నల్లకుంట పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే దోషి .. బాధితురాలు నివసించే ప్రాంతానికి దగ్గరలోనే నివసించేవాడు. మైనర్ బాలికను బెదిరించి.. బలవంతంగా పలుమార్లు అఘాయిత్యాలకు పాల్పడ్డాడని పోలీసులు కేసు నమోదు చేశారు.

### 'ఉగ్రవాదులను' పంపించే దేశం..

# 'పిండి' కోసం పాట్లు పడుతోంది



### - ఈ లోక్‌సభ ఎన్నికలు వచ్చే ఐదేళ్లలో భారత్‌ను ప్రపంచ శక్తిగా మారుస్తాయి : ప్రధాని నరేంద్ర మోదీ

భోపాల్: ప్రస్తుతం కొనసాగుతోన్న లోక్‌సభ ఎన్నికలు వచ్చే ఐదేళ్లలో భారత్‌ను ప్రపంచ శక్తిగా మారుస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే బలమైన, స్థిర ప్రభుత్వం అవసరమని ఉద్ఘాటించారు. మధ్యప్రదేశ్‌లోని దమోహ్‌లో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో దశాబ్దాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్, దేశ రక్షణ వ్యవస్థను బలహీనపరిచిందని ఆరోపించారు. 'రక్షణ రంగంలో దేశం స్వావలంబన కోసం భాజపా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఎన్నో దేశాలకు ఆయుధాలను భారత్ సరఫరా చేస్తోంది. ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణలు ఎగుమతి చేస్తోంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాకిస్థాన్‌ను ఉద్దేశిస్తూ మాట్లాడిన ఆయన.. ఉగ్రవాదులను సరఫరా చేసే పొరుగుదేశం, నేడు పిండి కోసం పాట్లు పడుతోందని విమర్శించారు. ఫ్రాన్స్ తయారుచేసిన రఫేల్ యుద్ధ విమానాలు భారత్‌కు రావడం విపక్ష పార్టీకి ఇష్టం లేదని కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఈ క్రమంలోనే పేదలకు ఉచితంగా రేషన్ అందించే కార్యక్రమాన్ని మరో ఐదేళ్లు పొడిగించామన్నారు. దీనిద్వారా దాదాపు 80 కోట్ల మంది లబ్ధి పొందుతారని అన్నారు.

**అన్సారీపై మోదీ ప్రశంసలు..**

రామజన్మభూమి-బాబ్రీ మసీదు కేసులో కక్షిదారుగా ఉన్న ఇక్బాల్ అన్సారీపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ఆహ్వానాన్ని ఆయన అంగీకరించడం గొప్ప విషయమన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ ఆ కార్యక్రమానికి దూరంగా ఉండటంపై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.

# కడియంది నీతిలేని చరిత్ర...

### అధికారం ఎక్కడ ఉంటే అక్కడ కడియం

- రాజకీయ జన్మనిచ్చిన ఎన్టీఆర్ కు వెన్నుపోటు
- వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు
- తండ్రి రాసిచ్చిన స్క్రిప్టును కావ్య చదువుతుంది
- మాదిగ జాతి నాయకుల ఎదుగుదలను అడ్డుకున్న కడియం
- వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్



2లో



### ఏప్రిల్ 22 నుంచి మే 10 వరకు కేసీఆర్ బస్సు యాత్ర

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (ప్రజాకలం ప్రతినిధి):** బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ బస్సు యాత్ర షెడ్యూల్ ఖరారైంది. రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 22 నుంచి మే 10 వరకు బస్సు యాత్ర చేపట్టనున్నారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 3-4 అసెంబ్లీ సెగ్మెంట్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. ఉదయం 8 నుంచి 10, తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు రోడ్‌షోలు ఉంటాయి. బస్సుయాత్రలు చేస్తూనే మధ్యలో సిద్దిపేట్, వరంగల్ వంటి ప్రాంతాల్లో బహిరంగ సభల్లో కూడా పాల్గొంటారు. ఈ క్రమంలో కేసీఆర్ బస్సు యాత్ర పర్మిషన్‌పై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్‌ను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి కలిశారు. యాత్రకు సంబంధించి భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యాత్రకు పోలీసుల సహకారం అందించేలా చూడాలని కోరారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

### చెరువుల ఆక్రమణపై ప్రభుత్వానికి

# హైకోర్టు నోటీసులు..




**హైదరాబాద్, ఏప్రిల్ 19 (ప్రజాకలం ప్రతినిధి):** హైదరాబాద్ నగర వ్యాప్తంగా చెరువుల ఆక్రమణ అంశంపై తెలంగాణ ప్రభుత్వం, జీహెచ్ఎంసి, చెరువుల పరిరక్షణ కమిటీ అధికారులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. హైకోర్టు జడ్జ్ ఈవీ వేణుగోపాల్ రాసిన లేఖ ఆధారంగా పిల్ దాఖలైన నేపథ్యంలో కోర్టు ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. నగరంలోని పలు చెరువులు, కుంటలు ఆక్రమణకు గురి కావడం వల్ల నీటి నిల్వలు తగ్గుతున్నాయని, అంతే కాకుండా చాలా ప్రాంతాల్లో వరదలు చెరువుల ఆక్రమణ కూడా కారణమని ఆయన రాసిన లేఖలో పేర్కొన్నారు. చెరువులు ఆక్రమణకు గురికాకుండా చూడటంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని, దీని వల్ల నీటి నిల్వలు తగ్గటమే కాకుండా వాతావరణంలో మార్పులు సంభవించి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని పేర్కొన్నారు. గ్లోబల్ వార్మింగ్, ఎల్నినో, లానినా వంటి తీవ్రమైన సమస్యలకు కూడా దారి తీస్తుందని వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు, దుర్గం చెరువు, సున్నం చెరువు, చిన్న దామెర చెరువు, మేడికుంట, గోసాయి కుంట, పెద్ద చెరువు, గంగారం పెద్ద చెరువు, పీర్జాయిగూడ పెద్ద చెరువు, మద్దెలకుంట, నల్ల చెరువు, అంబర్ చెరువు, చిన్న నారాయుని చెరువు, హస్మత్ పేట్ చెరువులను తక్షణమే పునరుద్ధరించాలని ఆదేశించింది.

**ఆ 106 మంది ఉద్యోగులను విధుల్లోకి తీసుకోండి: హైకోర్టు**

ఐకేపీ, డీఆర్డీఏ ఉద్యోగులకు హైకోర్టులో ఊరట లభించింది. సిద్దిపేట జిల్లాకు చెందిన 106 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని అభియోగంతో ఈసీ వారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఎన్నికల సంఘం సస్పెన్షన్ సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు 10 మంది ఐకేపీ, డీఆర్డీఏ ఉద్యోగులు. పిటిషన్ పై ఏప్రిల్ 19న విచారించిన హైకోర్టు ఐకేపీ, డీఆర్డీఏ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సిద్దిపేటలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ ఏప్రిల్ 7న రాత్రి సిద్దిపేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ కలెక్టర్ పి.వెంకట్రాంరెడ్డి నిర్వహించిన సమావేశానికి సెర్ప్‌కు సంబంధించి 14 మంది ఏపీఎంలు-, 18 మంది సీసీలు, నలుగురు వీవోఏలు , ఒక సీవో, మరో సీబీ ఆడిటర్‌తో కలిపి మొత్తం 38 మంది వచ్చారు. అలాగే ఈజీఎస్ కు సంబంధించి -నలుగురు ఏపీవోలు, ఏడుగురు ఈసీలు, -38 మంది టీఏలు, 18 మంది సీవోలు, మరో ఎఫ్ఏతో కలిపి 68 మంది హాజరయ్యారు. ఈ విషయం వెలుగు చూడడంతో సిద్దిపేట అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్డీవో విచారణ జరిపారు. రెడ్డి ఫంక్షన్ హాల్‌లో సీసీ ఫుటేజీ ఆధారంగా బీఆర్ ఎస్ మీటింగ్‌లో పాల్గొన్న ఉద్యోగులను గుర్తించి సస్పెండ్ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.మను చౌదరి ఈ మేరకు ఏప్రిల్ 8న ఉత్తర్వులు జారీ చేశారు.



# అవినీతి మచ్చ లేని నాయకుడు కేవీఆర్

## -మీర్పేట్ కార్పొరేషన్ లో అందెల శ్రీరాములు ప్రచారం



**మహేశ్వరం, ఏప్రిల్ 19, (ప్రజా కలం)**

ధర్మం కోసం, దేశం కోసం ప్రధాని నరేంద్రమోడీ పోరాటం చేస్తుంటే అవినీతి స్కామ్ ల కాంగ్రెస్ బీఆర్ఎస్ మాత్రం దేశాన్ని విభజించి పాలించేందుకు కుట్ర చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ మండిపడ్డారు. ఉదయం మీర్పేట్ కార్పొరేషన్ లో చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర, దక్షిణ భారత దేశం అంటూ కాంగ్రెస్ విభజన సిద్ధాంతంతో తెలంగాణ సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఉనికి కోల్పోతు న్నం దున్న హస్తం పార్టీకి ఓట్లు మళ్లేలా ఓ వర్గాన్ని మాజీ సీఎం కెసిఆర్ రెచ్చగొడు తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు అందెల శ్రీరాములు యాదవ్. దేశ ప్రజలు మోడీజీని ఇక్కడ కొండాను గెలిపించేందుకు సిద్ధం అయ్యారని భారీ మేజార్టీ ఖాయమని జోస్యం చెప్పారు. ఈకార్యక్రమంలో మీర్పేట్ కార్పొరే షన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, కార్పొరే టర్లు కీసర గోవర్ధన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, మద్ది సబితా రాజశేఖరరెడ్డి, భిక్షపతి చారి, జీఎస్ గాజుల మధు, సోమేశ్వర్, సీనియర్ నాయ కులు మద్ది రాజశేఖర్ రెడ్డి, శూల ప్రభాకర్, యాదగిరి యాదవ్, నాగరాజు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు జేడీ కుమార్, గోలి శ్రీనివాస్, ప్రదీప్, రమేష్ ముదిరాజ్, చిల్లంపల్లి రాజశేఖర్, రాఘవేందర్ ముదిరాజ్, సిద్దాల శ్రీనివాస్, తులసీ ముఖేష్, కాశీరామ్ యాదవ్, నగేష్, గోలి దినేష్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# కవిత బెయిల్ కోసం కేసీఆర్

# బీజేపీకి సీట్లు అమ్ముకున్నడు

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గద్దె దించారని.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని బండకేసి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కవిత బెయిల్ కోసం కేసీఆర్ ప్రధాని మోదీతో రహస్య ఒప్పందం చేసుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 5 ఎంపీ సీట్లను కేసీఆర్ .. బీజేపీకి అమ్ముకున్నారన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కేసీఆర్ .. మోదీ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారన్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కు ఒక్క సీటు కూడా ఇవ్వొద్దన్నారు సీఎం. తెలంగాణలో పదేళ్ల వరకు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తమ ప్రభుత్వాన్ని టచ్ చేయలేరన్నారు. దిగిపోవడానికి తాము అల్లాటప్పాగా అధికారంలోకి రాలేదన్నారు సీఎం. ఇప్పటికే వందరోజుల్లో ఐదు గ్యారంటీలు అమలు చేశామని.. ఆగస్టు 15లోపు 2లక్షల రూణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకుంటానని చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి. అంతేకాకుండా రైతులు పండించిన పంటలకు రూ.500 బోనస్ కూడా ఇస్తామని తెలిపారు. మహబూబాబాద్ లో బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం కోరారు. తండ్రి రెడ్యానాయక్ ను ఇంటికి పంపినట్టే ఆయన బిడ్డ మాలోతు కవితను కూడా ఇంటికి పంపాలని సీఎం ప్రజలకు పిలుపునిచ్చారు.

**నేను హైటెన్షన్ వైర్ లాంటోడిని..**
**ముట్టుకుంటే షాక్ కొడ్తది : సీఎం రేవంత్ రెడ్డి**

తాను హైటెన్షన్ వైర్ లాంటోడినని .. ముట్టుకుంటే షాక్ కొడుతుందన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. పాలమూరులో ఎన్నికల రోడ్ షోలో పాల్గొన్నారు సీఎం. కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు సీఎం. అంతకుముందు మహబూబ్ నగర్ టౌన్లో భారీ ర్యాలీ తీశారు కాంగ్రెస్ నేతలు. ఉమ్మడి జిల్లా మంత్రి జూపల్లి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎంపీ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ పాలమూరు నుంచి గెలిచి చేసిందేమి లేదని విమర్శించారు. పాలమూరును కేసీఆర్ నిర్లక్ష్యం చేశాడని... పాలమూరు లిఫ్ట్ ను కూడా పూర్తి చేయలేదన్నారు. గతంలో పాలమూరుకు మంత్రి పదవులు కూడా దక్కలేదని.. డీకే అరుణ కూడా ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని విమర్శించారు. పాలమూరు అభివృద్ధి కావలంటే 2 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలిపించాలని కోరారు సీఎం రేవంత్. వంశీచంద్ రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని.. తనకు ఎమ్మెల్యేలను కాపాడుకునే శక్తి ఉందన్నారు సీఎం. కారు వర్క్ షాపు నుండి ఇంటికి రాదని.. తుక్కుకు అమ్మాల్సిందేనని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. ఆడబిడ్డలనుఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకొచ్చారు.

# కడియంది నీతిలేని చరిత్ర...

## అధికారం ఎక్కడ ఉంటే అక్కడ కడియం

- రాజకీయ జన్మనిచ్చిన ఎన్టీఆర్ కు వెన్నుపోటు - వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు
- తండ్రి రాసిచ్చిన స్క్రిప్టును కావ్య చదువుతుంది - మాదిగ జాతి నాయకుల ఎదుగుదలను అడ్డుకున్న కడియం
- వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్

**హనుమకొండ ఏప్రిల్ 18 ప్రజా కలం ప్రతినిధి**

కడియంది నీతిలేని చరిత్ర అని వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. హన్మకొండ హంటర్ రోడ్డులో బిజెపి పార్లమెంటరీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ మాట్లాడుతూ కడియం శ్రీహరి నీతి లేకుండా అధికారం ఎక్కడుంటే అక్కడికి వెళ్లి పదవులు అనుభవిస్తూ వారికి వెన్నుపోటు పొడుస్తూ రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్నాడని అన్నారు. పదేండ్లు మంత్రి పదవి ఇచ్చిన టిడిపి అధినేతను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు తెచ్చుకుని పదవి కోసం బిఆర్ఎస్ లో చేరిండు బీఆర్ఎస్ అధికారం పోగానే మళ్ళీ పదవి, పైసల కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యకుండా కాంగ్రెస్ లో చేరిండని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ టికెట్ ఇస్తే ఆయనకు వెన్నుపోటు పొడిచి బీఆర్ఎస్ లో ఎన్నికల ఖర్చు పేరిట పైసలు తెచ్చుకుని రాత్రికి రాత్రి కాంగ్రెస్ లో చేరిండన్నారు. కడియం శ్రీహరి పైసల కోసం చెయ్యని అవినీతి లేదు, పదవి కోసం చెయ్యని కక్కుర్తి పని లేదు. కడియం నీ మాటలు, వేషాలు, ఆరోపణలు చూసి ఊసరవెల్లులే సిగ్గుపడుతున్నాయి అన్నారు. మాదిగ జాతికి అడుగడుగునా అన్యాయం చేస్తున్నావని మాదిగ జాతి మొత్తం



పార్టీలకతీతంగా నిన్ను ప్రశ్నిస్తుంటే దానికి సమాధానం చెప్పుకోలేని కడియం వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నాడన్నారు. నిత్యం నీతి నిజాయితీ గురించి మాట్లాడే కడియం శ్రీహరి ఏ వ్యాపారాలు చేయకుండా ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఎలా పోటీ చేశాడు ఆస్తులు ఎలా సంపాదించాడని ప్రశ్నించారు. మరోసారి వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాలా బిజెపి అధ్యక్షులు రావు పద్మ, గంటా రవి కుమార్, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, పార్లమెంటరీ ప్రబారి మురళిధర్, వరంగల్ తూర్పు బిజెపి ఇంచార్జ్ ప్రదీప్ రావు, పార్లమెంటరీ కన్వీనర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో రెండవ రోజు మూడు నామినేషన్లు

## -రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక



**మహేశ్వరం, ఏప్రిల్ 19, (ప్రజా కలం)**

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చేవెళ్ళ లోక్ సభ నియోజక వర్గానికి సంబంధించి రెండవ రోజైన శుక్రవారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. బి ఎల్ టీ ఫ్రంట్ ఆధ్వర్యంలో సిపిఎం (యూ ) పార్టీ అభ్యర్థిగా వనం సుధాకర్, ఇండియన్ నేషనల్ లీగ్ పార్టీ అభ్యర్థిగా ముహమ్మద్ చాంద్ పాషా, భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తరపున ప్రతిపాదకులు మేకల భిక్షపతి నామినేషన్ వేశారని వివరించారు. కాగా, మొదటి, రెండవ రోజు కలుపుకుని ఇప్పటి వరకు మొత్తం ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు.



# మండల పరిధిలో ఓటు హక్కుపైన అవగాహన

## డి అర్ డి ఓ శ్రీలత ఎంపీడీవో సరిత

**మహేశ్వరం, ఏప్రిల్ 19, (ప్రజా కలం)**

కందుకూరు మండల పరిధిలో ఓటు హక్కు పైన




అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డి అర్ డి ఓ శ్రీలత ఎంపీడీవో సరిత మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాముఖ్యత ఫోటోకు ఇలా వినియోగించుకోవాలి వాటిపై పూర్తిగా వివరించారు.

ఈ కార్యక్రమంలో డి అర్ డి ఓ శ్రీలత ఎంపీడీవో సరిత మున్సిపల్ కమీషనర్ తుక్కు గూడ ఏ పి ఎం కవిత, మండల సమాఖ్య సిబ్బంది పంచాయతీ కార్య దర్శులు మండల సమాఖ్య ప్రసిడెంట్ కె.కవిత, సంఘాల సభ్యులు హాజరు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

**తుర్కపల్లి (ప్రజాకలం)**

వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో కార్యదర్శులు నీటికి సంబంధించిన ఏడు రిజిస్టర్ లను రోజువారీగా నిర్వహణ చేయాలని అన్నారు. మండలంలో ఇప్పటివరకు ఎలాంటి నీటి సమస్య లేదని అన్నారు .నీటి సమస్య వచ్చినచో అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. ఝాన్సీ లక్ష్మీబాయి, గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు ,తదితరులు పాల్గొన్నారు



# బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ గా పద్మ అనిల్ ముదిరాజ్



**మహేశ్వరం, ఏప్రిల్ 19, (ప్రజా కలం)**

బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ గా పద్మ అనిల్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఇది రెండోసారి ఈ సందర్భంగా పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ నూతన రంగారెడ్డి జిల్లా బీజేవైఎం కమిటీ ఎన్నిక సందర్భంగా పార్టీకి చేస్తున్న నిస్వార్థ సేవను గుర్తించి తిరిగి ఎంతో ప్రతిష్టత్మకమైన బాధ్యత బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ గా తిరిగి 2వ సారి ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీకి సేవ చేసే అదృష్టం కల్పించిన తల్లోజు ఆచారికి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు యాదిష్ కి పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ పార్టీ ప్రతిష్టకు, అభివృద్ధికి, గెలుపుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# కాంగ్రెస్ జన జాతర సభలో మంత్రి సీతక్క ప్రసంగం..

ఏప్రిల్ 19, ములుగు జిల్లా ప్రజాకలం ప్రతినిధి : మహబూబాబాద్ జన జాతర సభలో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కామెంట్స్....గడిచిన 10 యేండ్ల నరేంద్ర మోడీ పాలనలో నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదు ఇప్పుడు జరుగుతున్నయుద్ధం



పేదల పక్షాన కొట్లాడుతున్న రాహుల్ గాంధీ పేదల డబ్బులను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నా మోడీ మధ్య జరుగుతున్న యుద్ధం ఈ ఎన్నిక ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవాన్ని పెంచే ఎన్నికగమనించండి. ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం. ఇది ప్రజలు గమనించాలి ఈ ఎన్నిక బలరాం నాయక్ ఎన్నిక కాదు రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి చేసే ఎన్నిక. ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ప్రజలకు కులాలకు మధ్య చిచ్చు ఉండకూడదు. రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి గా చెయ్యడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పని చేయాలి ఉద్యోగులకు నిరుద్యోగులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలని బిజెపి చూస్తుంది ఈ రాష్ట్రానికి ఏమి చేశారు అని బిజెపి నాయకులు ఓట్లు అడుగుతరు ప్రజలకు సమాధానం చెప్పాలి. బలరాం నాయక్ బోల శంకరుడు అతను ప్రజల మనిషి ప్రజలతోనే జీవిస్తాడు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ని భారీ మెజార్టీ తో గెలిపించాలి మంత్రి సీతక్క కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక చట్టాలు తీసుకచ్చి పేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది నరేంద్ర మోడీ లక్షల కోట్ల రూపాయల ప్రజా ధనాన్న కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేశారు పేదల పై జీఎస్టీ భారం మోపి పేదల నడ్డివిరిచారు అన్నారు మహబూబాబాద్ జన జాతర సభకు అశేషంగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు.

# దళితుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## కడియం కావ్యకే మాదిగ హక్కుల దండోరా మద్దతు

## తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టే పద్మయ్య

## పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్యని గెలిపించాలని పిలుపు

ఏప్రిల్ 19 (హన్మకొండ/ఐనవోలు) ప్రజా కలం ప్రతినిది తెలంగాణ రాష్ట్రంలో దళితులకు న్యాయం చేయగల ఏకైక పార్టీ కాంగ్రెస్ అని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ సామాజిక వర్గం అంతా కాంగ్రెస్ పార్టీకే మద్దతు పలుకుతుంది అని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టే పద్మయ్య తెలిపారు. శుక్రవారం ఐనవోలు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇందిరాగాంధీ హయాం నుంచి మాదిగ జాతిని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ అని పేదలకు ఇళ్లు నిర్మించి దళిత కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన చేసి మాదిగ జాతికి ఔన్నత్యాన్ని కల్పించిన పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ ఆరు సూత్రాల మాదిరిగానే ఇప్పుడు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకం ప్రజల మన్ననలు పొందుతుందని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ని భారీ మెజారిటీతో గెలిపించాలని కొట్టే పద్మయ్య కోరారు. అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ మాదిగ జాతి గురించి మాట్లాడని ఆరూరి రమేష్ ఇప్పుడు కుల రాజకీయాలు చేస్తూ దళిత బహుజనుల మాన ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఉన్న మత తత్వ పార్టీ ఐన బీజేపీ తీర్థం పుచ్చుకున్న దళిత ద్రోహి ఆరూరి అని విమర్శించారు.



మరి అలాంటి ఆరూరి కి ఎన్నికల్లో ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని ఆయన తెలిపారు. కుటుంబ పాలనతో 10 ఏళ్ళు రాష్ట్రాన్ని అధోగతి పట్టించిన భారాసను గత ఎన్నికల్లో ప్రజలు చీకొట్టారని ఈ ఎన్నికల్లో అదే పునరావృతం అవుతుంది అని ఆయన తెలిపారు. అందుకే స్వతహాగా డాక్టర్ అయ్యి ఎంతో మంది పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి తనలోని సేవాభావాన్ని నిరూపించుకున్న కడియం కావ్య అభ్యర్థిత్వాన్నీ మరియు పేదల పక్షపాతి ఐన రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ పార్టీని బలపర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇల్లందుల సమ్మయ్యరాష్ట్ర కార్యదర్శి దుపాకి నరేందర్ కాయిత ప్రసాద్ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్ ప్రధాన కార్యదర్శి బొమ్మెర నరేందర్ ఐనవోలు మండల అధ్యక్షుడు గద్దల బాబు మండల నాయకులు సందీప్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు .

# జిల్లాలో పోలీసులు వాహనాల విస్తృత తనిఖీలు

## వనపర్తి జిల్లా లో చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) వీరా రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి / ఏప్రిల్ 19/ ప్రజా కలం న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షితమూర్తి ఐపీఎస్ ఆదేశా నుసారం వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ శ్రీ ఎస్ వీరారెడ్డి, పెద్దమందడి పోలీస్ స్టేషన్, మోజర్ల %చీఎ% 44 దగ్గర వాహనాల తనిఖీ చేశారు. ఇట్టి తనికి లలో ఒక వాహనం లో ఒక వ్యక్తి వద్ద 53400/- రూపాయలు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేయడం జరిగినది. మరియు పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో బుద్ధారం చెక్పోస్ట్ దగ్గర ఒక వ్యక్తి నుండి 1, 50,000/- సీజ్ చేయడం జరిగినది ఈరోజు వనపర్తి జిల్లాలలో మొత్తం , 2,53,400/- రూపాయలు మరియు 15 లీటర్ల మద్యం పట్టుకోవడం జరిగినది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి గారు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉ ంటుందని, మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ. 50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూపాలని తెలిపాడు. లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలను స్వేచ్ఛ మరియు నిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తున్నదని తెలియజేశారు...

## ట్రాక్టర్ రివర్స్ పోటీల లో యరమల భాస్కర్ రెడ్డి యూత్ గెలుపు



మధిర ఏప్రిల్ 19( ప్రజా కలం ప్రతినిధి ) మధిర/ఎర్రుపాలెం మండల పరిధిలోని ఇనగాలి గ్రామంలో అంకమ్మతల్లి, మహాలక్ష్మి తల్లుల తిరునాళ్ల మహోత్సవ సందర్భంగా శుక్రవారం మండల స్థాయి ట్రాక్టర్ రివర్స్ పోటీలు ఘనంగా ముగిసాయి. ట్రాక్టర్ రివర్స్ పోటీలో ప్రథమ బహుమతి,ద్వితీయ బహుమతి,తృతీయ బహుమతులను సఖీనవీడు గ్రామానికి చెందిన యరమల భాస్కర్ రెడ్డి యూత్ సభ్యులు మల్లారపు శ్రీనివాసరావు, చిన్నం రామకృష్ణ,యరమల నర్సిరెడ్డి, గెలుపొందారు. ఈ ప్రైజులని 21 వ తారీకు ఆదివారం అందజేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## ప్రజలు కూ సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించండి



మధిర ఏప్రిల్ 19 ( ప్రజా కలం ప్రతినిధి ) మధిర మండలం పరధి లో పీహెచ్సీ దెందుకురు ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున డిప్యూటీ డి యం హెచ్ ఓ డా సైధులు దెందుకు రు పీహెచ్సీ నీ ఆకస్మికంగా తనిఖీ చేసినారు అనంత్రం పీహెచ్సీ వైద్య డు డా పృథ్వి రాజ్ నాయక్ ను పీహెచ్సీ లో అందించబడుతూన్న సేవలు గురించి వివరాలు అడిగి రికార్డు లు వెరిఫికేషన్ చేసి పీహెచ్సీ స్టాఫ్ కూ పారా మెడికల్ సిబ్బంది కి పలు చూసినలు ఇచ్చి ప్రజలు కూ సంపూర్ణ ఆరోగ్య సేవలు అందు బాటులో ఉండి సేవలు అందించాలి అని వివరించారు పీహెచ్సీ టార్గెట్ అచ్చువ్ మెంట్లు స కాలం పూర్తి చేయాలి అని తెలిపినరు అదే విధంగా మడు పల్లి బస్తీ దావఖన ను కూడ సందర్చించి అక్కడ వున్నా వైద్య సిబ్బంది కొత్తగా వచ్చిన ఎంఎల్ హెచ్పి మిడ్ లెవల్ హెల్త్ ప్రొవై డా ర్ వెంకట్ లక్ష్మి నీ మిగతా పారా మెడికల్ సిబ్బంది నీ బస్తీ దావఖన సేవలు బ్లడ్ శాంపిల్ టార్గెట్ గురించి మరియు రోజు వారి ఓపిసేవలు యెక్క రీ కార్డులు తనిఖీ చేసి ఆరోగ్య సేవలు చూసిన లు ఇచ్చారు ఈ కార్యక్రమం లో డా సైధులు తో పాటు ఎన్ హెచ్ ఎం జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి నీలోహనా మేడం ఆరోగ్య శాఖ జిల్లా మాస్ మీడియా అధికారి కాసినాధ్ పీహెచ్ వైద్య సిబ్బంది పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన నిర్మాణ సముదాయాల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన జడ్పీ చైర్మన్ కమల్ రాజ్



మధిర ఏప్రిల్ 19 ( ప్రజా కలం ప్రతినిధి ) మధిర పట్టణంలోని కరివేద సుధాకర్, వేముల శ్రీనివాసరావు, వేముల విశ్వనాథం ,గుర్రం నరసింహారావు తదితరులు జాయింట్ గా నిర్మిస్తున్న నూతన గృహ నిర్మాణ సముదాయ శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజు, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు రంగా వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ చైర్మన్ రంగా హనుమంతరావు, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణం అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షుడు జగన్ మోహన్ రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి రంగారావు, పులఖండం చంద్రశేఖర్, టిఆర్ఎస్ నాయకులు బి.వి.ఆర్, గోపాలరావు హాజరయ్యారు.

## కామ్రేడ్ కనకపుడి శ్రీను పార్థివ దేహానికి నివాళులు అర్పించిన పొన్నం వెంకటేశ్వరరావు

మధిర ఏప్రిల్ 19( ప్రజా కలం ప్రతినిధి ) సిరిపురం గ్రామ సిపిఎం నాయకులు కామ్రేడ్ కనకపుడి శ్రీనివాసరావు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతు నిన్న రాత్రి మరణించారు. అయినా పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామ్రేడ్ కనకపుడి శ్రీను పార్టీకి నమ్మకమైన నాయకుడు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన పార్టీ కోసం నిలబడినటువంటి వ్యక్తి తన తండ్రి వారసత్వంగా పేదల పక్షాన పోరాడే ఎర్రజెండా కోసం తుదికంటూ నిలబడ్డ వ్యక్తి మరియు గ్రామంలో అనేక సమస్యల పైన పోరాడిన వ్యక్తి వ్యవసాయ కూలీల పోరాటంలో దళితులందరికీ దళిత బంధు కావాలని జరిగిన పోరాటంలో ఇల్లు కోసం ఇళ్ల స్థలాల కోసం జరిగిన పోరాటంలో సొంత పనులు మానుకొని ప్రజల కోసం పోరాడినటువంటి గొప్ప నాయకుడని అన్నారు. కామ్రేడ్ కనకపుడి శ్రీను మృతి పార్టీకి వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు, మండల కార్యదర్శి మందా. సైదులు, డివైపు జిల్లా అధ్యక్షుడు మద్దెల ప్రభాకర్, సిఐటి నాయకులు మధు,చారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రియురాలి భర్తను చంపడానికి ప్రయత్నించిన జెడ్పీటీసీ భర్త

### - బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జెడ్పీటిసి భర్తపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

### - వృద్ధురాలిపై దాడి - బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కుటుంబ సభ్యుల ఆందోళన




వనపర్తి జిల్లా ప్రతినిధి/ పెబ్బేరు / ఏప్రిల్ 19 / ప్రజా కలం న్యూస్ : ప్రియురాలు భర్తను చంపడానికి ప్రయత్నించిన పెబ్బేరు జెడ్పిటిసి భర్త పెద్దింటి వెంకటేష్ మరియు వారి తమ్ముళ్లపై పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేసినట్టు బాధితుడు మరగాల రాములు వారి కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకోవడమే కాక నాతో సంసారం చేయకుండా జడ్పిటిసి భర్త అప్పటి బీఆర్ఎస్ అధికార పార్టీ అండదండలతో మా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేశాడని ఈ విషయంలో గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన మాపైన అక్రమ కేసులు పెట్టించాడని తెలిపారు. అంతేకాక శుక్రవారం ఉదయం నన్ను బైకుతో గుద్ధి అత్యా యత్నం చేయడానికి ప్రయత్నించాడు. దీనికి మా కుటుంబ సభ్యులు అడ్డురాగా జడ్పిటిసి మరియు భర్త పెద్దింటి వెంకటేష్ వారి తమ్ముళ్లు మా కుటుంబ సభ్యులను దూషించి వారిపై వేడి నీళ్లు చల్లి దాడి చేశారు. ఇనుపరాళ్ళతో కొట్టడం జరిగింది. నాకు బీఆర్ఎస్ నాయకుడు పెద్దింటి వెంకటేష్ తో ప్రాణహాని ఉ ందని ఫిర్యాదులో పేర్కొన్నానని తెలిపారు. ఇట్టి విషయాన్నీ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళతామని తక్షణమే బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు..

## వేసవి కాలం ముగిసే నాటికి వంతెనల నిర్మాణాలు పూర్తవ్వాలి

### - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి / ఏప్రిల్ 19/ ప్రజా కలం న్యూస్ : వనపర్తి నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల రహదారుల మధ్యన నిర్మిస్తున్న వంతెనల నిర్మాణాలను వేసవికాలం పూర్తయ్య లోపు పూర్తి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఖిల్లా ఘనపురం మామిడిమాడ, సల్కలాపురం మధ్యలో రూ. 2 కోట్ల వ్యయం తో నిర్మిస్తున్న వంతెన నిర్మాణా లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం రహదారులను అన్నింటినీ బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, వెంకట్రావు, ఖ్యామ వెంకటయ్య,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన నాగర్ కర్నూలు పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




వనపర్తి జిల్లా ప్రతినిధి / నాగర్ కర్నూల్ / ఏప్రిల్ 19 / ప్రజా కలం న్యూస్ : ఆర్ .యస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ దాఖలలో పాల్గొన్న మాజీ మంత్రి. శుక్రవారం నాగర్ కర్నూలు పార్లమెంట్ బి.ఆర్. ఎస్ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తన నామినేషన్ రిటర్నింగ్ అధికారి కి సమర్పించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఐ .పి .ఎస్ అధికారిగా మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న ప్రవీణ్ కుమార్ మన అభ్యర్థి కావడం నియోజకవర్గ ప్రజల అదృష్ట మని అన్నారు. శుక్రవారం వారి నామినేషన్ రుసుము కూడా ఆయన అభిమానులు ఒక్కో రూపాయి చొప్పున అందించి మీ గెలుపులో మా భాగ స్వామ్యం వుండాలని కోరుకున్నారంటే వారి సమర్థత మనకు అర్ధం అవుతుంది. మన ప్రాంత సమస్యలు పార్లమెంట్లో ప్రస్తావించి మన గొంతుక ప్రవీణ్ కుమార్ నీ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమము లో మాజీ ఎం.ఎల్. ఎలు జైపాల్ యాదవ్,మర్రి. జనార్దన్ రెడ్డి,గువ్వల. బాలరాజు,నియోజకవర్గ కో. ఆర్డినేటర్ అభిలాష్ రావు,మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్ పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే.

వలిగొండ ఏప్రిల్ 20 ప్రజాకలం: మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం-1లో అంగన్వాడీ చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ గ్రాడ్యుయేషన్ డే కు సీడీపీవో శైలజ ముఖ్య అతిథిగా పాల్గొని అసైన్మెంట్ యాక్టివిటీస్ ప్రతిభ కనబర్చిన చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులను అందించి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు,తల్లులు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ధనమ్మ,అంగన్వాడీ టీచర్ ప్రేమలత,తల్లులు రమ్య, మానస,స్వప్న, అనిత,మమత, కవిత తదితరులు పాల్గొన్నారు

## బిజెపి గెలిపి లక్ష్యంగా కలిసి పనిచేయాలి

### -ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జితేందర్ ముదిరాజ్

**శంషాబాద్ , ఏప్రిల్ 19, (ప్రజా కలం)** బిజెపి గెలిపి లక్ష్యంగా కలిసి పనిచేయాలని శంషాబాద్ మున్సిపల్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జితేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా జితేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం కోసం కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పని చేయాలని ఆయన అన్నారు. బిజెపి గెలుస్తేనే చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ భారీ మెజార్టీ కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి పార్టీని గెలిచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జితేందర్ ముదిరాజ్ అన్నారు.



## బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించండి

### - కడుకుంట్ల ప్రచారంలో బిజెపి నాయకులు

వనపర్తి జిల్లా ప్రతినిధి / కడుకుంట్ల / ఏప్రిల్ 19/ ప్రజా కలం న్యూస్ : శుక్రవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెప అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు మద్దతుగా సీనియర్ నాయకులు గోప్లాపురం వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి



ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోపులాపురం వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ మూడవసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా గద్దెనెక్కాలంటే అందరూ కూడా భారతీయ జనతా పార్టీ పార్టీకి మద్దతుగా నిలబడి బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కమలం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, భరత్ ప్రసాద్ ను ఎంపీగా విజయం సాధిస్తే ప్రధానమంత్రి మోడీ ఆశీస్సులతో నాగర్ కర్నూల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉంచడానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. ప్రచారంలో మండల అధ్యక్షులు సంద వెంకటేష్ బూత్ కమిటీ అధ్యక్షులు బొడ్డుపల్లి శీను చింతకాయల అంజి తిరుమలేష్ యాదవ్ రాము తదితరులు పాల్గొన్నారు.


దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia ద.మ. రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును

నం. Y/C. ఇ-వేలం / HYB/2024-25, తేది : 16.04.2024.

హైదరాబాద్ డివిజన్‌లో కమర్షియల్ కాంట్రాక్టుల కొరకు ఇ-వేలం ప్రకటన

PUB/0357

హైదరాబాద్ డివిజన్ వారు వాణిజ్య ఆర్జన కాంట్రాక్టులు & NFR కాంట్రాక్టు కొరకు ఇ-వేలాన్ని అమలుపరుస్తున్నారు. అందువలన దిగువ కేటగిరీల కొరకు HYB డివిజన్ వారు ఇ-వేలం నిర్వహిస్తున్నారు.

| క్ర. సం. | కేటగిరీ | కేటలాగ్ నం. | వివరాలు | వేలం తేది | వేలం ప్రారంభ సమయం | వేలం ముగింపు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1. | MSS-HYB-KCG-Digil-43-24-1 (సకల విధ స్టాటిక్ సేవ - స్టేషన్‌ల వద్ద డిజిటల్ లాకర్లు) | HYB-MSS-20 | కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద డిజిటల్ స్టోరేజ్ లాకర్ల యొక్క స్థాపన, నిర్వహణ మరియు ఆపరేషన్ | 24-04-2024 | 11:00 | 11:30 |
| 2. | పార్కింగ్ | HYB-PRKG-035 | 05 స్టేషన్లు అనగా సఫిల్‌గూడ, బొల్లారం (వేరే వైపు) నవీపేట, గుండ్లపోచంపల్లి & సీతాఫల్ మండి రైల్వే స్టేషన్ల వద్ద పార్కింగ్ లాట్ల ప్రధానం. | 25-04-2024 | 11:00 | 12:10 |
| 3. | పార్కింగ్ | HYB-PRKG-036 | కామారెడ్డి (మెయిన్) రైల్వే స్టేషన్ వద్ద పార్కింగ్ లాట్ ప్రధానం | 26-04-2024 | 13:00 | 13:40 |
| 4. | పార్కింగ్ | HYB-PRKG-037 | మలక్‌పేట్ (మెయిన్) రైల్వే స్టేషన్ వద్ద పార్కింగ్ లాట్ ప్రధానం | 01-05-2024 | 11:30 | 12:00 |
| 5. | MSS-HYB-KRNT-Hlthk-13-24-1 (సకల విధ స్టాటిక్ సేవ - హెల్త్ కియోస్క్) | | కర్నూల్ సిటీ రైల్వే స్టేషన్ వద్ద హెల్త్ కియోస్క్ యొక్క స్థాపన, నిర్వహణ మరియు ఆపరేషన్ | | | |
| 6. | MSS-HYB-NZB-Hlthk-8-24-1 (సకల విధ స్టాటిక్ సేవ - హెల్త్ కియోస్క్) | HYB-MSS 07 | నిజామాబాద్ రైల్వే స్టేషన్ వద్ద హెల్త్ కియోస్క్ యొక్క స్థాపన, నిర్వహణ మరియు ఆపరేషన్ | 02-05-2024 | 11:30 | 11:50 |
| 7. | MSS-HYB-ATC-EVC-15-23-1 (సకల విధ స్టాటిక్ సేవలు - EV చార్జింగ్ స్టేషన్లు) | | ఆర్ట్స్ కాలేజ్ రైల్వే స్టేషన్ వద్ద EV చార్జింగ్ | | | |
| 8. | ADVT-EFF-152648-24-1 (ప్రకటనలు - ట్రైన్ బయట (ఫుల్‌ఫేస్)) | HYB-PUB-023 | ట్రైన్ నం. 17625 KCG-RAL ఎక్స్‌ప్రెస్ వయా గుంటూరు బయట ప్రకటన హక్కుల ప్రధానం | 02-05-2024 | 11:30 | 12:00 |
| 9. | ADVT-EFF-95527-24-1 (ప్రకటనలు - ట్రైన్ బయట (ఫుల్‌ఫేస్)) | HYB-CP-023 | ట్రైన్ నం. 12797/12798 కాచిగూడ - చిత్తూర్ వయా కర్నూల్ సిటీ, డోన్ బయట ప్రకటన హక్కుల ప్రధానం | 02-05-2024 | 11:40 | 12:10 |

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

నం. Y/C.79/Catg./ ఇ-వేలం / 2024, తేది : 15.04.2024.

హైదరాబాద్ డివిజన్‌లో ఇ-వేలం ద్వారా క్యాటరింగ్ టెండర్ల ఆహ్వానం

PUB/0358

దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్‌పై వివిధ ప్రదేశాల కొరకు ఇ-వేలం ద్వారా వేలం క్యాటలాగ్‌కి సంబంధించిన టెండర్లు కోరే కాపీ క్రింద జతచేయబడినవి.

| క్ర. సం. | కేటగిరీ | కేటలాగ్ నం. | వివరాలు | వేలం తేది | వేలం ప్రారంభ సమయం | వేలం ముగింపు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1. | కేటరింగ్ GMU & SMU | HYB-CATG-010 | బొల్లారం (001), డిచ్‌పల్లి (001), లాలాగూడ హాల్ట్ (001), మేడ్చల్ (002), కార్కేలి (001), విద్యానగర్ (001), కౌకుంట్ల (001), ఉమ్రి (002), మలక్‌పేట్ (006), శివున్‌గావ్ (001), సీతాఫల్‌మండి (001), నవీపేట్ (001), మహబూబ్‌నగర్ (007), మహబూబ్‌నగర్ టౌన్ హాల్ (001), మనోహరాబాద్ (001), మల్కాజ్‌గిరి (002), మీర్జాపల్లి (001), ఫూదూరు (001) యొక్క టి స్టాల్ కాంట్రాక్ట్ ప్రధానం. | 25-04-2024 | 11:00 | 14:20 |
| 2. | వాటర్ వెండింగ్ మెషిన్లు (WVMs) | HYB-WVM-003 | క్లస్టర్--1 స్టేషన్లు అనగా కాచిగూడ-05 యూనిట్లు, సీతాఫల్ మండి - 1, విద్యానగర్-1, మలక్‌పేట్-1, ఉప్పుగూడ-1 మరియు ఫలక్‌నుమా-(02 యూనిట్లు), మొత్తం నం. WVMS - 11 యూనిట్ల వద్ద స్టాండ్ అలోన్ ప్రాతిపదికన వాటర్ వెండింగ్ మెషిన్‌ల స్థాపన మరియు నిర్వహణ కొరకు కాంట్రాక్ట్ ప్రధానం. | 26-04-2024 | 11:00 | 11:50 |
| | వాటర్ వెండింగ్ మెషిన్లు (WVMs) | HYB-WVM-003 | క్లస్టర్-2 స్టేషన్లు అనగా కర్నూల్ సిటీ-03 యూనిట్లు, మహబూబ్‌నగర్-02 యూనిట్లు మరియు గద్వాల్-1 యూనిట్, మొత్తం నం. WVMS - 06 యూనిట్ల వద్ద స్టాండ్ అలోన్ ప్రాతిపదికన వాటర్ వెండింగ్ మెషిన్‌ల స్థాపన మరియు నిర్వహణ కొరకు కాంట్రాక్ట్ ప్రధానం. | 26-04-2024 | 11:00 | 11:50 |
| | వాటర్ వెండింగ్ మెషిన్లు (WVMs) | HYB-WVM-003 | క్లస్టర్-3 స్టేషన్లు అనగా నిజామాబాద్-03 యూనిట్లు, బాసర-01 యూనిట్, కామారెడ్డి-02 . యూనిట్లు మరియు ధర్మాబాద్-01 యూనిట్లు, మొత్తం నం. WVMS - 07 యూనిట్ల వద్ద స్టాండ్ అలోన్ ప్రాతిపదికన వాటర్ వెండింగ్ మెషిన్‌ల స్థాపన మరియు నిర్వహణ కొరకు కాంట్రాక్ట్ ప్రధానం. | 26-04-2024 | 11:00 | 11:50 |

A0455 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

## పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి ముగ్గురు అభ్యర్థుల నామినేషన్




పెద్దపల్లి,ఏప్రిల్ 19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) 02-పెద్దపల్లి ఎస్సీ పార్లమెంటు స్థానానికి రెండవ రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున కొప్పుల ఈశ్వర్,కాంగ్రెస్ పార్టీ తరపున గడ్డం వంశీ కృష్ణ ఇరువురు రెండు సెట్ లు,భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున కొంకటి లింగమూర్తి ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని,ఇప్పటి వరకు మొదటి,రెండు రోజులు కలుపుకొని ఏడుగురు అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన నేత గీట్ల

**- ఎమ్మెల్యే విజయరమణా రావు**

**- ఘనంగా గీట్ల ముకుందరెడ్డి 19వ వర్ధంతి**




పెద్దపల్లి,ఏప్రిల్ 19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి 10వ వర్ధంతిని గీట్ల కుటుంబ సభ్యులు,ఆయన అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన స్వగ్రామం అయిన కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలోని గీట్ల ఘాటు వద్ద వారి కుటుంబ సభ్యులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు స్వర్గీయ గీట్ల ముకుంద రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘాటు వద్ద శ్రద్దాంజలి ఘటించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలినిచి నేత స్వర్గీయ గీట్ల ముకుంద రెడ్డి అని,ఎమ్మెల్యేగా పెద్దపల్లి నియోజక వర్గానికి ఎనలేని కృషి చేసి ఈ ప్రాంత అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడిన నాయకుడు అని కొనియాడారు.ఆయనతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గీట్ల రాజేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్,యాట మల్లారెడ్డి,తులా మనోహర్ రావు,అక్కపాక నరేష్,తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,గీట్ల అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట రామాలయం నూతన అధ్యక్షుని ఏకగ్రీవ ఎన్నిక



ఎండపల్లి : ఏప్రిల్ 19 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో శుక్రవారం రోజున రామాలయ వ్యవస్థాపకులు ఆలయ అధ్యక్షులు గురు స్వామి బొమ్మరవెల్లి రాజేశం మరియు భక్తాంజనేయ ఆలయ వ్యవస్థాపకులు న్యాతరి మల్లేశం వీరి ఇద్దరి ఆధ్వర్యంలో రామాలయ మరియు అభయ ఆంజనేయ ఆలయ కమిటీ అధ్యక్షుల కొరకు ఈరోజు నూతన అధ్యక్షుని కొరకు తొమ్మిది మంది పోటీ లో ఉండగా వారు అందరు కలిసి ఒకరిని నూతన అధ్యక్షులుగా అట్ల దామోదర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా గోనె సంతోష్ రెడ్డి మామిడిపెల్లి రామయ్య ప్రధాన కార్యదర్శిగా తాడికొండ కిషన్ రావు సలహాదారుడు పొన్నం గురువయ్య కోశాధికారిగా తిగుళ్ల నరసింహారెడ్డి బోయినపెల్లి వెంకట్ రావు రావు హనుమంతరావు అట్ల జగన్మోహన్ రెడ్డి ఎన్నికైన వారు అందరు మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు గారి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పరామర్శ

మెట్ పల్లి, ఏప్రిల్ 19 (ప్రజాకలం ప్రతినిధి) : నిత్య సాయి హాస్పిటల్, డాక్టర్ రాఘవేంద్రరావు ( రఘు) తండ్రి చిట్నేని కిషన్ రావు గురువారం రోజున స్వర్గస్తులయ్యారని తెలుసుకొని వారిని జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ శుక్రవారం పరిమర్శించారు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,తో పాటు వారి వెంట , మర్రి పోచయ్య, డాక్టర్, విద్యాసాగర్ రెడ్డి.తదితరులు ఉన్నారు.



# మీ సేవకుడై వస్తున్నా ఆశీర్వదించండి

**- పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ**

**- పెద్దపల్లిలో నామినేషన్ దాఖలు చేసిన గడ్డం వంశీకృష్ణ**



పెద్దపల్లి,ఏప్రిల్ 19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) : ప్రజలు తనను ఆశీర్వదించి ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి సేవకుడిగా పనిచేస్తానని పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అన్నారు.శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు,ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,నేతకాని సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గం నరేష్ లతో కలిసి ఒకసెట్ ను,తన కుటుంబ సభ్యులతో కలిసి ఒకసెట్ తో పెద్దపల్లిలో శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ మేరకు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు నామినేషన్ పత్రాలను ఆయన సమర్పించారు.అనంతరం వంశీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ గత పదేళ్లుగా నిరుద్యోగుల బలిదాలపై బారాస ప్రభుత్వం పరిపాలన చేసిందని విమర్శించారు. కేసీఆర్ సర్కార్ పదేళ్లుగా పెద్దపల్లి పార్లమెంట్ ను పట్టించుకోలేదన్నారు.గత సర్కార్ ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్న ఆయన కాంగ్రెస్ హయాంలోనే దేశంలో కార్మికుల కోసం పెన్షన్ స్కీం తీసుకొచ్చిన ఘనత తన తాత గడ్డం వెంటకటస్వామి (కాక) అని గుర్తు చేశారు.కార్మికుల కోసం కాకా ఎంతో చేశారని చెప్పారు.ఈ ప్రాంత ప్రజలు తనను మీ కుటుంబంలోని చిన్నకొడుకుగా బావించి ఆశీర్వదించాలని కోరారు.పెద్దపల్లి ఎంపీగా గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పింస్తామన్నారు.నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటామన్నారు. ప్రజా సంక్షేమానికి అండగా ఉండేది కాంగ్రెస్సేనని తెలిపారు.సంక్షేమం దిశగా కాంగ్రెస్ ముందుకెళ్తుందన్నారు.బీఆర్ఎస్,బీజేపీకి ఓటు అడిగే హక్కులేదన్నారు.గత సర్కార్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు.అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ తో కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ గా సబ్బు రాజకుమారి



పెద్దపల్లి,ఏప్రిల్ 19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు సంబంధించిన అమ్మ ఆదర్శ పాఠశాల నూతన చెర్మెన్ గా సబ్బు రాజకుమారి-సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.నూతంగా ఎన్నికైన చైర్మన్ సబ్బు రాజకుమారి-సతీష్ ను కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే కాంపు ఆవరణలో శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజులలో కొత్తపల్లి పాఠశాలను అన్ని వసతులతో పూర్తిగా అభివృద్ధి చేయాలని సూచించారు.పాఠశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాఠశాలలకు హాజరవుతున్నా రా లేదా ఇతర కార్యక్రమాలు సమీక్షించాలన్నారు.విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు,విద్యుత్,తదితర వసతుల తోపాటు శిథిలావస్థలో ఉన్న మరుగుదోడ్లు, పాఠశాల గదుల మరమ్మతులను పర్యవేక్షించి పనులు చేయించాలన్నారు.దీనికోసం ఎన్ఆర్ఎస్ఈజీఎస్ కింద విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా నిధులు మంజూరు చేయించేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు,మంజూయిన నిధులతో పాఠశాల పునఃప్రారంభానికి ముందే జూన్ 10లోగా పాఠశాలను ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ప్రతివారం విద్యాశాఖ కమిషనర్ సమీక్షించి పాఠశాలల తీరుపై నివేదిక అందిస్తార ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా

**- ముఖ్య ప్రణాళిక అధికారి జి.రవిందర్**



పెద్దపల్లి,ఏప్రిల్ 19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా వేయడం జరుగుతుందని ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్ తెలిపారు.శుక్రవారం డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఉప సంచాలకులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వరి పంట కోత ప్రయోగాలను పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని రాచపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 397 లోని పి.లక్ష్మయ్య పొలంలో నిర్వహించడం జరిగింది.పంట పొలంలో ఎంపిక చేసిన భూభాగంలో వరి పంటను 5 మీటర్ల పొడవు,5 మీటర్ల వెడల్పుతో పంటకోత ప్రయోగం నిర్వహించడం జరిగిందని,ఇందులో 24 కిలోల 250 గ్రాముల దిగుబడి వచ్చిందని అన్నారు.అనంతరం గ్రామంలో ఐకెపి సెంటర్ ను పరిశీలించి దిగుబడుల వివరాలు,తేమ శాతం,ధరల వివరాలు తెలుసుకొన్నారు.అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న ఆటోమేటిక్ వెథర్ స్టేషన్ ను పరిశీలించడం జరిగింది.అంతేకాకుండా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో ఉపగణాంక అధికారులు,మండల ప్రణాళిక అధికారులతో సమావేశం నిర్వహించి అన్ని పంట కోత ప్రయోగాలు సూపర్విజన్ చేయాలని,ఇందులో వెరైటీలు,ధరలు అడిగి తెలుసుకోవాలని ఇట్టి ధాన్యము వినియోగం ఏ విధంగా జరిగిందో కూడా తెలుసుకోవాలని,యాన్యువల్ సర్వే ఆఫ్ ఇండియా ఇండస్ట్రీస్ కు సంబంధించిన సర్వే ప్రగతి నివేదికలు పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉపగణాంక అధికారులు శ్యాంసుందర్,నగేష్,లింగారెడ్డి,వెంకటేశ్వర్లు,గురువయ్య,షబానా,మండల ప్రణాళిక,స్టాటిస్టిక్స్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**



పెద్దపల్లి,ఏప్రిల్ 19:(ప్రజా కలం ప్రతినిధి)మే 18 లోపు అర్హత పరీక్ష లేకుండా శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థలో పాలిటెక్నిక్ డిప్లోమా కోర్సులో ప్రవేశం కొరకు అనాథ,నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థ,హైదరాబాద్ నందు పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులకు 2024-2025 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పూర్తి చేసినటువంటి తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ బాలికలు,తల్లి గానీ,తండ్రిని కోల్పోయిన బాలికలు పాక్షిక అనాథ,నిరుపేద బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని,3 సంవత్సరాల పాటు డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్,డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్,డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్,డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,ఎంపికైన బాలికలకు ఉచిత విద్య,వసతి కల్పించనున్నట్లు తెలిపారు.ఆసక్తి,అర్హత గల బాలికలు కుల,ఆదాయ అనాథ బాలికలకు అవసరం లేదు,మరణ ధృవీకరణ పత్రములు అనాథ బాలికలకు మాత్రమే బోనఫైడ్, స్టడీ సర్టిఫికేట్,2 పాస్పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు ఫారంనకు సంబంధిత ధృవపత్రాలను జతచేసి పెద్దపల్లి పట్టణం నందు శ్రీనివాస థియేటర్ ఎదురుగా గల బాల రక్షా భవన్ కార్యాలయంలో మే 18వ తేదిలోగా దరఖాస్తులు సమర్పించాలని,ఇతర వివరాలకు 9032427241 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పలు గ్రామాలకు విద్యుత్తు అంతరాయం

ఎండపల్లి : ఏప్రిల్ 19 ( ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ఎండపల్లి సబ్ స్టేషన్ లో జరుగుతున్న నిర్వాహణ పనుల వల్ల రేపు తేదీ 20.04. 2024 శనివారం రోజున ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 132/33 కె.వి విద్యుత్ ఉపకేంద్రం ఎండపల్లి పరిధిలో గల 33/11 కె.వి సబ్ స్టేషన్ల వారిగా గుల్లకోట ఎండపల్లి కొత్తపేట పాత గూడూర్ సబ్ స్టేషన్ ల గ్రామాలకు విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని పలు గ్రామాల విద్యుత్ వినియోగదారులు అందరు సహకరించాలని రాజారాంపల్లి ఏ ఇ. బండి సమ్మయ్య తెలిపారు



## ఎన్నికల సందేహాల నివృత్తికి ఫిర్యాదుల నమోదుకు కంట్రోల్ రూం ఏర్పాటు

**- సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య**



పెద్దపల్లి,ఏప్రిల్ 19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఎన్నికల సందేహాల నివృత్తికి,ఫిర్యాదులు నమోదు చేయడానికి 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో 02-పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గం లోని 025- పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో సందేహాల నివృత్తి కొరకు,ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులు నమోదు చేయడానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని,ఇది ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతిరోజు 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందని,ఎన్నికల నిర్వహణ పట్ల సందేహాలు,ఫిర్యాదుల నమోదుకు కంట్రోల్ రూమ్ నెంబర్ 9398993638 నందు సంప్రదించాలని బి.గంగయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- తహసీల్దార్ జాహెద్ పాషా**



కాల్వ శ్రీరాంపూర్,ఏప్రిల్ 19:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ జాహెద్ పాషా కోరారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని చిన్నరాతుపల్లి గ్రామంలో ఓటు హక్కుపై శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.గ్రామంలో సిబ్బందితో కలిసి ఓటు హక్కు పై ర్యాలీ నిర్వహించారు.18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు సద్వినియోగపరచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఉదయశ్రీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల ఈశ్వర్ నామినేషన్ కు మద్దతు గా తరలి వెళ్లిన బిఆర్ఎస్ కార్యకర్తలు



ఎండపల్లి : ఏప్రిల్ 19 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ ఎంపీపీ కూన మల్ల లక్ష్మి- లింగయ్య ఆధ్వర్యంలో పెద్దపెల్లి ఎంపీ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ నామినేషన్ వేయుటకు మద్దతుగా చర్లపల్లి గ్రామం నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు ఈరోజు పెద్దపెల్లి కి తరలి వెళ్లినట్లు బట్టు రామస్వామి గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా సీగిరి ఆనంద్ బండి తిరుపతి పడిదం వెంకటేష్ దుర్గం కృష్ణ ఇప్పల రాజు ఎండి రియాజ్ శేరే శ్రావణ్ కుమార్ తదితరులు తరలి వెళ్లినట్లు బట్టు రామస్వామి గౌడ్ తెలిపారు

## అంతర్ జిల్లా సరిహద్దు వాహనాల తనిఖీ లో నగదు పట్టివేత




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 1 (ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బండలింగాపూర్ శివారులో గల గండి హనుమాన్ ఆలయం వద్ద ఉన్నాఅంతర్ జిల్లా సరిహద్దు తనిఖీ కేంద్రం వద్ద శుక్రవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ కారులో రూ.93000/-రూపాయల నగదును సరైన ధ్రువపత్రాలు లేనందువలన సీజ్ చేసి సంబంధిత జిల్లా అధికారులకు అప్పగించడం జరిగిందని అనిఇబ్రహీంపట్నం ఎస్సై A అనిల్ తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ కేసు విచారణ కు కిషన్ రావు పేట గ్రామానికి వచ్చిన జగిత్యాల డి.ఎస్.పి రఘు చందర్



ఎండపల్లి : ఏప్రిల్ 19 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట గ్రామానికి చెందిన మెరుగు కొమరయ్య అనే వ్యక్తిని కులం పేరుతో దూషించిందని అదే గ్రామానికి చెందిన అన్నపూర్ణ అనే మహిళపై ఫిర్యాదు చేయడంతో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయిన సందర్భంగా అట్టి కేసులో విచారణ నిమిత్తం కిషన్ రావు పేట గ్రామానికి జగిత్యాల డిఎస్పి రఘు చందర్ గారు వచ్చి సాక్షులను విచారించి వారి వాంగ్మూలాలను నమోదు చేసుకోవడం జరిగిందని జగిత్యాల డి.ఎస్.పి రఘు చందర్ తెలిపారు

## అంజన్న దీక్షపరులకు భిక్ష ఏర్పాటు చేసిన ముస్లిం సోదరులు



జగిత్యాల, ఏప్రిల్ 19( ప్రజాకలం జిల్లా ప్రతినిధి) : జగిత్యాల పట్టణంలోని ఎంటెక్ కంప్యూటర్స్ నిర్వాహకుడు నదిమ్, హాఫెజ్ మహమ్మద్ జహిద్ లు శుక్రవారం ఆంజనేయ స్వామి దీక్ష స్వీకరించిన దీక్షపరులకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనంగా హనుమాన్ దీక్ష పరులకు దీక్ష ఏర్పాటు చేస్తామని, ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు. హనుమాన్ దీక్ష పరులకు దీక్ష ఏర్పాటు చేయడం పట్ల ఎంటెక్ కంప్యూటర్స్ నిర్వాహకుడు నదిమ్, హాఫెజ్ మహమ్మద్ జహిద్ లను పలువురు అభినందించారు.

## జన జాతర సభకు కాంగ్రెస్ శ్రేణులు



నెక్కొండ ఏప్రిల్ 19 (ప్రజాకలం): నెక్కొండ మండల పరిధిలోని గ్రామాల ప్రజలు మానుకోట లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే జన జాతర బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్తున్నా ర్యాలీని నెక్కొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు మండల కిసాన్ సెల్అధ్యక్షుడు జయ లక్ష్మణ్ పెద్ద కొర్పోల్ ఎంపీటీసీ కర్ర సుకన్య చెన్నారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి నాయకులు నర్సింహారెడ్డి బొడ్డుపల్లి యాదగిరి, రావుల మైపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రామారావు శిరీష మండల మహిళా అధ్యక్షురాలు నాగేంద్రమ్మ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రా అభివృద్ధి బిఆర్‌యస్ తోనే సాధ్యం

### - బిఆర్‌యస్ జిల్లా నాయకులు కంజర్ల మహేష్

ఏప్రిల్ 19 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట



పట్టణ కేంద్రానికి చెందిన బి ఆర్ యస్ జిల్లా నాయకులు పార్లమెంట్ ఎలక్షన్ లను ఉద్దేశించి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రానికి తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష కెసిఆర్ నాయకత్వమే అన్ని అన్ని వర్గాలను తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడేటువంటిది అసెంబ్లీ ఎలక్షన్లో ఆగం అయిపోయినము పార్లమెంట్ ఎలక్షన్ లో బాధ్యత గా ఆలోచించి రాష్ట్రానికి శ్రీరామ రక్ష గా ఉన్నటువంటి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటేద్దాం బి ఆర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ సుధీర్ కుమార్ ని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం ఢిల్లీ పార్లమెంటుకి పంపిద్దాం 2001 తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వంటి డాక్టర్ సుధీర్ కుమార్ గారు ప్రస్తుతం హనుమకొండ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గా కొనసాగుతున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏదో చేయాలి తెలంగాణ రాష్ట్రా ప్రజా సేవ చేయడమే తన అదృష్టంగా భావిస్తూ ముందుకు సాగుతున్న సుధీర్ కుమార్ ని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం కేసిఆర్ నాయకత్వాన్ని బలపరుద్దాం కంజర్ల మహేష్ బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా నాయకులు

## బహిరంగ సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేలు రేవూరి, కడియం,కేఆర్ నాగరాజు

హనుమకొండ ఏప్రిల్ 19 ప్రజా కలం ప్రతినిధి ఈ నెల 24న కాజీపేట మండలం మడికొండ ఈనాడు కార్యాలయం ఎదురుగా నిర్వహించనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ భారీ భహిరంగ సభా స్థలాన్ని పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,స్టేషన్ ఘనపూర్



ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరువనున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లపై చర్చించారు. సభ ఏర్పాట్లలో ఎక్కడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా, సభకు వచ్చే ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా చూడాలని నేతలకు సూచించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు భారీగా తరలివచ్చి భహిరంగ సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో బలరాం నాయక్ గెలుపు ఖాయం...

### - రాముని భక్తులమే.. రాముని ముసుగులో రాజకీయం చేస్తే తరిమికొడతాం

### - బిఆర్ఎస్ పార్టీ చేల్లని పైస:తక్కల్లపల్లి రవీందర్రావు

ఏప్రిల్ 19,నర్సంపేట ప్రజాకలం : పార్లమెంటు ఎన్నికల్లో మహ బాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ రెండు లక్షల పైచిలుకు మెజార్టీతో గెలవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు దీమా వ్యక్తం చేశారు. మహబాద్ పార్లమెంటు పరిధిలో మానుకోట గడ్డపై నిర్వహించే జనజాగరణ సభకు నర్సంపేట నియోజకవర్గం నుండి తరలి వెళుతున్న కాంగ్రెస్ శ్రేణుల బస్సులను జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్రావు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్స్ తిరుపతి లు నర్సంపేట పట్టణంలో జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహ బాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ రెండు లక్షల పైచిలుకు మెజార్టీతో గెలువడం లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కుతున్నారని, తెలంగాణ గడ్డ పోరాటాల గడ్డ అనీ, రాష్ట్ర ప్రజలు ఎంతో చైతన్యవంతులని ఈ ప్రాంతంలో మతోన్మాదులకు తావు లేదని,రాముని



భక్తులమే కానీ రాముని ముసుగులో రాజకీయం చేయాలని చూస్తే తరిమికొడతామని హెచ్చరించారు. తెలంగాణలో అవినీతితో రాజ్యమేలిన బిఆర్ఎస్ పార్టీ నేడు చెల్లని పైసాగా మిగిలిందని డిపాజిట్లు నిలుపుకునే ప్రయత్నంలో కెసిఆర్ తాపత్రయం పడుతున్నాడని, ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ భారతదేశ సుపరిపాలనకు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేయాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్,NSUI జిల్లా అధ్యక్షుడు J అఖిల్,కటారి ఉత్తమ్ కుమార్, ఓర్సు సాంబయ్య, వెంకన్న, సారంగం గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్..

హనుమకొండ ఏప్రిల్ 19 ప్రజా కలం ప్రతినిధి ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని... నారాయణగిరి లోని ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు..వేలేరు మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన పలు వివరాలను అధికారులను, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద స్థానిక రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రోజు ఎంతెంత ధాన్యం వస్తుందనే వివరాలతో పాటు తేమ శాతం, గన్నీ సంచులు, తూకాలు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాల నమోదు, ఏర్పాట్ల వివరాలను కలెక్టర్ అధికారులను, నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ



ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏవైనా ఇబ్బందులు తలెత్తితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధశుక్ల, డిఆర్డిఓ నాగ పద్మజ, డీఎస్ఓ వసంత లక్ష్మి, ఇతర అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఇల్లంద, కడారి గూడెం కట్రియల గ్రామాలలోని బూత్ కమిటీల సమ్మేళనం

### వివిధ పార్టీల నుండి బిజేపి లో చేరిన కార్యకర్తలు

### కండువా కప్పి ఆహ్వానించిన - బిజేపి మండల అధ్యక్షులు రాయపురం కుమారస్వామి



ఏప్రిల్ 19 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం లోని వివిధ గ్రామాలలో బూత్ స్థాయిలో చేయాల్సిన కార్యాచరణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక ఇతర పార్టీల నుండి నాయకులు ఏం.డి యాకూబ్ భాషా, ఎం.డి. సఫియా, సాతుపల్లి బాబు తాటికాయల కృష్ణ తదితరులను బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలలో ఆరూరి రమేష్ కి గెలుపు కోసం బూత్ స్థాయిలో కార్యకర్తలు ఏ విధంగా పనిచేయాలి అనే విషయాలపై పార్టీ సూచనలు ఇస్తూ స్థానిక నాయకుల నుండి స్థానిక కార్యకర్తల నుండి వారి సలహాలు సూచనలు స్వీకరించడం జరిగింది. స్థానిక బూతు స్థాయిలో ఉన్న నాయకులు, కార్యకర్తలు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమని నరేంద్ర మోడీకి దేశవ్యాప్తంగా మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పేరు ప్రఖ్యాతలు, ఆరూరి రమేష్ గెలుపుకు ఉపయోగపడతాయని మన వరంగల్ పార్లమెంటు నుండి మోడీ కి కానుకగా ఆరూరు రమేష్ ని పార్లమెంటుకు పంపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిపల్లి రాజేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, బిజెపి నాయకులు ఇల్లందుల సుదర్శన్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జడ సతీష్, సోషల్ మీడియా జిల్లా కో-కన్వీనర్ కుందూరు మహేందర్ రెడ్డి, గుడ్ల సుభాష్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణమూర్తి, సంపత్ రెడ్డి, కర్క సోమిరెడ్డి, చెంగల సురేష్ ,సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి ,మాజీ సర్పంచ్ మంచే యాదమ్మ, పోశాల సురేష్ ,కారింగుల శ్రీనివాస్ కొట్టూరి రవి, అన్ని బూతుల అధ్యక్షులు కోఆర్డినేటర్లు బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను గెలిపియండి

### - ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్

ఏప్రిల్ 19, నర్సంపేట ప్రజాకలం : భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు ఆధ్వర్యంలో సర్వాపురం లో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర్ సీతారాం నాయక్ విచ్చేసి మాట్లాడుతూ పార్లమెంట్ లో మీ నర్సంపేట ప్రజలు నన్ను ఆదరించి ఒకసారి పార్లమెంటు పంపారు మరొకసారి ఆదరించి మళ్లీ పార్లమెంటుకు పంపుతారని ఆశిస్తున్నాను నర్సంపేట ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తాను అని దేశం మొత్తం మోడీ హావా నడుస్తుందని బూత్ అధ్యక్షులతో మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎలక్షన్ లో ప్రతి బూత్ అధ్యక్షుడు పార్లమెంటు గెలుపులో ముందుండాలని ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి మరోసారి మోడీ సర్కార్ అని నేను నినాదంతో ముందుకు సాగి మహబూబాబాద్ ఎంపీ స్థానాన్ని నరేంద్ర మోడీ కి గిఫ్టుగా ఇవ్వాలని ప్రతి బూత్ అధ్యక్షుడు కంకణం కట్టుకోవాలని అన్నారు అనంతరం పార్టీలోకి




నరేంద్ర మోడీ సంక్షేమ ఫలాలు నరేంద్ర మోడీ అభివృద్ధి చూసి బీఆర్ఎస్ కాంగ్రెస్ నుండి జాయినింగ్ అయిన వారిని ఆహ్వానించి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం కేంద్రా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను కలిసి ఓటును అభ్యసించారు లబ్ధిదారులకు అనేక కేంద్ర పథకాలు ఉన్నాయి వాటిని సద్వినియోగం చేసుకోగలరని వేడుకున్నారు ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు ,బూత్ అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు, బిజెపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గాయంతో బాధపడుతున్న వ్యక్తికి జాటోతు శ్రీనివాస్ నాయక్ పరామర్శ

ఏప్రిల్ 19, ప్రజాకలం ప్రతినిధి. (వరంగల్/పర్వతగిరి) పర్వతగిరి మండల కేంద్రం లో మహమ్మద్ కుర్షీద్ కొన్ని రోజుల క్రితం ప్రమాధవశాత్తు కాలికీ గాయం ఐన విషయం తెలుసుకొని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు , మండల పార్టీ



అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుసం రాంచందర్, మాజీ ఏఎంసి డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, సినియర్ నాయకులు కంటెం సుధాకర్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్, మహమ్మద్ అలీ, వంగ సాయికృష్ణ, జంగా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ కు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



ఏప్రిల్ 19, ప్రజాకలం ప్రతినిధి. (వరంగల్/పర్వతగిరి)పర్వతగిరి సీనియర్ జర్నలిస్టు దొడ్డ శ్రీనివాస్ తండ్రి దొడ్డ సోమయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించగా శుక్రవారం రాయపర్తి మండలం లోని కొత్తూరు గ్రామంలో సోమయ్య దశదినం సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సందర్శించి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో దారం పూర్ణచందర్, సోమనాధం, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఏ 2 పరీక్ష నిర్వహణను పరిశీలించిన నోడల్ అధికారి



ఏప్రిల్ 19, ప్రజాకలం ప్రతినిధి.(వరంగల్/పర్వతగిరి) పర్వతగిరి మండల నోడల్ ఆఫీసర్ గయపు లింగారెడ్డీ పాఠశాలలలో నిర్వహించబడుతున్న సమ్మేటివ్-2 (ఎస్ ఎ-2) పరీక్షల నిర్వహణను శుక్రవారం పరిశీలించడం జరిగింది. విజ్ఞం, లయోలా, కేజిబివి, మోడల్ స్కూల్ పాఠశాలలను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. మూల్యాంకనం పూర్తి చేసి పాఠశాలల చివరి పనిదినం రోజున విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేయలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. నోడల్ అధికారి వెంట ఎమ్మార్సి కార్యాలయానికి చెందిన సి సి ఓ జయరాజ్ ఉన్నారు.

## జన జాతర సభకు తరలి వెళ్ళిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...



ఏప్రిల్ 19,కొత్తగూడ ప్రజాకలం : మహబాబాద్ పార్లమెంటరీ ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోలిక బలరాం నాయక్ మాజీ కేంద్ర మంత్రి నామినేషన్ తదుపరి ఎన్టీఆర్ స్టేడియంలో జరుగు జన జాతర సభ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోలిక బలరాం నాయక్ ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు వేలకోట్ల రూపాలు నిధులను తెచ్చారు బలరాం నాయక్ మంత్రిగా ఉన్న అభివృద్ధి పనులు తప్ప ఇప్పుడు జరిగింది ఏం లేదు మళ్లీ మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో అభివృద్ధి జరగాలంటే బలరాం నాయక్ తోనే సాధ్యం తెలంగాణ స్వరాష్ట్రం ప్రత్యేక రాష్ట్ర సాధించుటలో తెలంగాణ తల్లి అమ్మ సోనియమ్మకు అప్పుడు కేంద్ర మంత్రిగా ఉన్న బలరాం నాయక్ సోనియమ్మతో స్వయంగా మాట్లాడి తెలంగాణ పరిస్థితిలో వివరించారు విద్యార్థుల ఆత్మబలి దానాలు తెలంగాణ సకలజనుల సమ్మెలు విద్యార్థుల పోరాటాలు వివరించి తెలంగాణ రావటంలో బలరాం నాయక్ ది అందవేసిన చేయి జన జాతర సభకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో చల్ల నారాయణరెడ్డి రాష్ట్ర నాయకులు పార్లమెంటరీ ఎన్నికల ఇన్చార్జి, లావణ్య వెంకన్న జిల్లా నాయకులు పార్లమెంటరీ ఎన్నికల ఇన్చార్జ్ వీరి ఆధ్వర్యంలో భారీగా తరలిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అన్ని విభాగాల పార్టీ నాయకులు మహిళలు రైతులు ప్రతి ఒక్కరు జనజాత సభకు తరలి వెళ్లారు....

## కాంగ్రెస్ జన జాతరకై భారీగా తరలి వెళ్లిన మహిళలు

ఏప్రిల్ 19, నర్సంపేట ప్రజాకలం మహబూబాబాద్ జన జాతరకై అత్యధిక సంఖ్యలో బయలుదేరిన మహిళలు నర్సంపేట పట్టణం నుండి 17వ వాడుకు కు చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మాబాయి ఆధ్వర్యంలో వేల్పుల శ్రీలత సునీత వారి కార్యకర్తలతో సభ్యులతో జనజాతరకై బయలుదేరిన మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ భాయ్..




Symphony®
Thinking of Tomorrow
ఇండియాలో
నెంబర్ 1 కూలర్
సింఫనీ !*
Storm C 100XL
MRP (1N) : ₹16,499/-
Offer Price (1N) : ₹14,491/-
Winter 80 XLi
MRP (1N) : ₹17,499/-
Offer Price (1N) : ₹13,991/-
Sumo 115XL
MRP (1N) : ₹18,999/-
Offer Price (1N) : ₹15,991/-
80+ సంవత్సరాల
చల్లదనపు అనుభవం
60+దేశాల్లో
సేవలు అందించబడ్డాయి
25 మిలియన్ల+
సంతోషపడిన కస్టమర్లు
*జులై '22 – జూన్ '23 మెట్రిక్స్ రీసెర్చ్ రిపోర్ట్ ఆధారంగా **అన్ని పన్నులతో కూడిన MRP
www.symphonylimited.com
కస్టమర్ కేర్
symphonylimited.com/care
Call: 079-35235235 / 9510976161
WhatsApp: 9510976161
ఇక్కడ షాపింగ్ చేయండి
Available at all leading outlets &.
Symphony e-Shop
shop.symphonylimited.com
BAJAJ ELECTRONICS
SONOVISION
Reliance digital
croma A TATA Enterprise
vijay sales
www.vijaysales.com
Pai INTERNATIONAL
IBO
amazon
Flipkart
For Trade Enquiries and More Details, Contact : 7227054733, Mahabubnagar : 9395384899, Nalgonda, Medak : 6353700667

# విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాప్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు: 9010972526

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను

# ఏపీలో మలుపు తిరుగుతున్న రాయి రాజకీయాలు

విజయవాడ : ఏపీలో దాడుల రాజకీయం ఆసక్తికరంగా మారింది. గతంలో విశాఖపట్నం ఎయిర్ పోర్టులో జగన్ పై కోడి కత్తిదాడి జరిగింది. ఈ సారి రోడ్డుపై గులకరాయితో దాడి జరిగింది. అంతా చంద్రబాబే చేశారని వైసీపీ నేతలు రాజకీయం ఓ రేంజ్ లో చేస్తున్నారు. టీడీపీ ఎదురుదాడి చేస్తోంది. 2019లో ఎన్నికలకు ముందు విశాఖ ఎయిర్ పోర్టులో జరిగిన కోడికత్తి దాడి.. ఆ తర్వాత దాని చుట్టూ జరిగిన రాజకీయం ఏపీలో ఇప్పటికీ హాట్ టాపిక్ గానే ఉంది. ఇప్పుడు రాయితో దాడి జరిగింది. ఇలా రాయి పడిందని తెలిగానే అలా వైసీపీ నేతలు చంద్రబాబు పేరుతో రోడ్డు మీదకు వచ్చేశారు. ఎన్నికల సమయంలో తమకు సవాళ్లుగా మారిన అన్ని అంశాలకు పరిష్కారం లభించినట్లేనని వైసీపీ నేతలు ప్రకటనలు చేయడం ప్రారంభించారు. అది తప్ప మరో ఇష్యూ లేదన్నట్లుగా మాట్లాడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్రకు వస్తున్న స్పందనపై భిన్నాభిప్రాయాలున్నాయి. సీఎం భద్రత కోసం ప్రత్యేకంగా ఓ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు సీఎం జగన్. అయినా ఎన్నికల సమయంలో దాడి జరిగింది. కానీ ఈ దాడిపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీఎంగా జగన్ తనకు తన కుటుంబానికి స్పెషల్ సెక్యూరిటీ ఏర్పాటు చేసుకునే ముందే సీఎంకు హై రేంజ్ సెక్యూరిటీ ఉంటుంది. ఆయన రోడ్డు మీదకు రావాలంటే మొత్తం ఇంటలిజెన్స్ పోలీసులు ముందుగానే జనంలోకి కలిసిపోయి ఎవరైనా నిరసనలు చేస్తారేమో చూస్తారు. వారిని పట్టుకుంటారు. రాళ్లేసేవాళ్లుంటే అలక్ష్యం చేయరు. తర్వాత రోప్ పార్టీ ఉంటుంది. ఇలా చెప్పుకుంటూ పోతే సీఎం భద్రతా వ్యవస్థ చాలా పటిష్టంగా ఉంటుంది. అయినా గులకరాయి పడింది. సీఎం జగన్ సాధారణంగా బస్సు టాప్ పై ఎక్కరు. నైట్ కరెంట్ ఆపేసి చేసిన రోడ్ షోలో అయితే అసలు సెక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం బయటకు రారు. ముఖ్యమంత్రి స్వయంగా తన భద్రత కోసం ఇన్ని చర్యలు తీసుకుంటున్నా కానీ రాయి వచ్చి పడింది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తిపై రాయి వేయడం అంటే చిన్న విషయం కాదు. సీఎం ప దవిలో వ్యక్తి ఉండవచ్చు కానీ ఆయన వెనుక ఓ వ్యవస్థ ఉంటుంది. ఆ వ్యవస్థపై దాడి చేయడం అంటే చిన్న విషయం కాదు. చాలా సీరియస్ గా తీసుకోవాలి. అందులో ఉన్న భద్రతా లోపాల దగ్గర నుంచి ప్రతీ విషయంలోనూ లోతైన దర్యాప్తు చేయాలి. కానీ రాయి పడిన తర్వాత పోలీసుల స్పందన చాలా తేలికగా ఉంది. రాయి వేసిన వాళ్లెవరో కనీసం గుర్తించేందుకు ప్రయత్నించలేదు. జగన్ వస్తున్న సమయలో జనాల్ని మీడియాతో పాటు ఇతర మీడియాలు కూడా చాలా వరకూ వీడియోలు తీశాయి. రాయి వచ్చిన వైపు నుచి ఇ ఇరవై ముప్పై మంది ఉంటారు. ఆ కొద్ది మందిని అందర్నీ అదుపులోకి తీసుకుని ఉంటే ఎవరు రాయి వేశారో.. ఎందుకు రాయి వేశారో తెలిపోయేదని.. కానీ ఆ దిశగా ఆలోచించలేదని విపక్ష నేతలు ?రోపిస్తున్నారు. రాయి విసిరిన వాళ్ల కోసం అసలు చూడలేదు. ఇప్పుడు రాయి చేతితోనే విసిరాడని.. ఎవరో తెలుసుకోవాల్సి ఉందని సీపీ చెబుతున్నారు. అయితే పోలీసుల వద్ద పూర్తి సమాచారం లేకపోవడంతో.. ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వారికి రెండు లక్షలు ఇస్తామని ప్రకటన చేశారు. కనీస విచారణ పోలీసులు చేయకుండానే జగన్ పై రాయి దూసుకు వస్తే.. దానికి చంద్రబాబే కారణం అని ఆరోపించి సానుభూతి రాజకీయాలు ప్రారంభించగానే వైసీపీ రాజకీయంపై టీడీపీ కూడా వెంటనే కౌంటర్ ఇవ్వడం ప్రారంభించారు. కోడికత్తి డ్రామా టూ అంటూ అనేక ఉదాహరణలు చెప్పడం ప్రారంభించారు. సాధారణంగా చీకటి ప డేసరికి.. అందరికీ గుర్తు చేసి.. చీకటి పడిందని చెప్పి మరీ బస్సులోకి వెళ్లిపోతారు జగన్. కానీ విజయవాడలో చీకటి పడినా బస్సు మీద నిలబడే వెళ్లారు. ఆ సమయానికి సెక్యూరిటీ వాళ్లు అంతా కింద కూర్చున్నారు. రాయి దూసుకొచ్చిన తర్వాతనే మళ్లీ తిరిగి వచ్చారు. కొన్ని కెమెరాలు ఆ రాయి పడటాన్ని షూట్ చేశాయి. వీటన్నింటినీ వెనుక స్క్రిప్ట్ ఉందని టీడీపీ నేతలంటున్నారు. ఇలా దాడి జరుగుతుందని తెలిసినట్లుగా వెంటనే వైసీపీ సోషల్ మీడియా రాజకీయ, సింపతీ డ్రామాలు ప్రారంభించేసిందని.. జగన్మోహన్ రెడ్డి నటనా నైపుణ్యం గురించి కొత్తగా చెప్పాల్సిన పని లేదని ఇదంతా స్క్రిప్ట్ అని ఆరోపిస్తున్నారు. ఐదేళ్లలో చంద్రబాబు మీద బహిరంగంగా చంద్రబాబు మీద రాళ్ల దాడులు చేశారు. మార్కాపురంలో చంద్రబాబుపై వేసిన రాళ్లు తగిలి ఓ వృద్ధుడు చనిపోయాడని అప్పుడు వైసీపీ నేతలు అన్న మాటల్ని వైరల్ చేశారు. వైసీపీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డిపై పడిన రాయి గురించి మాత్రమే మాట్లాడుతున్నారు. ఇదే క్రమంలో ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడును విశాఖ నగరంలోని గాజువాకలో ఆదివారం రాత్రి రాయితో కొట్టారు. అయితే ఆ రాయి గురి తప్పింది. కొట్టిన వ్యక్తి పక్కనే ఉన్న గోడదూకి పరారయ్యాడు. అందరూ చూస్తుండగానే పరారయినా ఆ యువకుడిని పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారు. రాయి గురితప్పింది. లేకుంటే ఎక్కడ తగిలినా ప్రానానికి ప్రమాదం ఏర్పడేదని సెక్యూరిటీ సిబ్బంది చెబుతున్నారు. తెనాలిలో జనసేన నేత పవన్‌కళ్యాణ్‌పై రాయి విసిరాడో వ్యక్తి. పవన్ సెక్యూరిటీ సిబ్బంది రాయిని పవన్‌పై పడకుండా పట్టుకున్నారు. ఆ వెంటనే రాయి విసిరిన యువకుడిని పట్టుకున్న సెక్యూరిటీ సిబ్బంది. చితక బాదారు. దీంతో ఆ యువకుడికి ముక్కుల్లో నుంచి రక్తం కూడా వచ్చింది. మాట్లాడలేని స్థితిలో ఉన్న యువకుడిని పోలీసులు తీసుకెళ్ళారు. పోలీసులు వారి వెషన్ చెబుతున్నారు. మొత్తంగా రాళ్ల చుట్టూ ఏపీ రాజకీయం తిరుగుతోంది. అసలు విషయాలు పక్కకుపోయిన సూచనలు కనిపిస్తున్నాయి.

# సేఫ్ గేమ్ లో బీజేపీ

విజయవాడ : ఏపీ విషయంలో బిజెపి హై కమాండ్ సేఫ్ గేమ్ ఆడుతోందా? ఇక్కడ ఎవరు గెలిచినా తమ వారేనని భావిస్తోందా? అందుకే పెద్దగా తల దూర్చడం లేదా? పేరుకే కూటమా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల పై ప్రత్యేకంగా దృష్టి సారించిన బిజెపి.. ఏపీ విషయంలో మాత్రం పెద్దగా పట్టించుకోవడం లేదు. 2019 ఎన్నికల తర్వాత తెలంగాణపై సారించిన దృష్టి కూడా.. కనీసం ఏపీ ఫై పెట్టలేదు. గత ఐదేళ్లుగా అన్ని అంశాల్లో జగన్ ప్రభుత్వానికి కేంద్రం మద్దతు ఇస్తూ వచ్చింది. తాజాగా తెలుగుదేశం కూటమిలో చేరింది. అయినా సరే ప్రచారంపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఈ లెక్కన ఎవరు గెలిస్తే.. వారు తమ వారేనన్నట్టు బిజెపి వ్యవహరిస్తోంది. ఆరు నెలల కిందట తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. అప్పట్లో ప్రధాని మోదీ నుంచి కేంద్ర మంత్రుల వరకు క్యూ కట్టారు. గెలుపే లక్ష్యంగా పావులు కదిపారు. చివరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సైతం ప్రధాని మోదీ, అమిత్ షా హాజరయ్యారంటే ఎంత ప్రాధాన్యం ఇచ్చారో అర్థం అవుతోంది. అటు కర్ణాటకలో జేడిఎస్ తో పొత్తు పెట్టుకున్న బిజెపి చాలా యాక్టివ్ గా పని చేస్తోంది. అటు తమిళనాడులో సైతం పోటీని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తెలంగాణ గవర్నర్ గా ఉన్న తమిళ సైని తమిళనాడు తీసుకెళ్లి పోటీలో పెట్టించారు. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో.. ఒక్క ఏపీ తప్పించి.. మిగతా చోట్ల బిజెపి యాక్టివ్ గా పనిచేస్తుండడం చర్చకు కారణమవుతోంది. ఉత్తరాది రాష్ట్రాల్లో బిజెపికి ఏకపక్ష విజయం దక్కుతుందని అంతా భావిస్తున్నారు. ముఖ్యంగా రామ మందిర నిర్మాణం మైలేజ్ గా నిలుస్తుందని అంచనా వేస్తున్నారు. కానీ లోలోపల భయం వెంటాడుతోంది. అందుకే దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి పెట్టారు. తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకున్నారు. పొత్తులో భాగంగా బిజెపికి పది అసెంబ్లీ, ఆరు పార్లమెంట్ స్థానాలను కేటాయించారు. పొత్తు కుదిరిన తర్వాత నరేంద్ర మోదీ చిలకలూరిపేట సభకు హాజరయ్యారు. అయితే ఇది జరిగి నెల రోజులు అవుతున్నా.. అటు తరువాత బిజెపి పెద్దలు కానీ, ఏపీలో ఉన్న సీనియర్ నేతలు కానీ ప్రచారానికి రాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ప్రస్తుతం బిజెపి తరఫున పోటీ చేస్తున్న వారంతా ప్రో టీడీపీ నేతలేనని ఆరోపణలు ఉన్నాయి. అందుకే సీనియర్లు ముఖం చాటేస్తున్నారు. 2014లో బిజెపితో కలిసి చంద్రబాబు అడుగులు వేశారు. పవన్ బయట నుంచి మద్దతు ప్రకటించారు. 2019లో ఒంటరిగా పోటీ చేసిన టిడిపి ఘోర పరాజయం పాలైంది. దీంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా పొత్తుతో ముందుకెళ్లాలని చంద్రబాబు చేసిన ప్రయత్నాలకు కేంద్ర పెద్దలు అంగీకరించారు. అయితే 2019 ఎన్నికల తరువాత జగన్ ప్రభుత్వానికి మోడీ అంశాల వారిగా మద్దతుగా నిలుస్తూ వచ్చారు . అందుకే ఏపీలో ఇటు కూటమి అభ్యర్థులు గెలిచినా.. అటు వైసిపి అభ్యర్థులు గెలిచినా.. తమకు మద్దతుగా నిలుస్తారని బిజెపి భావిస్తోంది. అందుకే ఆంధ్ర రాజకీయాల్లో తల దూర్చడం లేదన్న టాక్ నడుస్తోంది. కేవలం ఏపీ విషయంలో బిజెపి తన చేతికి మట్టి అంటకుండా సేఫ్ గేమ్ ఆడుతోందని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.

# కిరణ్ కుమార్ రెడ్డి నెగ్గుకు రాగలరా...



తిరుపతి : ఉమ్మడి ఏపీలో జాక్ పాట్ సీఎం అంటే ముందుగా గుర్తొచ్చేది నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి. మూడుసార్లు ఎమ్మెల్యే.. ఆపై స్పీకర్ నుంచి ఏకంగా సీఎం అయ్యారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో సీఎం పీఠంపై రోశయ్య కూర్చున్నారు. కానీ ఉమ్మడి ఏపీలో సామాజిక సమీకరణలు చూసి కాంగ్రెస్ హై కమాండ్ కిరణ్ కుమార్ రెడ్డికి అవకాశం ఇచ్చింది. ఉమ్మడి ఏపీలో చివరి సీఎం కూడా ఆయనే. కానీ రాష్ట్ర విభజన, వైసీపీ ఆవిర్భావంతో కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలో పడింది. కిరణ్ రాజకీయ భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారింది. చివరకు ఆయన బిజెపి గూటికి చేరాల్సి వచ్చింది. ప్రస్తుతం కిరణ్ రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. వైసిపి సిట్టింగ్ ఎంపీ మిథున్ రెడ్డి నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. గత పది సంవత్సరాలుగా రాజకీయంగా కిరణ్ తెరమరుగయ్యారు. ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అయితే తన చిరకాల ప్రత్యర్థిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిథున్ రెడ్డిని ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి రాజంపేట ఏమంత సేఫ్ జోన్ కాదు. ఇక్కడ బిజెపికి బలం అంతంత మాత్రమే. కేవలం టిడిపి బలంపై ఆధార పడాల్సిందే. అటు తెలుగుదేశం పార్టీ సైతం గెలిచింది 25 సంవత్సరాల కిందటే. వైసీపీ ఆవిర్భావం నుంచి ఈ నియోజకవర్గ ఆ పార్టీకి పెట్టని కోటగా ఉంది. 2014లో కూటమి స్ట్రాంగ్ వేవ్ లో ఉన్నప్పుడు రాజంపేటలో కూటమి అభ్యర్థిగా పురందేశ్వరి పోటీ చేశారు. కానీ ఆమెపై మిథున్ రెడ్డి లక్ష డెబ్బై నాలుగు వేల ఓట్లతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో అయితే వైసిపికి రెండు లక్షల 68 వేల ఓట్ల మెజారిటీ దక్కింది. అటువంటి నియోజకవర్గం నుంచి కిరణ్ పోటీ చేయడం సాహసం అనే చెప్పాలి. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సీట్లు వైసిపి చేతిలోనే ఉన్నాయి. అందులో పుంగనూరులో తన చిరకాల ప్రత్యర్థి అయిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అక్కడ పార్లమెంట్ స్థానానికి కూడా భారీ ఆధిక్యత వస్తుంది. మిగతా ఆరు నియోజకవర్గాల్లో సైతం వైసీపీ స్ట్రాంగ్ గా ఉంది. అయితే పూర్వాశ్రమంలో తనతో పాటు పనిచేసిన కాంగ్రెస్ నేతలు వైసీపీలోకి వెళ్లిపోయారు. వారి సహకారాన్ని కిరణ్ అర్థిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో కిరణ్ గెలవకూడదని పెద్దిరెడ్డి భావిస్తున్నారు. కానీ కిరణ్ మాత్రం గెలిచి కేంద్ర మంత్రి కావాలని అనుకుంటున్నారు. అందుకే ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. కిరణ్ హయాంలో రాజంపేట పార్లమెంట్ స్థానానికి పెద్ద ఎత్తున నిధులు వచ్చాయి. కాంగ్రెస్ నేతలకు అప్పట్లో స్వేచ్ఛ ఇచ్చారు. కిరణ్ కు మంచి పేరు కూడా ఉంది. అక్కడ పెద్దిరెడ్డి వ్యతిరేకులంతా ఏకమవుతున్నారు. కిరణ్ కు అండగా నిలబడుతున్నారు. అయితే రాజంపేట పార్లమెంట్ స్థానం వైసీపీకి మంచి బలమున్న సీటు. అక్కడ గాని కిరణ్ కుమార్ రెడ్డి గెలిస్తే కచ్చితంగా కేంద్రమంత్రి అవుతారు. అందుకే ఆయన సర్వశక్తులు ఒడ్డుతున్నారు. మరి ఎంతవరకు సక్సెస్ అవుతారో చూడాలి.

# అనంత తమ్ముళ్లు సెట్ అయినట్టేనా

అనంతపురం : నిన్న మొన్నటి వరకు ఆ నేత ఆగ్రహంతో ఊగిపోయిన అనంతపురం అర్బన్ టీడీపీ ఇంచార్జ్ ప్రభాకర్ చౌదరి నెమ్మదించారు. పార్టీ క్యాడర్ సైతం ఈ సారి మా నాయకుడికి కాదని వేరొకరికి టికెట్ ఎలా ఇచ్చారు కచ్చితంగా మేము పార్టీ ని ఓడిస్తాం అని చాలెంజ్ చేశారు. పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు కూడా చేస్తాం అని హెచ్చరించారు. కట్ చేస్తే పది రోజుల్లో సీను మొత్తం మారిపోయింది. ఆగ్రహంతో ఊగిపోయిన ఆ నేత అధినాయకుడు చంద్రబాబుతో చర్చల అనంతరం నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని వస్తా అంటూ కూడా హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీకి కంచుకోట లాంటిది అలాంటి జిల్లాలో జిల్లా హెడ్ క్వార్టర్ అనంతపురం అర్బన్ టికెట్ విషయంలో ఆగ్రహ జ్వాలలు ఎగసి పడ్డాయి. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి కాదని మరో వ్యక్తి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు అధినాయకత్వం టికెట్ కేటాయించడం తో వైకుంఠం ప్రభాకర్ చౌదరి వర్గీయులు పార్టీ ఆఫీస్ ను కూడా తగలబెట్టారు. పార్టీకి ముకుమ్మడి రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు. వెంకటేశ్వర ప్రసాద్ ఎవరు అంటూ కూడా తీవ్రంగా వ్యతిరేకించారు. పార్టీ కోసం కష్టపడిన మానేతను కాదని కొత్త వ్యక్తికి టికెట్ ఎలా కేటాయిస్తారు ఆగ్రహంతో ఊగిపోయారు. సీన్ కట్ చేస్తే ప్రభాకర్ చౌదరితో ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి, పార్టీ పరిశీలకుడు నాని చర్చలు ఫలించకపోవడంతో ఏకంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కలగచేసుకుని వైకుంఠం ప్రభాకర్ చౌదరికి సర్ది చెప్పాడు.. అధినేత మాట కాదనలేక మీరు చెప్పినట్లు నడుచుకుంటానంటూ అనంతపురం అర్బన్ లో వెంకటేశ్వర ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తానని హామీ కూడా ఇచ్చాడు.. దీంతో ఒక్క సారిగా నియోజకవర్గంలో నిప్పుగా ఉన్న క్యాడర్ ఒక్కటైపోయారు. అది నేత చంద్రబాబు పార్టీ నేతల చర్చల అనంతరం అనంతపురం తిరిగి వచ్చిన వైకుంఠం ప్రభాకర్ చౌదరిని కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర్ ప్రసాద్ చౌదరి నివాసంలో సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ క్యాడర్ మాజీ కార్పొరేటర్లు వివిధ రకాల పోస్టుల్లో ఉన్న నేతలందరూ తోను విడివిడిగా సమావేశం అయి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఇద్దరు ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. పార్టీలో ఏ పదవి లేకుండా పనిచేయటం ఎలా అంటూ కూడా కొందరు నేతలు బాహటంగానే చెప్పడంతో రాష్ట్ర పార్టీ పరిశీలకుడు నాని.. ఎమ్మెల్సీ రాంగోపాల్ ఇతర నేతలు అధినేత దృష్టికి తీసుకెళ్లడంతో వైకుంఠం ప్రభాకర్ చౌదరికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా హోదా కల్పించారు. దీంతో ప్రభాకర్ చౌదరి వర్గీయులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ సైపుల్లా కుమారుడు కేఎం జకీ ఉల్లా కూడా అనంతపురం అర్బన్ లో మంచి పేరున్న నాయకుడు. 1983 నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న తమ కుటుంబాన్ని కాదని ప్రతిసారి మరొకరికి అవకాశం ఇస్తూ వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. పార్టీ పరిశీలకుడు నాని, రామ్ గోపాల్ రెడ్డి జగివుల నివాసానికి వెళ్లి జకీ ఉల్లాతో సమావేశమయ్యారు. నాకు ఎందుకు టికెట్ ఇవ్వట్లేదని జకీ ఉల్లా ప్రశ్నించారు. పార్టీ కోసం ఎంతో కష్టపడిన నాకు కాదని కొత్త వారికి టికెట్ ఇవ్వడం ఏంటి అని వారికి ఉన్న అర్హతలు ఏమిటి నాకు లేనిది ఏంటి అని ప్రశ్నించారు. అయితే ఆది నేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఈ విషయంపై సమాధానం ఇవ్వాలని జక్కివుల డిమాండ్ చేశారు. చంద్రబాబు తో మాట్లాడిన తర్వాత తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని జక్కివుల్లా తెలిపినట్లు సమాచారం.

# శిరోముండనం కేసు సవాల్

కాకినాడ : ఎన్నికల ముంగిట అధికార వైసీపీకి షాక్ తగిలింది. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేతకు ఏడాదిన్నర జైలు శిక్ష పడింది. 28 ఏళ్ల కిందట దళితులను హింసించి.. శిరోముండనం చేసినందుకు కోర్టు కఠిన శిక్ష విధించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఇది సంచలనంగా మారింది. సరిగ్గా నామినేషన్ల పర్వం ప్రారంభమవుతుందనగా కోర్టు తీర్పు వెల్లడించింది. దీంతో సదరు నేత ఆందోళనకు గురయ్యారు. ఇంతకీ ఆ నేత ఎవరంటే ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు. 1996లో త్రిమూర్తులు టిడిపి కీలక నేతగా ఉండేవారు. తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం లో 1996 డిసెంబర్ 29న దళితులపై దాడి జరిగింది. ఐదుగురు దళితులను దారుణంగా హింసించారు. ఇద్దరికి శిరోముండనం కూడా చేశారు. ఈ కేసులో తోట త్రిమూర్తులు నిందితుడిగా ఉన్నారు. గత 28 సంవత్సరాలుగా విచారణ కొనసాగుతూనే ఉంది. 148 సార్లు కేసు వాయిదా పడింది. దీనిపై దళిత సంఘాలు, ప్రజా సంఘాలు తీవ్ర నిరసనలు వ్యక్తం చేశాయి. అయితే ఈ కేసుకు సంబంధించి తుది తీర్పును విశాఖపట్నం కోర్టు మంగళవారం ప్రకటించింది. తోట త్రిమూర్తులకు 18 నెలల జైలు శిక్షతో పాటు రూ.2.50 లక్షల జరిమానా విధించింది. టిడిపిలో కీలక నేతగా ఉన్న తోట త్రిమూర్తులు గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. అనంతరం ఎమ్మెల్సీ అయ్యారు. ఇప్పుడు మండపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మరో వైపు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ తరుణంలో కోర్టు 18 నెలల పాటు శిక్ష విధించడంతో సంచలనం గా మారింది. ఈ కేసు విషయంలో పై కోర్టులో త్రిమూర్తులు సవాల్ చేసే అవకాశం ఉంది. ఒకవేళ చట్టపరంగా ఇబ్బందులు ఎదురైతే.. ఆయన కుటుంబంలో మరో వ్యక్తి మండపేట నుంచి బరిలో దిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే తోట త్రిమూర్తులు అయితేనే గట్టి అభ్యర్థి అవుతారు. ఈ నేపథ్యంలో ఆయనకు జైలు శిక్ష విధించడంతో వైసీపీ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

జగన్ ప్రచార సభల్లో నిందితుడు

ఏపీ రాజకీయాల్లో చిత్ర విచిత్రాలు బయటపడుతున్నాయి. రాజకీయ ముసుగులో కొన్ని కేసుల్లో నిందితులు తప్పించుకొని తిరుగుతున్నారు. ఇప్పుడు వారు బయటకు వస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనాపరమైన అంశాలకు సంబంధించి కోర్టుల నుంచి అభ్యంతరాలు వచ్చాయి. ఒకానొక దశలో శాసన వ్యవస్థలో న్యాయవ్యవస్థ జోక్యం ఏమిటని వైసీపీలోని కీలక ప్రజా ప్రతినిధులు వ్యాఖ్యానించారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నవారు సైతం కోర్టుల జోక్యాన్ని తప్పుపట్టారు. ఆ సమయంలో వైసీపీ సానుభూతిపరులు రెచ్చిపోయారు. సోషల్ మీడియా వేదికగా చేసుకుని రంకెలు వేశారు. అయితే వారిలో కొందరిని అరెస్టు చేశారు. మరికొందరు తప్పించుకుని తిరుగుతున్నారు. అందులో ఒకరు మణి అన్నపురెడ్డి. ప్రస్తుతం సీఎం ఎన్నికల ప్రచారంలో అన్నపురెడ్డి మారువేషంలో ప్రత్యక్షం అయినట్లు ప్రచారం జరుగుతోంది. మణి అన్నపురెడ్డి అమెరికాలో ఉండేవారు. వైసిపి పాలనకు ఇబ్బంది పెడుతున్న న్యాయమూర్తులు అంటూ అప్పట్లో అనుచిత వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో ఉండే అన్నపురెడ్డిని పట్టుకునేందుకు ఇంటర్ పోల్ సాయం తీసుకుంటామని అప్పట్లో సిబిఐ కోర్టుకు స్పష్టం చేసింది. కానీ ఇంతవరకు అరెస్టు చేయలేదు. ఆ అంశమే మరుగున పడింది. ఇప్పుడు అదే మణి అన్నపురెడ్డి ఇండియాలో ప్రత్యక్షమయ్యారు. సీఎం జగన్ ప్రచార సభల్లో కనిపిస్తున్నారు. అయితే ఆయన పేరు మార్చుకున్నట్లు తెలుస్తోంది. వేషం, ఆహార్యం, హావ భావాలు మార్చుకున్నారు. శివ అన్నపురెడ్డి గా పిలవబడుతున్నారు. బోడి గుండు చేయించుకుని, మీసాలను విచిత్రంగా పెంచుకొని.. ఎవరు గుర్తుపట్టకుండా తిరుగుతున్నారు. అయితే ఈ క్రమంలో ఆయన గురించి మీడియాకు ఎవరో సమాచారం అందించారు. ఆయన సోషల్ మీడియా ఖాతాల వివరాలను కూడా అందించారు. దీంతో గుట్టు కాస్త రట్టు అయింది. కేవలం న్యాయమూర్తి పై అనుచిత వ్యాఖ్యలే కాదు. ఇప్పుడు కొత్తగా నకిలీ పాస్పోర్ట్ అంశం కూడా వెలుగులోకి వచ్చింది. మణి అన్నపురెడ్డి అనే పేరు ఎలా మార్చుకున్నారు? పాస్పోర్ట్ కూడా ఎలా మేనేజ్ చేశారు? తన పేరును ఈజీగా మార్చేసుకుని ఇంటర్ పోల్ పోలీసుల కన్ను గప్పారా? అన్న బలమైన చర్చ నడుస్తోంది. చిన్న లుక్ అవుట్ నోటీసు జారీ చేస్తేనే.. ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేస్తారు. మరి ఈ శివ అలియాస్ మణి అన్నపురెడ్డి ఎలా తప్పించుకున్నారు? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఆయన అరెస్టు ఖాయంగా తెలుతోంది. అయితే సీఎం జగన్ ప్రచార సభల్లో ఆయన కనిపిస్తుండడంతో.. అరెస్టు చేసే సాహసం చేస్తారా? అనే సందేహం కలుగుతోంది.

# కాంగ్రెస్ గూటికి వైసీపీ అసంతృప్తులు

కాకినాడ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తులంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారా..? పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిక్కెట్టు ఆశించి భంగపడ్డ వారు చాలా మంది కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ టిక్కెట్టు దక్కించుకోవాలని తీవ్ర ప్రయత్నాలు అయితే చేస్తున్నారట. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రధానంగా అధికార వైఎస్సార్ సీపీలో నలుగురు వరకు సిట్టింగ్ ఎమ్మెల్యేలు టిక్కెట్టు కోల్పోయారు. వీరిలో ఇద్దరు కాంగ్రెస్ పార్టీతో ఇప్పటికే టచ్‌లోకి వెళ్లిపోగా ఒక్క వైసీపీ నాయకులే కాదు ఇతర పార్టీలో ఉన్న వారు కూడా కాంగ్రెస్ గనుక టిక్కెట్టు హామీ ఇస్తే వెంటనే జంప్ అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలోనే చాలా మంది నేరుగా కడపకు క్యూ కడుతున్నారట.. డైరెక్ట్‌గా పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అపాయింట్‌మెంట్ తీసుకుని మరీ కలిసి వస్తున్నారు.. ఏపీలో ఏమాత్రం ఓటు షేరులేని కాంగ్రెస్ పార్టీ వైపుకు మరి ఎందుకు చూస్తున్నారు? అసలు కాంగ్రెస్ పార్టీకి ఏపీలో భవిష్యత్తు ఉందా అని అడిగితే.. మా ఉనికిని చాటుకోవాడానికి అయితే పనికొస్తుంది కదా అంటూ బదులిస్తున్నారట. పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఈ సారి టిక్కెట్టు ఆశించి భంగపడ్డవారిలో ముందు వరుసలో ఉన్నారు.. ఆయనకు కాదని ఇక్కడ జడ్పీ ఛైర్మన్‌గా ఉన్న విప్పర్తి వేణుగోపాలరావుకు వైసీపీ టిక్కెట్టు ఇచ్చింది. దీంతో ఆయన తీవ్ర అసంతృప్తిలో మిగిలిపోగా ఆయన చాలా రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరం అయ్యారు.

వైసీపీ అభ్యర్థి ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటికి వెళ్లినా కనీసం తలుపు తీయని పరిస్థితి కనిపించింది. చాలా సేపు వేచి చూశాక చివరకు వచ్చి ముభావంగా పాంప్లెట్ తీసుకున్నారు. అయితే ఈ అసంతృప్తి వెనుక ఉన్న రివేంజ్‌ను ఎలా తీర్చుకోవాలి.. ఆయన అనుచరులు చాలా మంది స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో దిగాలని సలహా ఇచ్చారట.. అయితే ఆయన దానికి అంగీకరించకపోగా చివరకు జమ్మలమడుగు వెళ్లిమరీ వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తే ఎన్నికల ప్రచారం నుంచి పోలింగ్ బూత్ ఏజెంట్లును ఏర్పాటు చేసుకుని ఆఖరికి లెక్కింపు ఏజెంట్లు ఏర్పాటు వరకు ఒకటే ఖర్చు.. ఎలా చూసుకున్నా తడిపి మోపెడవుతోంది.. మరో పక్క ఇండిపెండెంట్ అభ్యర్థికి ఏ గుర్తు వస్తుందో తెలియదు.. విధం చెడినా ఫలితం దక్కాలన్న సామెత ఇక్కడ పనిచేస్తోందట.. జాతీయ పార్టీ, పైగా హస్తం గుర్తు అందరికీ తెలిసిన గుర్తు.. ఎంతో కొంత ఎన్నికల ఫండిరగ్ రానే వస్తుంది... ఇంక భయం ఎందుకు అభయ హస్తం ఉండగా అంటూ కాంగ్రెస్ పార్టీ వైపు పరుగులు పెడుతున్నారట.. అయితే వీటికన్నిటికంటే ప్రధానంగా ఇందులో ఏదోలా ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశ్యమే ఎక్కువగా దాగుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. తనను కాదని వేరే అభ్యర్థికి టిక్కెట్టు ఇస్తారా... అంటే టిక్కెట్టు కేటాయించిన వాని కంటే తానే పనికిరానివాడనా... కనీసం ఓ అయిదువేల ఓట్లు అయినా చీల్చలేనా.. అంటూ ఎన్నికల బరిలో కాలు దువ్వుతున్నారట.. అవసరమైతే కొన్ని చోట్ల ప్రత్యర్థితో సైతం టచ్‌లో వెళ్లి కాంగ్రెస్ తరపున పోటీచేసేందుకు ప్రయత్నిస్తున్నాను.. నా ప్రచారానికి మీరు కూడా సహకరించండి.. మీకు చాలా ప్రయోజనం ఉంటుందని భరోసా ఇస్తున్నారట.. ఇప్పటికే పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు చాలా మంది ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో టిక్కెట్టు దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరారన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఇక్కడ కూడా ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్‌నే నమ్ముకున్న వారు ఈ పరిస్థితిపై తీవ్ర అసహనం వ్యక్తంచేస్తున్నారట.

# ఐ ఎన్ టి యు సి మహాసభలను విజయవంతం చేయండి.

కమాన్ పూర్ : గోదావరిఖనిలో ఈనెల 21 రోజున బృందావనం గార్డెన్ లో ఐ ఎన్ టి సి యూనియన్ మహాసభలు విజయవంతం చేయాలని రామగిరి మండల ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు ఉడుత శంకర్ తెలిపారు. గురువారం ఆ యూనియన్ రామగిరి మండలం ప్రసిడెంట్ ఉడుత శంకర్ తెలిపారు. ఈ మహాసభలు నాయకులు జన ప్రసాద్ సెక్రెటరీ జనరల్ మినిమం వేజ్ బోర్డు చైర్మన్ ఆధ్వర్యంలో జరుతాయని ఈ సభలకు జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి హాజరగుచున్నారు ఈ మాసభలలో సింగరేణి సంస్థ పరిరక్షణ మరియు సింగరేణి కార్మికుల కాంట్రాక్ట్ వర్కర్స్ కార్మికుల సమస్యలపై చర్చించెదరు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరుకానున్నారు అర్జీ -3, ఏ పీ ఏ ఏరియాల రామగిరి మండలంలోని కాంట్రాక్ట్ వర్కర్స్ ఈ సభలో అధిక సంఖ్యలో పాల్గొనగలరని ఆయన కోరారు.

# లష్కర్ లో రేవంత్ ప్లాన్ వర్కౌట్ అవుతుందా?

హైదరాబాద్ : కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి కిషన్ రెడ్ పోటీ చేస్తున్న సికింద్రాబాద్ నియోజకవర్గంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. సీనియర్ బీసీ నాయకుడైన మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ను చేర్చుకుని మరీ ఎంపీ టిక్కెట్ ఇచ్చారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఖైరతాబాద్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ కు సొంత బలం, బలగం ఉంది. గతంలో నాంపల్లి ఎమ్మెల్యేగా ముస్లిం వర్గాలతోనూ ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. మజ్లిస్ తోనూ రేవంత్ లోపాయికారీ ఒప్పందాలు పెట్టుకుంటున్నారు. అన్ని కాంబినేషన్లు సెట్ చేసుకుని కిషన్ రెడ్డిని ఓడించడానికి ప్రయత్నిస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి అత్యధికంగా 44.84 ఓట్లు వచ్చాయి. ఓటమి పాలైన తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని సాయి కిరణ్ యాదవ్ కు 3,22,482 ఓట్లు అంటే 35.6 శాతం ఓట్లు దక్కాయి. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎం అంజన్ కుమార్ యాదవ్ కు 1,73,027 ఓట్లు అంటే 19.1 శాతం ఓట్లు మాత్రమే దక్కడంతో మూడోస్థానంలో నిలిచారు. 2014 లోక్ సభ ఎన్నికల్లోనూ బీజేపీకి అత్యధికంగా 43.7 శాతం ఓట్లు వచ్చాయి. సికింద్రాబాద్ నుంచి రెండు సార్లు వరుసగా బీజేపీ గెలవగా, 2009 సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీ 39.4 శాతం ఓట్లతో విజయం సాధించింది. వరుస విజయాలతో సికింద్రాబాద్ నియోజకవర్గం కమలం పార్టీకి కంచుకోటగా మారింది. అసెంబ్లీ నియోజవర్గాల పునర్విభజన తర్వాత 2004, 2009 లోక్ సభ ఎన్నికల్లో అంజన్ కుమార్ యాదవ్ విజయం సాధించారు. నిజానికి 2004లో దానం నాగేందర్ కు ఆ టిక్కెట్ కు కాంగ్రెస్ కేటాయించింది. గెలిచే అవకాశమే లేదని ఆయన టీడీపీలో చేరి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. చివరి క్షణంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న అంజన్ కుమార్ యాదవ్ తో నామినేషన్ వేయించారు. అనూహ్యంగా ఆయన గెలిచారు. తర్వాత కూడా ఆయన గెలిచారు. గత రెండు ఎన్నికల్లో ఓట్ల చీలిక వల్ల ప్రధానంగా బీజేపీ లాభపడింది. బీజేపీకి సాలిడ్ ఓటు బ్యాంక్ ఉండగా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ఇతర ఓట్లు చీలిపోవడం ద్వారా కిషన్ రెడ్డికి ఇబ్బంది లేకుండా పోయింది. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీ, బీసీ, ఎస్సీ,ఎస్టీ ఓట్లే కీలకం. ముస్లిం మైనారిటీలు సాధారణంగా మజ్లిస్ ఓటు బ్యాంక్. అయితే ఇప్పుడు మజ్లిస్ తో కాంగ్రెస్ సన్నిహిత సంబంధాలు కలిగి ఉంది. సికింద్రాబాద్ లో పోటీ పెట్టే అవకాశాలు కనిపించడం లేదు. పోటీ లేకపోతే ముస్లిం వర్గాలు కాంగ్రెస్ కు ఏకపక్షంగా మద్దతు పలుకుతాయి. యోజకవర్గంలో 5లక్షల మందికి పైగా ముస్లిం మైనారిటీ ఓటర్లే ఉన్నారు. గతంలో మజ్లిస్ బీఆర్ఎస్ కు సపోర్ట్ చేసేది. ఈ సారి కాంగ్రెస్ కే మజ్లిస్ సపోర్ట్ లభించనుంది. కీలకమైన స్సీ,ఎస్టీ, బీసీల



ఓట్లను పొందడం ద్వారా విజయం సాధించాలని హస్తం నేతలు వ్యూహాలు రూపొందిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ కు ముస్లిం వర్గంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దానం నాగేందర్ పోటీ చేయడం వల్ల బీసీ ఓట్లు సమైక్యం అవుతాయని అనుకుంటున్నారు. ఈ కీలకమైన రెండు వర్గాల ఓట్లు గంపగుత్తగా కాంగ్రెస్ అభ్యర్థికి పడితే ఆ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ విజయం సులువు అవుతుందని రేవంత్ రెడ్డి నమ్ముతున్నారు. సికింద్రాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల ఓట్లు నిర్ణయాత్మక పాత్ర పోషించనున్నాయి. కులాల సర్వే నిర్వహించి సామాజిక వర్గాలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. దీంతో కాంగ్రెస్ పార్టీ బీసీల ఓట్లపై ఆశలు పెట్టుకుంది. మున్నూరు కాపు సామాజికవర్గం, కల్లుగీత కార్మికులు, పద్మశాలి వర్గం, ఇతర బీసీ సంఘాలకు చెందిన ఓటర్లు సికింద్రాబాద్ లో 3 లక్షల మంది ఉన్నారని, వారంతా తమ వెంట ఉన్నారని దానం నాగేందర్ నమ్మకంగా ఉన్నారు. త్రిముఖ పోటీ అంటూ జరిగితే బీజేపీ సులువుగా బయటపడుతుంది. కానీ ముఖాముఖి పోరు జరిగితే బీజేపీకి ఇబ్బందికరమే. సీనియర్ నేత పద్మారావును బీఆర్ఎస్ అభ్యర్థిగా నిలబెట్టింది. ఎవరూ ముందుకు రాకపోవడం వల్ల ఆయనను నిలబెట్టారన్న ప్రచారం జరుగుతోంది. ఎన్నికలప్రచారం ఇంకా ఊపందు కోలేదు. అసెంబ్లీ ఎన్నికల పరాజయం తర్వాత బీఆర్ఎస్ తరపున సీరియస్ గా పని చేయడానికి ఎమ్మెల్యేలు కూడా రెడీగా లేరు. ఎన్నికలు దగ్గర పడే కొద్దీ పోరు ముఖాముఖిగా మారి.. పద్మారావు చేతులెత్తేశారన్న అభిప్రాయం వినపిస్తే కాంగ్రెస్ అవకాశాలు పెరుగుతాయి. కేంద్రమంత్రి అయిన కిషన్ రెడ్డి ఐదేళ్లలో నియోజకవర్గానికి తక్కువ సమయమే కేటాయించారు. కానీ ఆయన అన్ని పార్టీల నేతలతోనూ సాఫ్ట్ గానే ఉంటారు. శత్రువులుగా ఎవరూ భావించరు. మళ్లీ బీజేపీ గెలుస్తుందని.. కిషన్ రెడ్డి ఖచ్చితంగా కేంద్ర మంత్రి అవుతారని నియోజకవర్గ ప్రజలు భావిస్తూ ఉంటారు. అది కిషన్ రెడ్డికి ప్లస్ అయ్యే అవకాశం ఉంది. ఆయన కుటుంబసభ్యులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటారు. అయితే సొంత నియోజకవర్గం అంబర్ పేటలోనూ అసెంబ్లీ ఎన్నికల్లో పట్టు కోల్పోవడం ఆయనకు ఇబ్బందికరమే. కిషన్ రెడ్డి గతంలో ఎన్నడూ లేనంత గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారని చెప్పవచ్చు.

# జనసేనాని ఎందుకిలా...

విజయవాడ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు జనసైనికుల నుంచి సూటి ఎదురవుతున్న ప్రశ్న ఇది. ఒకవైపు తాను జూన్ 4వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తానని, ముఖ్యమంత్రిగా తొలిసంతకాన్ని వాలంటీర్ల వ్యవస్థను తిరిగి పునరుద్ధరించే ఫైలుపై పెడతానని వైసీపీ అధినేత జగన్ చెబుతున్నారు. అదే సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు కూడా తాను జూన్ 4వ తేదీన నాలుగువేల రూపాయల పింఛను పై సంతకం చేస్తానని, వాటిని ఇంటి వద్దకు అందించేలా చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. కానీ అదే సమయంలో జనసైనికులు ఆశించినట్లు .. తొలి సంతకం మాట పవన్ నోటి నుంచి వినిపించకపోవడంతో వారు నిరాశకు గురవుతున్నారు. కేవలం బీఫారాలపై తొలి సంతకాలకే పరిమితయ్యేటట్లు కనిపిస్తుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి ఆంధ్రప్రదేశ్ లో కూటమి ఏర్పడిన తర్వాత జనసేన పార్టీ అరవైకి పాగా స్థానాలను తీసుకుంటుందని భావించారు. అదే సమయంలో తనకంటూ ఒక వ్యూహమందని కూడా పవన్ చెబుతూ వస్తుండటంతో సీట్ల విషయంలో పవన్ తగ్గడని అందరూ భావించారు. ఫిఫ్టీ ఫిఫ్టీగా ముఖ్యమంత్రి పదవిని అయినా పంచుకుంటారని పార్టీ నేతల నుంచి అభిమానుల వరకూ ఆశించారు. టీడీపీ అధినేత చంద్రబాబు తన అవసరానికి పొత్తు కుదుర్చుకోవడంతో జనసేనాని ఈసారి గట్టిగానే సీట్లను కోరతారని అనుకున్నారు. కానీ ఏమయిందో ఏమో.. తెలియదు కానీ.. మొదట 24.. ఆ తర్వాత 21.. స్థానాలకు జనసేన పోటీ చేసే స్థానాలు పడిపోయాయిఆ స్థానాల్లో కూడా అసలు సిసలైన జనసేన నేతలకు సీట్లు దక్కలేదు. టీడీపీ, వైసీపీ నుంచి వచ్చిన వారికే సీట్లు కేటాయించడంతో జనసైనికుల్లో ఒకరకమైన నిర్లిప్తత ఏర్పడింది. దీనికా మనం ఇంత కష్టపడేది? అన్న తరహాలో వారి మనోభావాలున్నాయి. తాము గత కొన్నేళ్లుగా కష్టపడి నియోజకవర్గంలో పార్టీ కోసం పనిచేసినా చివరకు తమకు సీటు రాకపోవడంతో అనేక మంది నేతలు రాజీనామా బాట పడుతున్నారు. అసలే ఉన్నది కొద్దిమంది నేతలు. ఆ నేతలు కూడా పార్టీని వీడిపోయే పరిస్థితి నెలకొంది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, కైకలూరు, అవనిగడ్డ జనసేన నేతలు రాజీనామా బాట పట్టారు. తాము పార్టీ కోసం ఎందుకు ఇన్నాళ్లు కష్టపడ్డామని, గుర్తింపులేని చోట ఉండటమెందుకని వారు ప్రశ్నిస్తున్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నేత పోతిన మహేష్ అయితే ఏకంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పైనే విమర్శలు చేశారు. తాను ఆస్తులు అమ్ముకుని జెండాను నియోజకవర్గంలో నిలబెడితే చివరకు తనను నమ్మించి మోసం చేశారంటూ ఆయన ఫైర్ అయ్యారు. చంద్రబాబు, బీజేపీ నేతలకు పట్టని రాష్ట్రాభివృద్ధి ఒక్క పవన్ కల్యాణ్ కే పట్టిందా? అని ప్రశ్నిస్తున్నారు. త్యాగాలు వాళ్లు చేయకుండా జనసేన నేతలనే చేయాలని చెప్పడం ఎంతవరకూ సబబని ఆయన నిలదీస్తున్నారు. ఇలా చాలా నియోజకవర్గాల్లో పవన్ కల్యాణ్ కు జనసైనికుల నుంచి ప్రశ్నలే ఎదురవుతున్నాయి. మరి కొందరు నేతలు పార్టీని వదలి వెళుతున్నారు. ఈ ప్రశ్నలకు ఆయన నుంచి సమాధానం రాకపోయినా.. ఎన్నికలకు ముందే గాజు గ్లాసులో టీ ఒలికిపోయిందన్న కామెంట్స్ నెట్టింట వినబడుతున్నాయి.

# రెండు పార్టీలకు మింగుడు పడని స్థానాలు

కాకినాడ : ఆంధ్రప్రదేశ్ లో కొన్ని నియోజకవర్గాలు కొన్ని పార్టీలకు పెట్టని కోటలు. అక్కడ ప్రత్యర్థులు గెలిచిన దాఖలాలు లేవు. ఎప్పుడు ఎంత బలంగా గాలి వీచినా సరే అక్కడ మాత్రం గెలుపు గుర్రం ఎక్కలేదు. అభ్యర్థులను మార్చినా.. అనేక అభివృద్ధి పనులు చేసినా.. సంక్షేమ పథకాలను అందించినా సరే ఆ నియోజజకవర్గాలు మాత్రం పార్టీలకు మాత్రం దక్కడం లేదు. అక్కడ గెలవాలని చేస్తున్న ప్రయత్నాలు దశాబ్దాల తరబడి బెడిసికొడుతున్నాయే తప్పించి ఇంత వరకూ అక్కడ తమ గుర్తు గెలిచిన దాఖలాలు లేవు. దీంతో అధికార వైసీపీ, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు ఆ నియోజకవర్గాల్లో గెలవాలని చూస్తున్నాయి. అన్ని రకాలుగా ప్రయత్నాలు చే?స్తున్నాయి. మరి ఈసారైనా వీటిలో ఒక్కటైనా దక్కుతుందా? అన్నది మాత్రం? ంశ్రీబఆంధ్రప్రదేశ్ లో కొన్ని నియోజకవర్గాలు టీడీపీకి మింగుడుపడటం లేదు. పార్టీ ఆవిర్భావం నాటి నుంచి అక్కడ జెండా ఎగిరిన పాపాన పోలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, విభజన తర్వాత కూడా అక్కడ గెలుపు సాధించలేకపోవడానికి గల కారణాలను ఎంతగా వెతికినా కనిపించడం లేదు. టీడీపీకి పూతలపట్టు, రంపచోడవరం, రాజాం, శ్రీశైలం, నెల్లూరు రూరల్, పులివెందుల నియోజకవర్గాలున్నాయి. ఇక తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాత ఒకే ఒక్కసారి గెలిచింది.. అంటే పార్టీ ఏర్పడిన తొలినాళ్లలో గెలిచిన విజయవాడ పశ్చిమ, కోడుమూరు నియోజకవర్గాలున్నాయి. ఇప్పుడు విజయవాడ వెస్ట్ లో బీజేపీ పోటీ చేస్తుంది కాబట్టి ఈ ఎన్నికల్లోనూ టీడీపీ గెలిచే అవకాశం లేదు. రాజాం నియోజకవర్గంలో అభ్యర్థులను మార్చినా ఫలితం లేదు. ఈసారి నెల్లూరు టౌన్ లో గెలుస్తామన్న ధీమాతో ఉంది. యర్రగొండపాలెంలోనూ అభ్యర్థులను తరచూ మారుస్తూ ప్రయోగాలు చేస్తున్నా ప్రయోజం నిల్. ఇక వైసీపీకి కూడా అంతే. వైసీపీ ఏర్పడిన తర్వాత పూర్తి స్థాయిలో పోటీ చేసింది రెండు ఎన్నికల్లో మాత్రమే. 2014, 2019 ఎన్నికల్లో మాత్రమే వైసీపీ 175 నియోజకవర్గాల్లో పోటీ చేసింది. ఈ దశాబ్దకాలంలో వైసీపీ వైపు చూడని నియోజకవర్గాలు కూడా చాలానే ఉన్నాయి. జగన్ ప్రభంజనం గత ఎన్నికల్లో ఎంత వీచినా సరే.. మొన్నటి ఎన్నికల్లోనూ ఇక్కడ గెలవలేకపోవడంతో అక్కడ టీడీపీ పట్టు ఎలా ఉందో ఇకచెప్పాల్సిన పనిలేదు. ఎంత గింజుకున్నా అక్కడ ఫ్యాన్ గాలి వీయడం లేదు. అందుకు కారణాలపై ఎంతగా శోధించినా పార్టీ అగ్రనాయకత్వానికి అంతు చిక్కడం లేదు. ఎందుకని ఇక్కడి ప్రజలు తమ పార్టీని ఆదరించలేదని సర్వేలు చేయిస్తున్నప్పటికీ సరైన జవాబు మాత్రం వారికి దొరకడం లేదు. అలా వైసీపీకి చిక్కని అనేక నియోజకవర్గాలు రాష్ట్రంలో ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. టెక్కలిలో ఇంత వరకూ వైసీపీ అడుగుపెట్టలేదు. అలాగే హిందూపురంలోనూ ఫ్యాన్ గాలి వీయలేదు. కుప్పం సంగతి సరే సరి. అక్కడ వైసీపీ ఇంతవరకూ గెలవలేదు. ప్రకాశం జిల్లా చీరాల నియోజకవర్గంలోనూ అంతే. ఇంత వరకూ అక్కడ వైసీపీ గాలి వీయలేదు. పర్చూరు నియోజకవర్గంలోనూ వైసీపీ గెలవలేకపోయింది. గన్నవరం నియోజకవర్గం కూడా వైసీపీకి అచ్చిరాలేదు. ఇచ్ఛాపురం, పెద్దాపురం, పాలకొల్లు, ఉండి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, కొండపి, రేపెల్లె, విజయవాడ తూర్పు నియోకవర్గాల్లోనూ వైసీపీ ఎంత మందిని మార్చినా ఇంత వరకూ గెలుపుబాట పట్టలేదు. వీటితో పాటు విశాఖ నగరంలోని విశాఖ ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్ లలో కూడా వైసీపీకి విజయం దక్కలేదు. మండపేట, రాజమండ్రిలలో కూడా జగన్ పార్టీ జయకేతనం ఎగురవేయలేదు. ఇలా ఉంది ఈ రెండు పార్టీలట్రాక్ రికార్డు. మరి ఈ సారైనా రెండు పార్టీలు తమ చరిత్రను తిరగరాస్తాయా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# వారసత్వ సంపదను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉంది

హైదరాబాద్ : వారసత్వ సంపదను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. ప్రపంచ హెరిటేజ్ దినోత్సవ సందర్భంగా జిహెచ్ఎంసి ఆద్వర్యంలో గురువారం దారుల్ షిఫా నుండి ప్రారంభమైన హెరిటేజ్ వాక్ సాలార్ జాంగ్ మ్యూజియం మీదుగా ఉస్మానియా ఆసుపత్రి వద్ద ముగిసింది. హెరిటేజ్ వాక్ లో కమిషనర్ రోనాల్డ్ రోస్ తో పాటు జోనల్ కమిషనర్లు, హెచ్ ఓ డి లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ మాట్లాడుతూ...హైదరాబాద్ నగరంలో ప్రాముఖ్యత గల వారసత్వ సంపదను కాపాడేందుకు విశేష కృషి చేస్తున్నట్లు, వారసత్వ సంపదను బావితరాల వారికి అందించాలనే సంకల్పంతో చార్మినార్ పెడెస్ట్రెయిన్ ప్రాజెక్టు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జిహెచ్ఎంసి అధ్వర్యంలో 3 పురాతన భవనాలు పునర్నిర్మాణం, సుందరీకరణ కోసం రూ.18.33 కోట్ల వ్యయంతో మోజం జాహి మార్కెట్, మౌలాలి కామన్, క్లాక్ టవర్ పనులను పూర్తి చేయడం జరిగిందని, చార్మినార్ పెడేస్ట్రేయిన్ క్రింద చేపట్టిన వివిధ అసంపూర్తి పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చార్మినార్ చుట్టున్న ఆరు కమాన్ లను పున:నిర్మాణ, పునరుద్ధరణ పనులకోసం ప్రతిపాదించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ముర్గి చౌక్, సర్దార్ మహల్ పనులు కూడా చేపట్టి పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. హెరిటేజ్ వాక్ లో 1908 లో మూసి వరదల సందర్భంగా నగరంలో చేపట్టే అభివృద్ధి నీ స్ఫూర్తి గా తీసుకొని ఈ వాక్ ను నిర్వహించడం జరిగిందని ఈ వాక్ సందర్భంగా పాత మున్సిపల్ భవనాన్ని అదే విధంగా సాలార్ జంగ్ మ్యూజియం గతంలో ఏ విధంగా ఉండే ప్రస్తుత ఏ విధంగా ఉందో ఫోటోల ద్వారా చూడడం జరిగిందని హెరిటేజ్ నగరంలో ఉన్న ప్రాముఖ్యత పై ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వాక్ లో జోనల్ కమిషనర్లు రవి కిరణ్, స్నేహ శబరిష్, అభిలాష అభినవ్, పంకజ, వెంకన్న, అడిషనల్ కమిషనర్ కె. శ్రీవాత్సవ్, చంద్రకాంత్ రెడ్డి, చీఫ్ మెడికల్ ఆఫీసర్, చీఫ్ వెటర్నరీ ఆఫీసర్, చీఫ్ ఎంటమాలజి ఆఫీసర్ డాక్టర్ పద్మజ, డాక్టర్ అబ్దుల్ వాకిల్, డాక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు అభ్యర్థులు గులాబీ పార్టీతో లింక్

వరంగల్ : రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్న హస్తం పార్టీ హవా వరంగల్ లో కొనసాగుతుందా? లేదా ఉద్యమాల గడ్డ వరంగల్లో బ్రేకులు పడ్డ కారు కదులుతుందా? కమలం వికసిస్తుందా..? అనే సందేహాలు ఎన్నో. సామాజిక, రాజకీయ, విప్లవోద్యమాలకు కేంద్ర బిందువు వరంగల్. ప్రజా ఉద్యమాలతో పాటు రాజకీయాల్లో రాష్ట్ర, దేశ స్థాయిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మారుతున్న రాజకీయ పరిణామాలతో తెలంగాణలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంపై ప్రధాన పార్టీలు గురిపెట్టాయి. వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేస్తున్న బీఅర్ఎస్ లో పాటు బీజేపీ, కాంగ్రెస్ ముగ్గురు అభ్యర్థులు గులాబీ పార్టీ వెళ్లిన వలస నేతలే. బిజేపి నుంచి పోటీ చేస్తున్న ఆరూరి రమేష్ 2010 నుండి బీఅర్ఎస్ లో కొనసాగుతూ రెండు సార్లు ఎమ్మెల్యేగా చేశారు. బీఅర్ఎస్ అధికారాన్ని కోల్పోవడంతో బీజేపీలో చేరి బీజేపీ అభ్యర్థిగా పార్లమెంట్ బరిలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య కూడా బీఅర్ఎస్ గూటి పక్ష తండ్రి 2012 నుండి బీఅర్ఎస్ లో కొనసాగి ఉప ముఖ్యమంత్రిగా పని చేసి మొన్నటి ఎన్నికల్లో బీఅర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూ కూతురుతో కలిసి కాంగ్రెస్ లో చేరారు. ఇక బీ అర్ ఎస్ అభ్యర్థి హనుమకొండ జడ్పీ చైర్ మెన్ గా కొనసాగుతూ సుధీర్ కుమార్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో దిగారు. ఈ ఎన్నికల్లో త్రిముఖ పోటీ తప్పేలా లేదు. రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ గెలుపు ధీమాతో ఉండగా. బీఆర్ ఎస్ అసెంబ్లీ ఎన్నికల ఓటమితో దిద్దుబాటు చర్యలతో సత్తా చాటడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. కాషాయదళం ఈసారి వరంగల్ పార్లమెంట్ లో పాగా వేసి 40సంవత్సరాల చరిత్రను తిరగారాయాలని చూస్తుంది. బిజేపి, కాంగ్రెస్ పార్టీలు మండలాల వారిగా కార్యకర్తల సమావేశం నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నారు. బీ అర్ ఎస్ అభ్యర్థిని రెండు రోజుల క్రితమే ప్రకటించడంతో బీ అర్ ఎస్ నేతలు రంగంలోకి దిగుతున్నారు.

ఏదేమైనా ఈసారి మూడు పార్టీలు పదునైన విమర్శలతో ఢీ అంటే ఢీ అంటున్నాయి. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీకి అండగా ఉంది వరంగల్. 2009 నియోజకవర్గ పునర్వ్యవస్థీకరణకు ముందు, తరువాత




వరంగల్ పార్లమెంట్ లో బీఅర్ఎస్ పాగా వేసింది. 2009లో ఎస్సీ రిజర్వుడు అయిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి 3 సార్లు ఎన్నికలు జరిగాయి. 2009 కాంగ్రెస్, 2014, 2019లో టీఆర్ఎస్ భారీ మెజారిటీతో విజయం సాధించాయి. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోకి ఏడు అసెంబ్లీ నియోజకవర్గం వస్తాయి. భూపాలపల్లి, పరకాల, పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలు. ఇందులో గత అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్ పూర్ మినహా ఆరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు విజయం సాధించారు. స్టేషన్ ఘనపూర్ లో గెలిచిన బీ అర్ ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయినా కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సులువుగా లేదు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రెండవ రాజధానిగా చెప్పుకొనే వరంగల్ నగరంతోపాటు వ్యవసాయంపై ఆధారపడే ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. హైదరాబాదు తరువాత రెండవ రాజధానిగా చెప్పుకోవడమే తప్ప అభివృద్ధి జరగలేదు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాజీపేట లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం ఎడ్ల తరబడి నగరవాసుల కలగానేమిగిలింది. నగరంలో జాతీయ స్థాయీ విద్యాసంస్థలు ఉన్న ఐటీ కంపెనీలు రావడంలేదు. నగర అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే. అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉన్న నగరం అభివృద్ధికి నోచుకోవడంలేదు. ఇక రూరల్ ప్రాంతంతో వ్యవసాయ ఆధారిత ప్రాజెక్టులు లేకపోవడంతో ఉపాధి అవకాశాలు తగ్గాయి. రాకరాక టెక్స్టైల్ పార్క్ వచ్చిన ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఎన్నికల ముందు హామీ లు ఇవ్వడమే తప్ప ఆచరణకు నోచుకోవడం లేదు. ఈ సారి ప్రజలు ఎవరిని నమ్ముతారు. జాతీయ వాదమా.. ప్రాంతీయ వాదమా... అభివృద్ధి వాదమా ఎవరికి పట్టం కడతారో చూడాలి.

# తెలంగాణ కాంగ్రెస్ లో మాదిగల పోరుబాట

హైదరాబాద్ : తెలంగాణ అధికార కాంగ్రెస్‌లో మాదిగల లొల్లి ముదురుతోంది. పార్లమెంటు ఎన్నికల వేళ ఆ పార్టీకి ఇది కొత్త తలనొప్పి తయారైంది. టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు అన్యాయం చేసిందని సొంత పార్టీ నేతలే గళమెత్తడం ఆ పార్టీ కల్లోలం రేపుతోంది. ఇప్పటికే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ ఈ విషయంలో కాంగ్రెస్ తీరును ఎండగడుతున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీలోనే సీట్ల కేటాయింపుపై నిరసనకు సిద్ధమవుతుండం గమనార్హం. తెలంగాణలో ఎస్సీ సామాజిక వర్గంలో 70 శాతం మాదిగలే ఉన్నారు. ఇక ప్రస్తుతం పార్లమెంటు స్థానాల్లో 3 ఎస్సీలకు రిజర్వు చేయగా, మూడు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ కనీసం ఒక్క మాదిగకు కూడా టికెట్ ఇవ్వలేదు. దీంతో తెలంగాణలోని మాదిగలతోపాటు కాంగ్రెస్ పార్టీలోని మాదిగ నేతలు కూడా అధిష్టానం తీరుపై రగిలిపోతున్నారు. లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ ఇప్పటి వరకు 14 స్థానాలకు టికెట్లు ఖరారు చేసింది. ఇందులో నాగర్‌కర్నూల్, పెద్దపల్లి, వరంగల్ ఎస్సీ రిజర్వు నియోజర్గాలు. ఈ మూడు స్థానాల్లో మల్లు రవి(మాల), గడ్డం వంశీకృష్ణ(మాల), కడియం కావ్య(బైండ్ల)కు కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ కేటాయిచింది. మూడు స్థానాలను ఒకే సామాజికవర్గానికి కేటాయించడంపై మాదిగలు మండిపడుతున్నారు. పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఇక తెలంగాణలోని మూడు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాల్లో బీజేపీ మాదిగలకు ప్రాధాన్యం ఇచ్చింది. రెండు స్థానాల్లో మాదిగలను, ఒక స్థానంలో మాల ఉప కులమైన నేతకాని వర్గానికి కేటాయించింది. నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన పోతుగంటి భరత్‌ను ఎంపిక చేసింది. వరంగల్ సీటును కూడా మాదిగ సామాజికవర్గానికే చెందిన అరూరి రమేశ్‌కే కేటాయించింది. ఇక పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా నేతకాని కులానికి చెందిన గోమాస శ్రీనివాస్‌ను ప్రకటించింది. ఇక తెలంగాణలో మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కూడా లోక్‌సభ ఎన్నికల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇచ్చింది. మూడు నియోజకవర్గాల్లో రెండు మాదిగలకు కేటాయించింది. ఒకటి మాల సామాజిక వర్గానికి ఇచ్చింది. వరంగల్ టికెట్‌ను మాదిగ వర్గానికి చెందిన డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్ పేరును ప్రకటించారు. నాగర్ కర్నూల్ అభ్యర్థిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను ఖరారు చేశారు. ఇక పెద్దపల్లి టికెట్‌ను మాల సామాజికవర్గానికి చెందిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బీఆర్ఎస్ ఖరారు చేసింది. మూడు ఎస్సీ రిజర్వుడు స్థానాలకు కాంగ్రెస్ పార్టీ రెండు సీట్లను మాలలకే కేటాయించింది. మూడో స్థానం మాదిగ ఉప కులమైన బైండ్ల సామాజికవర్గానికి చెందిన కడియం కావ్యకు కేటాయించారు.

ఓట్ల శాతంలో అధికంగా ఉన్న మాదిగలకు టికెట్ కేటాయించకపోవడంపై కాంగ్రెస్ పార్టీలోని మాదిగ నేతలే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాల సామాజికవర్గానికి చెందిన వ్యక్తి కావడంతోనే మాదిగలకు అన్యాయం జరుగుతోందని ఆ పార్టీలోని మాదిగ నేతలు మండిపడుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపులో మాదిగలకు అన్యాయం చేయడంపై మాదిగ దండోరా, మాదిగ ప్రజాసంఘాల జేఏసీ, మాదిగ హక్కుల పోరాట సమితి, మాదిగ రాజకీయ పోరాట వేదిక సంఘాల ప్రతినిధులు పోరుబాట పట్టారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీకి చెందిన మోత్కుపల్లి నర్సింహులు మాదిగలకు జరిగిన అన్యాయంపై దీక్ష చేయాలని నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలను అంటరానివారిగా చూస్తోందని ఆరోపించారు. ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన మాదిగ నేత మందా జగన్నాథం కాంగ్రెస్‌ను వీడారు. బీఎస్పీలో చేరి నాగర్‌కర్నూల్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఎస్సీ రిజర్వేషన్ నియోజకవర్గాల్లో మాదిగలకు టికెట్లు ఇవ్వకపోవడంపై మాదిగలు పోరుబాట పట్టడంతో దాని ప్రభావం ఆ మూడు నియోజకవర్గాలకే కాకుండా తెలంగాణలోని మిగతా 14 నియోజవర్గాల్లో ఉంటుందని విశ్లేషకులు, కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇప్పటికే మంద కృష్ణ మాదిగ బీజేపీకి మద్దతు ప్రకటించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు టికెట్ కేటాయించకపోవడంతో మాదిగల ఓట్లు బీజేపీకి పోలరైజ్ అవుతాయని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే అన్ని నియోజకవర్గాల్లో గెలుపోటములు నిర్ణయించే స్థాయిలో మాదిగలు ఉన్నందున కాంగ్రెస్ పార్టీ ఇబ్బంది పడుతుందని పేర్కొంటున్నారు. మరి దీనిపై కాంగ్రెస్ అధిష్టానం మాదిగలకు ఎలా నచ్చజెబుతుందో చూడాలి.

# బాయిల్డ్ రైస్ కు కేంద్రం ఓకే

హైదరాబాద్ : తెలంగాణ నుంచి పారాబాయిల్డ్ బియ్యం సేకరణకు కేంద్రం ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు విడుదల చేయడంతో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి పీయుష్ గోయల్‌కు కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. 2023-24 ఖరీఫ్ తో పాటు రబీ సీజన్ లకు సంబంధించి తెలంగాణ నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల పారాబాయిల్డ్ రైస్ సేకరించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. రాష్ట్రం నుంచి అంత మొత్తంలో బియ్యం సేకరణకు ఆమోదం తెలిపిన కేంద్రానికి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. పారాబాయిల్డ్ బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా తెలంగాణ రైతులకు ఎంతో మేలు కలుగుతుందని కిషన్ రెడ్డి అన్నారు. కనుక రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతుల నుంచి వరిధాన్యాన్ని వెంటనే సేకరించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం హామీగా ఇచ్చిన హామీ మేరకు కనీస మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ను చెల్లించి రైతుల నుంచి బియ్యం సేకరించాలని సూచించారు. రైతులకు లబ్ధి చేకూరేందుకు వీలున్న అన్ని మార్గాల్లో కేంద్ర ప్రభుత్వం తనవంతు కృషిచేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. పెరుగుతున్న ఎరువుల ఖర్చుల భారం రైతులపై పడకుండా కేంద్రమే భరిస్తుందన్నారు. ఈ ఏడాదికి ఎరువుల రాయితీ 500 శాతం పెరిగింది. యూరియా బస్తాపై కేంద్రం రూ. 1470 సబ్సిడీ ఇస్తోందని తెలిపారు. అంతర్జాతీయంగా ఎరువుల రెట్లు పెరిగిన మోదీ ప్రభుత్వం మాత్రం ఎరువుల రెట్లు పెంచకుండా సబ్సిడీలో తక్కువ ధరకే రైతులకు ఎరువులను అందిస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసి కొత్త హామీలతో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఓటు అడిగేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలని నేటి దీక్షలో కిషన్ రెడ్డి సూచించారు.

కాంగ్రెస్ పార్టీ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యలు తెలుసుకునేందుకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేశారు. తెలంగాణ రైతుల కష్టాలు, సమస్యలు, ఫిర్యాదులు తెలుసుకునేందుకు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మిస్డ్ కాల్ నెం: 9904 119 119 ను ఏర్పాటు చేసింది. రైతులకు నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటుందని, రైతులెవ్వరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారును. రైతులకు ఏ కష్టమొచ్చినా, సమస్యలు వచ్చినా బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తెలపాలని రైతులకు విజప్తి చేశారు. ఓట్ల కోసం వస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులను.. ఇచ్చిన హామీలు ఏమాయ్యాయని రైతులు నిలదీయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న రూ.500 బోనస్, కౌలు ఆర్థిక సాయం, రైతు కూలీలకు రూ .12వేల సాయం ఎప్పుడిస్తారో చెప్పాలని అడగమన్నారు.

# నిరుద్యోగ యువతకి రైల్వే శాఖ శుభవార్త

## అనాజీపూర్ నీల చంద్రం

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 19.

ప్రభుత్వ శాఖలో ఉద్యోగం చేయాలనే ఆశతో ఎదురుచూస్తున్న యువతకి భారత రైల్వే శాఖ శుభవార్త తెలిపింది. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ద్వారా 4660 పోస్టులకు గాను నోటిఫికేషన్ వెలువరించింది. దీనిలో ఆర్పిఎఫ్ కానిస్టేబుల్ 4208, ఆర్పిఎఫ్ ఎస్ఐ గాను 452 పోస్టులను భర్తీ చేయనుంది. దీనికిగాను కనీస విద్యా అర్హత కానిస్టేబుల్ కు 10 వ తరగతి. ఆర్పిఎఫ్ ఎస్ఐ గాను ఏదైనా డిగ్రీలో పట్టా పొంది ఉండాలి అని ఆజాద్ డిఫెన్స్ అకాడమీ గజ్వేల్ చైర్మన్ నీల చంద్రం ఒక ప్రకటనలో తెలిపారు.



ఆర్పిఎఫ్ కానిస్టేబుల్ మరియు ఎస్సై కొరకు కోచింగ్ ఏప్రిల్ 25 నుంచి కొత్త బ్యాచ్ స్టార్ట్ అవుతుందని, ఆసక్తి కలవారు ఈ కింది నెంబర్లు సంప్రదించాలని తెలిపారు. 9948643620, 9392691069.

# టీడీపీలో చేరిన భీమిలి, జీడీ నెల్లూరు వైసీపీ నేతలు

## - కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు నాయుడు

అమరావతి : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో భీమిలి, జీడి నెల్లూరు నియోజకవర్గాల వైసీపీ నేతలు గురువారం టీడీపీలో చేరారు. వీఎంఆర్డీఏ ఛైర్ పర్సన్ అక్రమాని విజయనిర్మలవెంకట్రావుతో పాటు విశాఖజిల్లా చిరంజీవి(చిరు)సేవా సంఘం అధ్యక్షులు దుక్క కృష్ణాయాదవ్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒమ్మి దేవుడు, పద్మనాభం మాజీ ఎంపీపీ గోపిరాజు, మాజీ సర్పంచులు గేదెల చంద్రారావు, నమ్మి వెంకట్రావు, భీమిలి 25వ వార్డు అధ్యక్షులు గడిదేశ సూర్యబాబు చేరారు. జీడి నెల్లూరు నుండి సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ బాబు నాయుడు, మాజీ సర్పంచ్ జయచంద్ర నాయుడు చేరారు. వీరికి చంద్రబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

# పులివెందులలో సునీత ప్రచారం

పులివెందుల : కడప జిల్లా పులివెందులలో వైఎస్ వివేకానంద కూతురు వైయస్ సునీత డోర్ క్యాంపెనింగ్ మొదలుపెట్టారు. ప్రతి ఇల్లు తిరుగుతూ షర్మిల కు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైయస్ వివేకానంద రెడ్డి కి అన్యాయం జరిగిందని అతి దారుణంగా వివేకానంద రెడ్డి ని గొడ్డలితో కొట్టి నరికి నరికి చంపారని... ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా న్యాయం జరగలేదని వైయస్ వివేకకు న్యాయం చేయాలంటే మే 13 వ తారీఖున కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి షర్మిలను గెలిపించాలని కోరారు. న్యాయం ప్రజలందరికీ తెలుసని షర్మిలకు కచ్చితంగా ఓటు వేస్తారని నమ్మకం ఉందని అన్నారు. ప్రజలలో తిరుగుతుంటే నాకు వారికి కండ్ల కు నీళ్లు వస్తున్నాయని కానీ అది చెప్పుకునే ధైర్యం లేదని 40 సంవత్సరాలు రాజకీయం చేసిన వ్యక్తి పరిస్థితి ఇలా ఉందని ఆ బాధ రేపు ఓటు రూపంలో బయటపడుతుందని అన్నారు.

# కళ్యాణదుర్గంలో ఉద్రిక్తత

అనంతపురం : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎన్నికల ప్రచారంలో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఇరువర్గాల ఘర్షణతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రచార వాహనానికి దారి విషయంలో గొడవ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ రమేష్ కు గాయాలయ్యాయి. కళ్యాణదుర్గం మున్సిపల్ పరిధిలోని 12వవార్డులో టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అదే సమయంలో వైసీపీ నేత ఉమామహేశ్వర నాయుడు కూడా ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నేతకు చెందిన ప్రచార రథం టీడీపీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వార్డులోకి రావడంతో గొడవ మొదలైంది. ప్రచారంలో ఇరువురు నేతలు ఒకరికి ఒకరు ఎదురు కావడంతో మాటల యుద్ధం నెలకొంది. మాటా మాటా పెరిగడంతో వైసీపీ, టీడీపీ నేతలు ఒకరిపై ఒకరు దాడికి దిగారు. ఈ దాడిలో మాజీ మున్సిపల్ చైర్మన్ వైపీ రమేష్ స్పృహ తప్పి పడిపోయారు. దీంతో హుటాహుటిన ఆయనను చికిత్స నిమిత్తం అనంతపురంకు తరలించారు. ఇరు వర్గాల గొడవ తారాస్థాయికి చేరడంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగి.. ఇరు పార్టీల నేతలను చెదరగొట్టారు.

# మల్కాజ్ గిరిలో ఈటలను గెలిపించాలి

## - బీఆర్ఎస్ వాళ్లు గెలిచి ఢిల్లీకి వచ్చి చేసేదేం లేదు

హైదరాబాద్ : ఈటెల రాజకీయంగా అనేక ఉద్యమాలు, ఆటుపోట్లు ఎదుర్కున్నారు. ఎవరు ఊహించని విధంగా అత్యధిక సీట్లతో గెలవబోతున్నాం. ధైర్యం, సత్తా కలిగిన నాయకత్వం నరేంద్ర మోడీలో ఉంది. తెలంగాణలో బీజేపీ అత్యధిక సీట్లు గెలవాలి. తెలంగాణలో 12కు పైగా స్థానాలను గెలుస్తున్నాం. బీజేపీకు బీఆర్ఎస్ బీ టీం అంటున్నారు.. మేము ఎవరికి బీ టీం కాదు. తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ అనేది లేదు.. వాళ్లకి ఒక్క సీట్ రాకపోయిన ఏం లేదు. బీఆర్ఎస్ వాళ్లు గెలిచి ఢిల్లీకి వచ్చి చేసేదేం లేదు. ప్రమాదవశాత్తు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీదే అధికారం.. దీన్ని ఎవరు ఆపలేరు. ఐక్యమత్యంగా పని చేద్దాం. మల్కాజ్ గిరిలో ఈటెలను గెలిపిద్దాం. డోర్ టూ డోర్ క్యాంపెయిన్ చేయాలని అధిష్టానం చెప్పింది. నామినేషన్ తరువాత అందరూ డోర్ టూ డోర్ ప్రచారం చేయాలి. ఇప్పటి వరకు దేశానికి ఏం చేశాం.. వచ్చే ఐదేళ్లు ఏం చేయబోతున్నాం అనేది వివరించాలి. కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ నాయకత్వం ఉన్నంత వరకు మనకు ఢోకా లేదు. రాహుల్ గాంధీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకి తెలియట్లేదు. కాంగ్రెస్ ఏం హామీలు ఇచ్చిందో కూడా అర్థం కావడం లేదని అన్నారు. కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో వంశీ తిలక్ ను గెలిపించాలి. చఅనేక ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించాడు వంశీ. కంటోన్మెంట్ ఎన్నికలు కూడా మనకు కీలకం.. అసెంబ్లీ సీటును కూడా గెలవాలి.. నాకు పూర్తి విశ్వాసం ఉంది.. ఈటెల భారీ మెజార్టీతో గెలవబోతున్నాడు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిన బీజేపీ గెలుపును ఆపలేదు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మనం గెలవడానికి.. లోక్ సభ ఎన్నికలు మొదటి అడుగని అన్నారు.

# రోడ్డు పనులపై అలసత్వం.. కాలనీవాసుల ఆందోళన

హైదరాబాద్ : ఐ ఎస్ సదన్ డివిజన్ బాలాజీ నగర్ లోని నూతన రోడ్డు నిర్మాణ పనుల అస్తవ్యస్తం పై కాలనీవాసులు ఆందోళన దిగారు. బాలాజీ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా తమ ఇంటి ముందు రాంపులను ఏకపక్షంగా రోడ్డు కాంట్రాక్టర్ అక్రమంగా కూల్చివేశారని వారు వాపోయారు.

కాంట్రాక్టర్ రోడ్డుకు ఇరువైపులా సమానంగా కూల్చివేయకుండా కక్ష పూరితంగా ఒకవైపే మెట్లని రాంపులను కూల్చివేశారని బాలాజీ కాలనీవాసులు ఆందోళన దిగారు. కాంట్రాక్టర్ కొంతమంది కాలనీవాసులతో కుమ్మక్కై ఇష్టారాజ్యంగా వ్యవరించారని వారు ఆరోపించారు. ఈ సమస్య పై కార్పొరేటర్ దృష్టికి తీసుకు వెళ్లామని చెప్పారు.రెండు రోజులలో జిహెచ్ఎంసి కమిషనర్ . విజిలెన్స్ అధికారులకు కాంట్రాక్టర్ పై ఫిర్యాదు చేస్తామని కాలనీవాసి నరేందర్ యాదవ్ తెలియజేశారు.

# కవిత కోసం కాంప్రమైజ్ అయ్యారా..

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ పరిస్థితి తయారైంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన పది రోజుల్లోనే కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో జారిపడ్డారు. తుంటి ఎముక విరగడంతో దాదాపు మూడు నెలలు బయటకు రాలేదు. కేసీఆర్ కోలుకునే నాటికే బీఆర్ఎస్‌లోని కీలక నేతలు కాంగ్రెస్‌లోకి టచ్‌లోకి వెళ్లారు. ఆయన బయటకు వచ్చాక ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరారు. కీలక సీనియర్ నాయకులు కూడా బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. వలసలు కొనసాగుతుండగానే కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత అరెస్ట్ అయ్యారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ మార్చి 15న కవితను అరెస్ట్ చేసింది. పది రోజుల కస్టడీ తర్వాత తిహార్ జైలుకు తరలించింది. ఏప్రిల్ 10 సీబీఐ అరెస్ట్ చేసింది. సీబీఐ కూడా 3 రోజులు కస్టడీలోకి తీసుకుని విచారణ చేసింది. తర్వాత తిహార్ జైలుకు తరలించిందికవిత అరెస్ట్ అయి నెల రోజులైనా.. ఆమె తండ్రి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఈ అరెస్ట్‌ను ఖండించలేదు. ఇక కవిత నెల రోజులుగా తిహార్ జైల్లో ఉంటున్నా ఆమెను కలవడానికి వెళ్లడం లేదు. కేటీఆర్, హరీశ్‌రావు మాత్రమే కవిత అరెస్ట్‌ను ఖండించారు. ఢిల్లీ వెళ్లి మరీ కలిసి వచ్చారు. కవిత తల్లి కూడా ఒకసారి పరామర్శించారు. కేసీఆర్ మాత్రం వ్యూహాత్మక మౌనం వహిస్తున్నారు.ఇక కవితను కాపాడుకునేందుకు కేసీఆర్ మోదీతో కుమ్మక్కయ్యారా? అందులో భాగంగానే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి సహకరించబోతున్నారా? ఈమేరకు ఒప్పందం కుదిరిందా..? కాంగ్రెస్ సర్కార్‌ను కూల్చేందుకు బీజేపీతో కలిసి



కుట్రలు చేస్తున్నారా? అంటే అవుననే అంటున్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. నారాయణపేటలో నిర్వహించిన జన జాతర సభలో కేసీఆర్‌పై సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. జైలుపాలైన కూతురును కాపాడుకునేందుకు బీజేపీతో జతకట్టారని ఆరోపించారు. బిడ్డ కోసం ప్రధాని నుంచి సుపారీ తీసుకున్నారని తెలిపారు.ఇక ఈ క్రమంలోనే సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఐదు లోక్‌సభ స్థానాల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈమేరు చేవెళ్ల, మల్కాజ్‌గిరి, జహీరాబాద్, మహబూబ్‌నగర్, భువనగిరి లోక్‌సభ స్థానాల్లో డమ్మీ అభ్యర్థులను పోటీకి పెట్టారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను పడగొట్టేందుకు కేసీఆర్ , నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.ఇక లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణలో రేవంత్ సర్కార్ పడిపోతుందని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు పేర్కొంటున్నారు. బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి కూడా లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లోని ఏక్‌నాథ్‌షిండేలు ఆ పార్టీని చీలుస్తారని ఆరోపించారు. ఇద్దరు ముగ్గురు షిండేలు ఉన్నారని బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి టార్గెట్‌గా ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ నేతలు రేవంత్‌రెడ్డీ బీజేపీతో కుమ్మక్కయ్యాడని ఆరోపిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి 30 మంది ఎమ్మెల్యేలను తీసుకుని బీజేపీలో చేరతారని ఆరోపిస్తున్నారు. తాను ఎన్నిసార్లు ఈ ఆరోపణ చేసిన రేవంత్ మౌనం వహించడమే ఇందుకు నిదర్శనమని అంటున్నారు. ఈ క్రమంలోనే మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్ స్థానాల్లో డమ్మీ అభ్యర్థులను పోటీకి దించి బీజేపీకి సహకరిస్తున్నారని ఆరోపించారు. కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ అభ్యర్థుల ఎంపికలో జాప్యం వెనుక కూడా బీజేపీ ఉందని ఆరోపిస్తున్నారు.మొత్తంగా తెలంగాణలో కుమ్మకు రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీయ వేడెక్కుతోంది. ఒకవైపు ఎన్నికల ప్రచారం, మరోవైపు కుమ్మకు ఆరోపణ చర్చనీయాంశమవుతున్నాయి.

# నివేదిత కు డబుల్ బెడ్ రూమ్ సెగ

హైదరాబాద్ : బీఆర్ఎస్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఒకవైపు కాళేశ్వరం, విద్యుత్ ఒప్పందాల్లో అక్రమాలు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, లిక్కర్ స్కాంలో కవిత జైలుకు వెళ్లడం వంటివి ఆ పార్టీని ఇబ్బంది పెడుతున్నాయి. మరోవైపు గులాబీ పార్టీలో ఉండి పదేళ్లు వివిధ పదవులు అనుభవించిన వారు అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కూడా పార్టీ మారుతున్నారు. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్‌కు, ఆ పార్టీ కంటోన్మెంట్ అభ్యర్థి నివేదితకు డబుల్ సెగ తగిలింది. నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల ఇవ్వడం లేదని మొన్న కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద ఇల్లు కేటాయించాలని ఆందోళన చేశారు. ఇక నిన్న నివేదిత ఇంటి వద్ద డబుల్ బెడ్‌రూం పేరుతో తమ నుంచి వసూరు చేసిన డబ్బులు ఇవ్వాలని బాధితులు ఆందోళనకు దిగారు. దీంతో నివేదిత నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్‌కు చెందిన నేతలు, సాయన్న అనుచరులుగా ముద్ర పడిన వారే డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం ఆందోళన చేయడం సంచలనంగా మారింది.నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని పేరుత దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, ఆయన కుమార్తె లాస్య నందిత, ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థిథ నివేదిత నియోజకవర్గంలోని ప్రజల నుంచి రూ. 1.46 కోట్లు వసూలుచేసినట్లు బీఆర్ఎస్ లీడర్ సదానంద్‌గౌడ్ తెలిపారు. నియోజకవరలోని 30 మంది నుంచి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు తీసుకున్నారని ఆరోపించారు. ఇండ్ల కోసం ఒత్తిడి చేయగా గతేడాది రూ.12 లక్షలు తిరిగి ఇచ్చారని తెలిపారు. మిగతా రూ.1.34 కోట్లు ఇవ్వాలని ఇంటి చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వసూలు చేసిన డబ్బులు ఇవ్వకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఇదిలా ఉండగా బీఆర్ఎస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీలో భారీగా అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. అర్హులైన ప్రతీ పేదవాడికి పైరవీలు లేకుండా డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని చెప్పిన మాజీ సీఎం కేసీఆర్ మాటలకు.. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఘటనలకు చాలా తేడా ఉంది. నాటి అధికార పార్టీ నేతలే ఇళ్ల పంపిణీ కోసం అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. ఈ క్రమంలో దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత వసూళ్ల దందాకు చెందిన ఆడియో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైరల్‌గా మారింది. ఆ ఆడియో.. దివంగత ఎమ్మెల్యే లాస్య నందితది అని తేలింది. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కోసం ఓ వ్యక్తి నుంచి రూ.5 లక్షలు డబ్బులు తీసుకున్నట్లు ఈ ఆడియో ద్వారా తెలిసింది. ఇళ్లు ఇవ్వకపోగా.. తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో ఈ వివాదం జరిగింది.ఇక వైరల్ అయిన వీడియోలో లాస్య నందిత తన తండ్రి సాయన్న పదవిని అడ్డు పెట్టుకుని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఉంది. లాస్య నందిత రూ.5 లక్షలు తీసుకున్నట్లు వీడియోలో అంగీకరించింది. అయితే డబుల్ బెడ్ రూమ్ ఇంటిని ఇప్పించలేనందున వడ్డీ రూ.3 లక్షలు కలిపి రూ.8 లక్షలు ఇవ్వాలని బాధితుడు లాస్యనందితను డిమాండ్ చేయడం వీడియోలో ఉంది. వడ్డీ ఎలా ఇస్తానని లాస్య అతనితో వాదించింది. ఇదిలా ఉండగా తాజాగా సాయన్న రెండో కుమార్తె నివేదిత కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో డబ్బులు వసూలు చేసినట్లు పలువురు ఆరోపించడం సంచలనంగా మారింది.

# వేసవిలో గ్రామీణ క్రీడలు నిర్వహించడం హర్షనీయం

కమాన్ పూర్ : వేసవిలో గ్రామాల్లో క్రీడాలు నిర్వహించడం హర్షనీయమని గుండారం తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు అన్నారు. కమాన్ పూర్ మండలం లోని గుండం గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రికెట్ పోటీలను తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు మాజీ సర్పంచ్ మచ్చగట్టయ్య సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో గ్రామాల్లో క్రీడలను నిర్వహించడం పట్ల క్రీడాకారులకు వీధి ఆటలు ఆడే సమయం దొరుకుతుందని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడలతో ఎందరు క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారని అన్నారు. ఈ క్రీడ ప్రారంభోత్సవంలో తాజా మాజీ ఉప సర్పంచ్ రాచకొండ చంద్రమౌళి మల్లేష్ పిడుగు వేణు నూనె నవీన్ గండి శ్రీనివాస్ గుర్రాల రాకేష్ బాణాల కుమారస్వామి నాయిని మణికంఠ గాదే రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకోలేకపోతున్న కేసీఆర్ ప్రసంగాలు

## ఫోన్ ట్యాపింగ్, కవిత అరెస్ట్, కాళేశ్వరంపై మౌనమేనా?

హైదరాబాద్ : భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ రెండు మూడు రోజులలో టీవీలలో కూర్చుని మొత్తం చెబుతానని కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ అంశాలపై మీడియాతో చెప్పారు. కానీ ప్రకటనలు చేసి..రోజులుగా గడిచిపోతున్నాయి. టీవీలు రెడీ అయ్యాయి కానీ ఆయన నుంచి మాత్రం ఎలాంటి స్పందన రావడం లేదు. చివరికి కుమార్తె అరెస్టు గురించి కూడా ఒక్క మాట మాట్లాడటం లేదు. కవితను ఈడీ జైలుకు పంపి నెల రోజుల అయింది. ఈ లోపు సీబీఐ కూడా అరెస్టు చూపించింది. అయినా ఎన్నికల బహిరంగసభల్లో కేసీఆర్ రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకుంటున్నారు. రాజకీయ వ్యాఖ్యలే చేస్తున్న ఆయన బీజేపీలో చేరబోతున్నారని జోస్యం చెబుతున్నారు. కానీ కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, కవిత అరెస్టుపై మాత్రం మాట్లాడటం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీవీలలో కూర్చుని తానే అసలు విషయాలు చెబుతానని కేసీఆర్ నల్లగొండలో ప్రకటించారు. ఇది ప్రకటించి దాదాపుగా నెల కావొస్తుంది. కానీ మర్చిపోయారు. ఫోన్ ట్యాపింగ్ గురించి కూడా తాను రెండు రోజుల్లో చెబుతానన్నారు. కానీ మర్చిపోయారు. అటు కాళేశ్వరం గురించి కానీ.. ఇటు ఫోన్ ట్యాపింగ్ గురించి కానీ ఆయన మాట్లాడతారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. కేసీఆర్ మాట్లాడితే మొదటి అక్షరం నుంచి చివరి అక్షరం వరకూ చూపించడానికి టీవీలు రెడీ అయిపోయాయి. వీటిపైనే కాదు.. కేసీఆర్ ఇంకా అనేక కీలక విషయాలపై స్పందించడం లేదు. కూతురు కవిత అరెస్టుపై ఇంతవరకు స్పందించలేదు. కవిత అరెస్టయి సోమవారానికి నెలరోజులైంది. అరెస్టయిన దగ్గర నుండి కవిత ఢిల్లీలోని తీహార్ జైలులోనే ఉన్నారు. తన కూతురు అరెస్టు అక్రమమని కాని సక్రమమని కాని కేసీయార్ ఇంతవరకు మాట్లాడకపోవటమే చాలా మందిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఒకపుడు కేంద్రప్రభుత్వానికి లేదా బీజేపీకి వ్యతిరేకంగా ఏ చిన్న అవకాశం దొరికినా ఆకాశమే హద్దుగా కేసీయార్ రెచ్చిపోయిన విషయం అందరికీ తెలిసిందే. అలాంటిది అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కూతురును ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఈడీ, సీబీఐలు అరెస్టులు చేసినా సైలెంట్ గా ఉన్నారు. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న టెలిఫోన్ ట్యాపింగ్. ట్యాపింగ్ అంశంపై విచారిస్తున్న స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటికే సుమారు పదిమంది పోలీసు అధికారులను అరెస్టుచేశారు. వీరంతా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ప్రత్యర్ధుల ఫోన్లను తాము టార్గెట్ చేసి వారి ఫోన్లను ఎలా ట్యాపింగ్ చేసింది పూసగుచ్చినట్లు చెప్పినట్లు మీడియాలో ప్రచారం జరుగుతోంది. లీకులద్వారా అందుతున్న అరెస్టయిన పోలీసు అధికారులు చెప్పిన సమాచారం ప్రకారం ప్రభుత్వంలోని పెద్దతలకాయ ఆదేశాల ప్రకారమే ట్యాపింగ్ జరిగిందని వాంగ్మూలాలు ఇచ్చారని అంటున్నారు. ఇదే విషయమై మంత్రులు, అధికార కాంగ్రెస్ నేతలు, కేంద్రమంత్రి, బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరులంతా ట్యాపింగ్ కు బాధ్యులుగా కేసీయార్, కేటీయార్, హరీష్ రావులపైనే ఆరోపణలు చేస్తున్నారు. వ్యతిరేకులంతా ట్యాపింగ్ అంశంలో కేసీయార్ పై చర్యలు తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. కరీంనగర్ పర్యటనలో కేసీయార్ ట్యాపింగ్ విషయమై అన్నీ వివరాలు చెబుతానన్నారు. ట్యాపింగ్ జరిగిందా లేదా ? ట్యాపింగ్ లో ఎవరిని అరెస్టుచేయాలనే విషయాన్ని కూడా మూడు నాలుగు రోజుల్లో చెబుతానని చెప్పారు. ఈ మాటచెప్పి పదిరోజులు అవుతున్నా ఇంతవరు నోరిప్పలేదు. ట్యాపింగ్ అంశమైనా, కవిత అరెస్టుపైనా కేసీయార్ ఎందుకని నోరిప్పటంలేదు ? కూతురిని చూడటానికి కేసీయార్ ఢిల్లీకి కూడా వెళ్ళలేదు. తన హయాంలో జరిగిన టెలిఫోన్ ట్యాపింగ్ కు బాధ్యత



వహించాల్సింది కేసీయారే అని అందరికీ తెలుసు. పైగా తమ హయాంలో ట్యాపింగ్ జరిగిందని స్వయంగా కేటీయారే అంగీకరించారు. కొడుకు ట్యాపింగ్ జరిగిందని అంగీకరించిన తర్వాత ట్యాపింగ్ జరగలేదని కేసీయార్ అనేందుకు లేదు. ట్యాపింగ్ తో తనకు సంబంధంలేదని తప్పించుకునేందుకూ లేదు. ఏ రకంగా చూసినా తేనెతుట్టెను కదలించినట్లే అవుతుందని కేసీయార్ భావించినట్లున్నారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. మేడిగడ్డ కుంగిపోవడం, ఫోన్ ట్యాపింగ్ చేయడం, కవిత అరెస్టుపై తాను స్పందిస్తే ఇంకా ఎక్కువ చర్చ జరుగుతుందని అందుకే వీలైనంత కామ్ గా ఉండటం మంచిదన్న భావనకు వచ్చారన్న అభిప్రాయం వినిపిస్తోంది. గతంలో ఈటల రాజేందర్ బీజేపీలో చేరి హుజూరాబాద్ లో పోటీ చేసినప్పుడు వచ్చే ఎన్నికల నాటికి ఆయన కాంగ్రెస్ లో చేరిపోతారని కేటీఆర్ ప్రతీ ఇంటర్వ్యూలో చెప్పేవారు. కేసీఆర్ అసలు ఈటల గురించి స్పందించేవారు కాదు. ఇప్పుడు కేటీఆర్ తో పాటు కేసీఆర్ కూడా.. రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారని అంటున్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల రేవంత్ రెడ్డి మీద కాంగ్రెస్ హైకమాండ్ లో అనుమానం కల్పించాలన్న వ్యూహం కావొచ్చు. నిజానికి రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ కాకుండా ఉండేందుకే ఆయనను పలుమార్లు అరెస్టు చేయించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అప్పుడు నమ్మని కాంగ్రెస్ హైకమాండ్ ఇప్పుడు ఎలా నమ్ముంతుందన్న ప్రశ్న సహజంగానే వస్తుంది. కీలక అంశాలపై స్పందించకుండా రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారంటే.. బీఆర్ఎస్‌కు ప్రజలు ఓట్లు వేస్తారా అన్న ప్రశ్న కూడా సహజంగానే వస్తుంది. కానీ కేసీఆర్ స్ట్రాటజీ అంతే కనిపిస్తోంది. ఫలితాలు ఎలా ఉంటాయన్నది జూన్‌లో తేలే అవకాశం ఉంది.

# వంశీతిలక్ ఎంట్రీతో మార్పు

హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికలతోపాటు తెలంగాణలో కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుంది. 2023 ఎన్నికల్లో ఇక్కడి నుంచి దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత పోటీ చేసి విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థి శ్రీగణేశ్ రెండో స్థానంలో నిలవగా, కాంగ్రెస్ మూడో స్థానానికి పరిమితమైంది. ఇక లాస్య నందిత రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందింది. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. లోక్‌సభ ఎన్నికలతోపాటు ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసిందిఇక లాస్య నందిత మరణంతో ఖాళ అయిన కంటోన్మెంట్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ఇందుకోసం లాస్య నందిత సోదరి నివేదితను అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించారు. ఇక అధికారం కాంగ్రెస్ ఈసారి కంటోన్మెంట్‌ను తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో గత ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన శ్రీగణేశ్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకుని అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో బీజేపీ కొత్త అభ్యర్థి వేటలో పడింది.ఇక భారతీయ జనతాపార్టీ కూడా తాజాగా కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థిని ప్రకటించింది. టీఎన్.వంశీతిలక్ పేరును ఖరారు చేసింది. ఈ మేరకు ఆయన పేరును అధికారికంగా మంగళవారం ప్రకటించింది.కంటోన్మెంట్ అభ్యర్థి కోసం మూడు పేర్లను బీజేపీ రాష్ట్ర నాయకత్వం పరిశీలించి జాతీయ నాయకత్వానికి పంపించింది. చివరకు వంశీ తిలక్‌కు టికెట్ ఖరారు చేసింది. వంశీ తిలక్ అందరికీ సుపరిచితుడు కావడంతో ఆయనను ఎంపిక చేస్తూ అధినాయకత్వం నిర్ణయం తీసుకుంది. తిలక్ మాజీ మంత్రి సదాలక్ష్మి, పద్మశ్రీ అవార్డు గ్రహీత టీవీ.నారాయణ దంపతుల కుమారుడు. వైద్య వృత్తిలో ఉన్నారు. సదాలక్ష్మి తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌తోపాటు బీజేపీ కూడా తమ అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో కంటోన్మెంట్‌లో ఈసారి ముక్కోణపు పోటీ ఖాయంగా కనిపిస్తోంది. మూడు పార్టీలు కంటోన్మెంట్‌ను తమ ఖతాలో వేసుకోవాలని చూస్తున్నాయి.

# బూడిద రవాణా లారీలను నిలిపివేయాలని ధర్నా రాస్తారోకో

వర్ధన్నపేట : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బూడిద రవాణా లారీలను నిలిపివేయలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వందలాది లారీల్లో రామగుండం నుండి ఖమ్మం వైపు బొగ్గు బూడిద తరలిస్తున్నారు. ఈ క్రమంలో సరైన జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్ల ఆ బూడిద జాతీయ రహదారిపై పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జాతీయ రహదారిపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారుల కలలో పడి ప్రమాదాలకు కారణం అవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వాహనదారుల కళ్ళల్లో పడడంతో తీవ్ర ఇబ్బందులకు వాహనదారులకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా జాతీయ రహదారి వెంబడి ఉన్న గ్రామాలలోని ఇళ్లల్లో కూడా ఈ దుమ్ము చేరిశ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారని ఆందోళనతో కూడిన ఆవేదన వ్యక్తం చేశారుఈ నిబంధనలకు విరుద్ధంగా బూడిద రవాణా చేస్తున్న లారీలపై ప్రభుత్వం వెంటనే స్పందించి రవాణా శాఖ అధికారులతో, పోలీస్ అధికారులతో లేక సంబంధిత అధికారుల తో చర్యలు తీసుకొని నిబంధనల ప్రకారం ఇతర వాహనదారులకు, జాతీయ రహదారి వెంబడి నివసించే ఇండ్లలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రవాణా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా తో జాతీయ రహదారిపై గంటన్నర సేపు ట్రాఫిక్ స్తంభించి రెండు మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

# ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్



గజ్వేల్ నియోజకవర్గం:19 ఏప్రిల్ ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ మండల పరిధిలోని అక్కరం గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న వారి సమస్య అడిగి తెలుసుకున్న గజ్వేల్ డిప్యూటీ డాక్టర్ శ్రీనివాస్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలో వడ దెబ్బ తాకే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్తగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఉదయం 11 లోపు పనులు చేసుకోవాలని పనులకు వెళ్లే ముందు ఇంటి నుండి మంచినీటిని తీసుకొని పోవాలని శుభ్రమైన నీటిని తాగాలని ఎండలో ఎక్కువసేపు ఉండొద్దని ఎవరికైనా కండ్లు తిరిగి చెమటలు పట్టడం శ్వాస ఆడకపోవడం లాంటి సమస్యలు ఎప్పుడైతే కనిపిస్తాయో వారికి వెంటనే ఓఆర్ఎస్ ద్రావణాన్ని అందించాలని కృత్రిమ శ్వాస అందించాలని సిపిఆర్ పద్ధతి కార్డియో పల్మరి రేషి స్టేషన్ ద్వారా పేషంటును చల్లని ప్రదేశంలోకి తీసుకువచ్చి చాతిపై cpr కార్డియో పాల్మరి రీససిటేషన్ పద్ధతి ద్వారా ప్రాథమిక చికిత్స అందించి వెంటనే 108 నెంబర్ కు ఫోన్ చేసి సమీపంలోని హాస్పిటల్ కు తరలించాలని సూచించినారు.

ఈ కార్యక్రమంలో గజ్వేల్ డిప్యూటీ డి అండ్ ఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాస్ గారు ఉపాధి హామీ స్పెషల్ ఆఫీసర్ షేక్ అరీఫా, శ్రీగిరి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బల్బీర్ సింగ్, బి. శ్రీనివాస్ సబ్ యూనిట్ ఆఫీసర్ గజ్వేల్ ఏఎన్ఎం శ్రీదేవి, నాగమణి, ఆశ వర్కర్ విలేజ్ సెక్రటరీ నాగరాజు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.





# అన్నింటిలోకెల్లా ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పది

తుర్కపల్లి(ప్రజాకలం)

సమాజంలో అన్నిటికంటే ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని తల్లి తండ్రి గురువు దైవం మూడింటిలో కంటే కూడా గురువు చాలా గొప్పవాడని గజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు ఆర్ శ్రీనివాస్ అన్నారు శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ మన్నెం వెంకట్ రెడ్డి ఉద్యోగ విరమణ, వీడ్కోలు, సన్మాన సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు .మొదటగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం మన్నెం వెంకటరెడ్డి తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించి వారిని ఘనంగా సన్మానించారు .అనంతరం వెంకటరెడ్డి ని సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులను, పెద్దలను పూజించినాడే దేశం బాగుంటుందని అన్నారు. వెంకట్ రెడ్డి తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2012 నుండి 20 24 వరకు పని చేశారని అన్నారు. ఒక క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయునిగా అందరి మధ్యన మెదిలినారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనంతరం ప్రతి ఒక్క ఉద్యోగి విరమణ తప్పదని అన్నారు. వెంకట్ రెడ్డి జీవితంలో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఐ ఈ కోఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి, పి ఆర్టియు జిల్లా అధ్యక్షుడు జాలిగామ రామ్మోహన్, జిల్లా జనరల్ సెక్రెటరీ ధర్మారం వెంకటయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు మంద సోమరాజు, పి ఆర్ టి యు పత్రిక సంపాదక వర్గ సభ్యులు ఉపేందర్ రావు, మోటే సత్తయ్య, కరుణాకర్ రెడ్డి, పాతూరి సురేందర్ రెడ్డి,, కోమటిరెడ్డి నరసింహారెడ్డి, కే శ్యాంసుందర్, ఎమ్ ఎల్ మర్రెడ్డి, వెంకట్ రెడ్డి ,ఈగ శ్రీనివాస్, శ్రీహరి అయ్యంగార్, రేపాక గిరిధర్ రెడ్డి, మైలారం సత్తయ్య, బిక్షమయ్య, శశికాంత్ ,సత్యనారాయణ ,మండల జిహెచ్ఎం ఉపాధ్యాయులు మాలతి, రవీందర్ ,మంజూషా రాణి, బాలమని, సత్యం ,స్వరూపారాణి, కార్యక్రమ నిర్వాహకులు పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సుజీవన్ రావు, ప్రధాన కార్యదర్శి చెన్న నాగిరెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఎంపీటీసీ బాలకృష్ణ హత్యని తీవ్రంగా ఖండించిన ఆదివాసీ సంక్షేమ పరిషత్

**-ఆదివాసీలు ఇప్పటికైనా రాజకీయాలకు బలిపశువులు కావొద్దు అన్న ఎమ్మెల్యే అభ్యర్థి కుంజా శ్రీను**

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఏప్రిల్ 19:

అల్లూరి సీతారామ రాజు జిల్లా, ఎటపాక మండలం లో వై సీ పీ ఎంపిటిసి నీ తలమీద రాయి తో కొట్టి చంపేయడం బాధాకరం మనీ,ఏ కారణాలు చేతనైనా ఒక మనిషిని చంపే హక్కు ఎవరికీ లేదని ఆలా చేస్తే దాని మూల్యం భారీగా చెల్లించుకోవాల్సివస్తుందని అన్నారు. హత్య రాజయకీయ కోణం లో జరిగిందా లేక వ్యక్తిగత గొడవలు వలన జరిగిందా అనే దాని పై పోలీలు లోతుగా దర్యాప్తు చేసి దోషలలుకు కఠిన శిక్ష పడేలా చూడాలని కోరారు. గిరిజనేతర రాజకీయా పార్టీల్లో ఉంటే గిరిజననేతరులు పగలు పగ తో కనిపించిన రాత్రి పూట ఒకే కంచం, ఒకే మంచం లాగా ఉంటారు అన్నారు. కానీ మనం మాత్రం కొట్టుకు చస్తాం అన్నారు. ఏజెన్సీ గిరిజనయేతరుల చొరబాటు వలన ఆదివాసీ చట్టాలు నీరుగారి పోవడవే కాకుండా, ఆదివాసీలను విచ్ఛిన్నం చేసి గ్రామాలను, కుటుంబాలను విడగొట్టి పరిపాలిస్తున్నారు. దీనికి తోడు మన ఆదివాసీలు కూడా గిరిజనయేతరులకు బినామీలు గా చెలామణి అవడమే నేడు ఏజెన్సీ లో ఆదివాసీలు ఆదివాసీ లు కొట్టుకు చావడానికి మూలకారణం. ఇప్పటికైనా ఆదివాసీ లు మేలుకోవాలి. వారి హక్కులు బాధ్యతలు తెలుసుకొని



చైతన్యం చెందాలన్నరు. ఎంపీటీసీ బాలకృష్ణ మృతికి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలియజేయడం జరిగింది.

# నువ్వుల పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి మాలిక్

**-ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో నువ్వుల పంటకు వచ్చే తెగుళ్ల నుండి నివారణ చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు.**



ఏర్గట్ల:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 19

బాల్కొండ నియోజకవర్గ ఏర్గట్ల మండల గుమ్మిర్యాల్ గ్రామంలోని నువ్వుల పంటను ఏర్గట్ల మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో నువ్వు పంటలో వేరు కుళ్ళు తెగులు సోకే అవకాశం ఉన్నందున నివారణకై కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటర్ నీటికి మూడు గ్రాముల చొప్పున కలిపి మొక్క మొదళ్లు తడిచే విధంగా పోసుకొవాలని, అలాగే వెర్రి తెగులు(పిల్లోడి తెగులు) నివారణకు ఇమిడాక్లొప్రిడ్ 0.3 మిల్లీ లీటర్ల మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని, నువ్వు కాయ తొలుచు పురుగు నివారణకు ప్రొఫినోపాస్ 2 మిల్లీ లీటర్ల మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సాయి సచిన్, స్నేహ, రైతుల పాల్గొన్నారు.

# ఘనంగా ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవం

గజ్వేల్:19 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లో ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం 3 కె రన్ నిర్వహించడం జరిగింది. అనంతరం



విజేతలకు సీ ఐ సైదా చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గజ్వేల్ అధ్యక్షులు డాక్టర్ లింగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ దేశబోయిన నర్సింలు టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, పిరమిడల్ స్పిర్చువల్ సొసైటీ ఆఫ్ మెడిటేషన్ ప్రతినిధి నర్సింలు, ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# స్టాటిక్ సర్వలెన్స్ టీం పనితీరును పరిశీలించిన ఏఎస్పీ పరితోష్ పంకజ్.

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఏప్రిల్ 19

రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో ఇతర రాష్ట్రాలతో సరిహద్దు కలిగి ఉన్న ప్రాంతాల్లో చెక్పోస్టులను మరియు ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గురువారం భద్రాచలం, కూనవరం రోడ్డులో ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టీ బృందం పనితీరును భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు,సిబ్బంది ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తూ ఎవరైనా పట్టుబడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అక్రమ మద్యం,నగదు రవాణా గురించి ప్రజలకు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు.



# మల్కాజ్ గిరి లో తన విజయం తథ్యం

**- సునీత మహేందర్ రెడ్డి**
**-ఎన్నికల తర్వాత ఎమ్మెల్యే చెరువుల కబ్జాలను బట్టబయలు చేస్తాం**
**-అవినీతి, అక్రమాలను బయటకు తీస్తాం**
**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 19, ప్రజా కలం ప్రతినిధి:**

మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానంలో తన గెలుపు తథ్యమని మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని కె పి హెచ్ బి కాలనీలో ఎన్నికల ప్రచారం ప్రారంభిచారు. ముందుగా వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్ఐ జి ఫ్లాట్స్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సునీత మహేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకు గుర్తింపు ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో ఇందిరమ్మ కమిటీల ద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. తనను నాన్ లోకల్ అంటున్నారని, అసలు సిసలైన లోకల్ అభ్యర్థిని తానేనని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# నిరుపేద కుటుంబానికి పూస్తే మట్టెలు అందజేసిన దౌల్తాబాద్ మండల జడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్

దుబ్బాక / దౌల్తాబాద్
ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 19.

దౌల్తాబాద్ మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో తల్లిదండ్రులు లేని నిరుపేద కుటుంబానికి కీరశేషులు రాయపోల్ భూదయ్య - జానవ్వ దంపతుల రెండవ కూతురు యేసుమనికి పూస్తే మట్టెలను దౌల్తాబాద్ మండల జడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న తనంలో తల్లిదండ్రులను కొల్పడం చాలా భాదకరమని వారికి ముగ్గురు కుమార్తెలు, స్వప్న, యేసుమని, రేఖ కుమారుడు నాగరాజు అన్ని తనై అక్క చెల్లెళ్ళుకు కుటుంబ భాధ్యతలు జీవనం సాగుతున్నది. ఇలాంటి పరిస్థితులు జీవితంలో ఏ కుటుంబానికి రావద్దని ఆ దేవుడి ప్రార్థిస్తున్నాను కంటతడి పెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు



యాదవరెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డామిడి భాగ్య ఎల్లం, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరుడి సత్యనారాయణ, నరేష్, జక్కుయాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహణ

ఎల్లారెడ్డి ఏప్రిల్ 19 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని ఎస్టీ హాస్టల్లో విద్యార్థులకు శుక్రవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత



కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 169 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేసినట్లు వైద్యులు హరికిషన్ రావు తెలిపారు. ఇందులో ఇద్దరు విద్యార్థులు విటమిన్ ఏ లోపంతో బాధ పడుతున్నారని, ఒక విద్యార్థిని అత్యున్నత స్థాయి పరీక్షల కోసం రిఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే మిగతా వారికి అవసరమైన మందు గోలీలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు ఎస్ సంగీత, హాస్టల్ వార్డెన్ పాపయ్య, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఫార్మసిస్ట్ రవితేజ, డ్రైవర్ సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణపై ఉద్యోగులకు అవగాహన సదస్సు

ఎల్లారెడ్డి (లింగంపేట) ఏప్రిల్ 19 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని లింగంపేట పట్టణంలో గల రైతు వేదిక లో శుక్రవారం విద్యుత్ ప్రమాదాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిరంతర విద్యుత్ సరాఫరాపై ఆ శాఖ ఉద్యోగులకు, అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. త్రీఫేస్ సప్లై లో ఎలాంటి అవాంతరాలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. ప్రతి ఉద్యోగి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం వారి చేత విద్యుత్ శాఖకు సంబంధించిన ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని ఆయా మండలాల ఏఈలు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుసనగారి స్వామి

**మహేశ్వరం, ఏప్రిల్ 19, (ప్రజా కలం)**

చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అని తుక్కుగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుసనగారి స్వామి అన్నారు. ఈ సందర్భంగా బుసనగారి స్వామి మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పని చేయాలని చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే చేవెళ్ల నియోజకవర్గం లో భారీగా అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్వామి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో మహేశ్వరం ఇన్చార్జి కేఎల్ఆర్ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం జరుగుతుందని ఇంకా ప్రచారం చేసి పార్టీ అభ్యర్థిని బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు..



# భక్తాంజనేయ స్వామిదేవాలయంలో శ్రీరామ పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

**భూదాన్ పోచంపల్లి: (ప్రజా కలం)**

పోచంపల్లి పురపాలక కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో



స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలను ధరించి పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు కడవేరు వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు భారత వాసుదేవ్, దేవాలయ ఉపాధ్యక్షుడు భోగ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీత కృష్ణ, సహాయ కార్యదర్శి ముసునూరి యాదగిరి, కోశాధికారి దోర్నాల కరుణాకర్, ధర్మకర్తలు మిరియాల వెంకటేష్, రవ్వ లక్ష్మణ్, సకినాల జయమ్మ, వలం దాస్ శోభ పాల్గొన్నారు.

# తుమ్మలూరు లో పిడుగుపాటు కు రైతు మృతి



మహేశ్వరం, ఏప్రిల్ 19, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన మారమోని జంగయ్య సుమారు(42) శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఉరుములు మెరుపులు రావడంతో భారీగా రావడంతో మారమోని జంగయ్య (42)తన పొలంలో పుదీనా కడుతున్న సమయంలో వర్షము,మెరుపులు వస్తున్నాయని పుదీనాను సంచిలో పెడుతున్న సమయంలో ఉరుము, మెరుపు,పిడుగు భారీ శబ్దంతో పిడుగు పడింది.పొలంనే జంగయ్య అక్కడిక్కడే మృతి చెందాడాన్ని కుటుంబ సభ్యులు, స్థానికులు,గ్రామస్థులు తెలిపారు.

# అడ్డగూడూర్ మండల కేంద్రం లో వ్యాపారస్థులను ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి

అడ్డగూడూర్ /ఏప్రిల్ 19(ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అడ్డగూడూరు మండలంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు, అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో కూరగాయల మార్కెట్లో వ్యాపారస్తుల దగ్గర అరటి పండ్లు విక్రయించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు, అనంతరం యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్, మందుల సూర్య, ఇటీకాల చిరంజీవి,పూలపల్లి సోమిరెడ్డి, వల్లంబట్ల రవీందర్, బాలెంల సాగర్, గూడెపు పాండు, గూడెపు నాగరాజ్, కడారి రమేష్, బాలెంల సైదులు, గూడెపు బాబు, బైరెడ్డి సందీప్ రెడ్డి, బాలెంల సురేష్,మేకల పవన్, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన శివశాంత్ రెడ్డి



వలిగొండ ఏప్రిల్ 20 ప్రజాకలం: మండల పరిధిలోని గొల్లపెల్లికి చెందిన మాజీ సర్పంచ్ గూడూరు శివ శాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ సర్పంచులు, మదర్ డైరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్ రెడ్డితో సుమారుగా 100 మంది కార్యకర్తలతో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆయన స్థానిక స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

పార్టీలో చేరిన వారికి అనిల్ కుమార్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

**ఈ నెల 21 న భువనగిరి ఎంపీ నామినేషన్ కార్యక్రమం జయప్రదం చేయాలి**

వచ్చే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ నెల 21 న నామినేషన్ వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 21 న భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి నిర్వహించనున్న నామినేషన్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి,రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ పరిధిలోని శాసన సభ్యులు హాజరవుతున్నారని ఈ ప్రాంతం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని అన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గత శాసన సభ ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీ కంటే పార్లమెంట్ అభ్యర్థికి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్, పాశం సత్తిరెడ్డి,బోళ్ల శ్రీనివాస్,గరిసె రవి,పలుసం సతీష్, గంగాపురం దైవాధీనం, రాంబాబు, యాదయ్య, వెంకట్ రెడ్డి,మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రశాంత్ మృతి.

- మృతుడి ప్రశాంత్ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి.
- ప్రభుత్వ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్

**భూదాన్ పోచంపల్లి: (ప్రజా కలం)**

ఈనెల 17 తారీకు నాడు. భువనగిరి గురుకుల పాఠశాలలో. చదువుతున్న ఆరో తరగతి విద్యార్థి ప్రశాంత్ కల్తీ ఆహారం తిని చనిపోవడం జరిగింది. భూదాన్ పోచంపల్లి మండలం జిబ్లాక్ పల్లి గ్రామానికి చెందిన చిన్న లచ్చి ప్రశాంత్. ఇది ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్లనే అతను మృతి చెందడం జరిగింది. పేదలు నిరుపేదలు చదువుతున్న. గురుకుల పాఠశాలలో ఈ విధంగా సంఘటనలు. జరగడం పేదల ను విద్యా రంగానికి దూరం చేయడమే తప్ప ఇంకా మరేది కాదు. కొన్ని సంవత్సరాలుగా ఇలాంటి నిర్లక్ష్యపు సంఘటన మళ్లీ మళ్లీ పునరావృతం అవుతూనే ఉన్నాయి ఈ విధమైన టువంటి సంఘటన వల్ల పేదలు విద్యారంగానికి దూరం చేయడానికి మరి అధికారులు ప్రభుత్వం పూనుకొని ఉన్న పరిస్థితి కనబడుతుంది ఇప్పటికైనా ఈ పేదలు చదువుకు నేటువంటి గురుకుల పాఠశాల గాని హాస్టల్ గాని. సంక్షోభం నుంచి సంక్షేపాలను పరిష్కరించి మరి పేదలు చదువుకునేందుకు అనుకూలంగా ఈ విద్యాసంస్థలను గురుకుల రంగాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం ప్రభుత్వం మీద ఉంది ఇది అధికారుల నిర్లక్ష్యం కాకుండా మరి ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం కూడా గోచరిస్తా ఉంది. సంక్షోభాలకు నిలువైన సంక్షేమ హాస్టలను కచ్చితంగా పరిశీలించి అనుకూలమైన పేదలకు అనుకూలంగా మార్చవలసిన అవసరముంది ఇలాంటి సంఘటనను మళ్ళీ పునరాగం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని చెప్పి మేము డిమాండ్ చేస్తున్నాం కచ్చితంగా ప్రశాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని చెప్పేసి నేను డిమాండ్ చేస్తున్నాము అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తా ఉన్నాం. ఈ సంఘటనను ఖండిస్తూ ఆ కుటుంబానికి సానుభూతి తెలియజేస్తాము బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్. చెరుకు వెంకటేష్ కుక్క. బిక్షపతి. సుక్క బాబు. బాలయ్య శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

# ఓటు మీ హక్కు - మేమున్నాం ధైర్యంగా ఓటెయ్యండి

- బాలాపూర్ సిఐ తోట భూపతి
- ప్రజల్లో ఎన్నికల పట్ల విశ్వాసం కలగేలాగా సిఆర్పిఎఫ్ బాలగాలచే ఫ్లాగ్ మార్చ్



**మహేశ్వరం, ఏప్రిల్ 19, (ప్రజా కలం)**

ప్రజలను ఓటు వేయమని ప్రోత్సహించేందుకు వారిలో నమ్మకం కలిగేలా బాలాపూర్ పోలీసులు, సి ఆర్ పి ఎఫ్ భద్రతా బలగాలు సంయుక్తంగా బాలాపూర్ సీఐ తోట భూపతి ఆధ్వర్యంలో ఫ్లాగ్మార్చ్ను నిర్వహించారు.సీఐ తోట భూపతి మాట్లాడుతూ రానున్న పార్లిమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజల్లో చైతన్యం నింపేందుకు, ఓటు వేయడానికి వారిని ప్రోత్సహించేందుకు సి ఆర్ పి ఎఫ్ బలగాలచే ఫ్లాగ్మార్చ్ నిర్వహించామని అసాంఘిక శక్తులు ప్రజలను పోలింగ్ ప్రక్రియలో పాల్గొనకుండా పౌరులను నిరుత్సాహపరచే అవకాశం ఉన్నందున ఎన్నికల సమయంలో తిరుగుబాటు కార్యకలాపాలు పెరుగకుండా ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించామని అన్నారు.ఈ ప్రాంతం అంతటా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్టు పౌరులు ఒకరినొకరు చూస్తారని ఇది ఎన్నిక ప్రక్రియ పట్ల విశ్వాసం నైతికతను పెంచుతుందిని అందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ తోట భూపతి, డిఐ మధు, ఎస్ఐ సైదులు, షేక్ యూసఫ్ జానీ, మహేందర్, సైదులు ఉమెన్ పోలీసులు,ఇతర పోలీస్ సి ఆర్ పి ఆఫ్ బాలగాలు తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలి

## కేఎల్ఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మంఖల్ గ్రామ బిఆర్ఎస్ బీజేపీ నాయకులు

**మహేశ్వరం, ఏప్రిల్ 19, (ప్రజా కలం)**

కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మహేశ్వరం ఇంచార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ మంఖల్ గ్రామం నుండి బిఆర్ఎస్,బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీ లో కిచన్నగారి లక్ష్మీరెడ్డి ఆధ్వరంలో బాకీ ప్రకాష్, రసాల అనిల్, కామ్మలా చంటి, మేస్త్రి రెబవార్పు నరేష్,కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో తుక్కుగూడ మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు శివగాళ్ల యాదయ్య, బాకీ సాల్మన్, కామొల్ల మహేష్, కప్పల రాజు ఎస్సి సెల్ అధ్యక్షుడు తొండిపల్లి గిరి కామొల్ల దేవేందర్, కప్పల జయసూర్య ,బాకీ బాలరాజ్, బాకీ జైరాజ్,అక్కంగారి మహేందర్ ,షార్పుగాళ్ల కుమార్ ,బాకీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు మృతి

## డ్రైవర్ కు గాయాలు ఆసుపత్రికి తరలింపు శంషాబాద్ సి ఐ నరేందర్







**మహేశ్వరం, ఏప్రిల్ 19, (ప్రజా కలం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు.శంషాబాద్ సి ఐ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం హమీదుల్లా నగర్ గ్రామ పరిధిలో పెద్ద గోల్కొండ నుండి గచ్చిబౌలి వైపు వెళ్లే దారి లో ఆగి ఉన్న టీఎస్ 08 యూడి 8438 లారీకి వెనుక నుండి అదే దారిలో వస్తున్న బివైడి కారు టీఎస్ 09 యూడి 9541 వస్తు లారీకి వెనుక నుండి యాక్సిడెంట్ చేయగా కారులో ప్రయాణిస్తున్న మాలతి భర్త విజయ్ కుమార్ వయస్సు 52 నివాసం కర్నూల్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్ అను వ్యక్తి మృతి చెందారు. కార్ డ్రైవర్ మరో ఇద్దరు ప్యాసింజర్లకు గాయాలయ్యాయి వెంటనే వారిని దగ్గరలో ఉన్న సన్రైజ్ ఆసుపత్రికి తరలించారు.

# చామలను భారీ మెజారిటీతో గెలిపించాలి

తుర్కపల్లి(ప్రజాకలం)

చామల కిరణ్ కుమార్ నీ భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీర్ల ఐలయ్య, నియోజకవర్గం కోఆర్డినేటర్ వేణు గోపాల్ పాల్గొని మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్



రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు 21 నాడు జరిగే నామినేషన్ ప్రక్రియ విజయవంతం చేయాలనీ కోరారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి,ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్,మండల కార్యనిర్వాహక అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి,ఎంపీటీసీలు,కానుగంటి శ్రీనివాస్ యాదవ్,మోహన్ బాబు,జిల్లా కార్యదర్శి నర్సిములు,మండల ఉప అధ్యక్షులు భూక్యా రాజా రామ్,బొత్త రాములు,సీనియర్ నాయకులు వెంకటేష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్,ఎస్టీ సెల్ పట్టు నాయక్,ఎస్సీ సెల్ రఘు,మైనారిటీ సెల్ అసద్ బ్గీ,ఎన్ ఎస్ యూ ఐ నియోజకవర్గం అధ్యక్షులు నిఖిల్ గౌడ్,మండల నాయకులు,కిష్టయ్య, రఘు,శెట్టియ్య, శ్రీనివాస్,వెంకటేష్,మహేందర్ రెడ్డి,బిచ్చు నాయక్,ఉమ్లా,సురేష్,సురేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్,మల్లేష్, నారాయణ రెడ్డి,సతీష్,రాజిరెడ్డి,శ్రీను, వెంకటేష్,శ్రీనివాస్,బాబు,దుర్వసులు,శివ రాములు,రాజాలు,నరేష్,హన్మంతు,యూత్ కాంగ్రెస్ నాయకులు,బానోత్ వినోద్ నాయక్,వల్లపు రమేష్,తదితరులు పాల్గొన్నారు..

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com